Postel No. MBN/08/2016-2018


పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు, పక్షవాతములతోపాటు అన్ని రకాల రోగాలకు వనమూలికలతో వైద్యం చేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాశ్రమాలయము
నారాయణపేట రోడు, ఊట్కూర్ మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895


# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :24 సంచిక :335 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు శనివారం 04 ఏప్రిల్ 2026 పేజీలు :12 వేల రూ5 /-


## కాంగ్రెస్ లో గొంతు లేస్తోంది..

**హైదరాబాద్, ఏప్రిల్ 3:**కాంగ్రెస్ పార్టీ అంటే సాధారణంగా ఒక అభిప్రాయం అందరికీ ఉంది. అదే అపరిమితమైన స్వేచ్ఛ ఆ పార్టీలో ఉంటుంది. ఎవరైనా తమ సొంత అభిప్రాయాలను ఏ వేదిక మీద అయినా హాయిగా చెప్పవచ్చు. అది కాంగ్రెస్ పార్టీలో ప్లస్ అదే మైనస్ కూడా. అంతర్గత ప్రజాస్వామ్యంలో కాంగ్రెస్ ని మించిన పార్టీ వేరొకటి లేదు. అయితే అసంతృప్తులు అయినా అయినా పార్టీ వేదికల మీద నాలుగు గోడల మధ్యన చెబితేనే బాగుంటుంది. కానీ బాహాటం అయితే పార్టీ ప్రభుత్వం రెండూ ఇబ్బందుల్లో పడతాయని అంటున్నారు.ఈసారి బడ్జెట్ సెషన్ లో కాంగ్రెస్ కి కొంత ఇరకాటం ఏర్పడే విధంగా సన్నివేశాలు కనిపించాయి. అసెంబ్లీలో నల్గొండ జిల్లా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయితే ఏకంగా



ప్రభుత్వం మీద విమర్శలు చేశారు. ఖమ్మం జిల్లాతో పాటు సీఎం సొంత నియోజకవర్గంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు మాత్రమే బిల్లులు చెల్లిస్తున్నారని అదే ఇతర ప్రాంతాలలో కాంట్రాక్టర్లకు పెండింగులో పెడుతున్నారని వాపోయారు. అంతే కాదు ఎమ్మెల్యేలు గెలవకపోతే సీఎం కానీ మంత్రులు కానీ ఎక్కడ అని లాజిక్ పాయింట్ లేవదీశారు. అంతటితో ఊరుకోలేదు, తన నియోజకవర్గాలలో అభివృద్ధి పనులు సాగడం లేదని అచ్చం విపక్షం గొంతుకతో విమర్శలు చేశారు. ఎమ్మెల్యేలకు నియోజకవర్గం నిధులు ఇవ్వకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ఒక విధంగా కోమటిరెడ్డి మాటలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూర్తిగా డిఫెన్స్ లో పడేశాయని అంటున్నారు ఇక శాసనమండలిలో చూస్తే ఎమ్మెల్సీ విజయశాంతి కాంగ్రెస్ ప్రభుత్వం మీద తనదైన శైలిలో విమర్శలు చేశారు. ఉద్యమ కారులకు ప్రభుత్వం చేసిన న్యాయం ఏమిటని సూటిగా ప్రశ్నించారు. వారికి ఎన్నో - మిగతా3లో

## మళ్లీ 3వ వారంలో పార్లమెంట్ సెషన్స్...

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల అమలును వేగవంతం చేసేందుకు ఏప్రిల్ 16 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించింది. 2023లో ఆమోదం పొందిన ఈ చట్టం.. కొత్త జనగణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే అమల్లోకి వస్తుందని గతంలో పేర్కొన్నారు. అయితే, తాజా సవరణల ద్వారా ఈ నిబంధనలను సడలించి, 2029 సార్వత్రిక ఎన్నికల నాటికే 33 శాతం మహిళా కోటాను అమలు చేయాలన్నది ప్రభుత్వ ప్రధాన వ్యూహం.ఈ ప్రత్యేక సెషన్‌లో ప్రవేశపెట్టబోయే ప్రతిపాదనల్లో అత్యంత కీలకమైనది లోక్‌సభ స్థానాల పెంపు . ప్రస్తుతం ఉన్న 543 స్థానాలను 816కు పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల పెరిగిన స్థానాల్లో సుమారు 273 సీట్లను మొత్తం స్థానాల్లో మూడో వంతు మహిళలకు కేటాయించే అవకాశం ఉంటుంది. ఇలా చేయడం వల్ల ప్రస్తుతం ఉన్న పురుష ఎంపీల



ప్రాతినిధ్యానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా, అదనపు స్థానాల ద్వారా మహిళా రిజర్వేషన్లను అమలు చేయవచ్చని కేంద్రం భావిస్తోంది. ఇదే తరహా మార్పులను రాష్ట్ర అసెంబ్లీల్లో కూడా ప్రవేశపెట్టనున్నారు. అమలు ప్రక్రియలో ఉన్న ప్రధాన అడ్డంకిని తొలగించేందుకు ప్రభుత్వం ఒక వినూత్న మార్గాన్ని ఎంచుకుంది. కొత్త జనగణన కోసం వేచి చూడకుండా, - మిగతా3లో

## అడ్డూ, అదుపు లేకుండా ఫీజులు..

### నిద్రొతున్న విద్యాశాఖ...



**నల్గోండ వరంగల్, ఏప్రిల్ 3:**జూన్ లో కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఫీజులు ఎలా ఉంటాయన్న ఆందోళన విద్యార్థుల తల్లిదండ్రుల్లో మొదలైంది.ఇప్పటికే ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్స్ ఫీజులు పెంచుతున్న సంకేతాలు యాజమాన్యాల నుంచి తల్లిదండ్రులకు అందాయి. పరిస్థితులు ఎలా ఉన్నా యాజమాన్యాలు ఏడాది కోసారి 20 నుంచి 30 శాతం ఫీజులు పెంచేస్తున్నాయి. నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఫీజుల భారం లేకుండా చేస్తామని గత సర్కార్ కమిటీల పేరిట సాగదీసింది.పస్తుత ప్రభుత్వం గద్దెనెక్కి రెండేం డ్లు దాటినా ఫీజుల దోపిడీని అరికట్టలేకపోయింది. ఇది వచ్చే విద్యాసంవత్సరానికైనా అమల్లోకి వస్తుందా అన్నది సంశయంగానే ఉంది. దీనిపై స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. రాష్ట్రంలో విద్యా సంవత్సరం అంటే ఫీజుల దోపిడీ అన్నట్టుగా మారింది. ఇంజినీరింగ్ విద్యకు అత్యధిక వార్షిక ట్యూషన్ ఫీజు రూ.1.83 లక్షలు. అదే పాఠశాల విషయానికి వస్తే కార్పొరేట్ స్కూళ్లలో రూ.5 లక్షలు! పటాన్చెరు ప్రాంతానికి చెందిన ఓ పాఠ శాల కొద్దిరోజుల క్రితం పాఠ్యపుస్తకాల ధరలను రూ.18 వేలకు పెంచింది.అలాగే పేరొందిన - మిగతా3లో

## 2047 నాటికి తెలంగాణను టెక్స్‌టైల్ రాజధాని

### సీఎం రేవంత్ రెడ్డి

2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాకు టెక్స్‌టైల్ రాజధానిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఏషియన్ టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్ 2026లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో తయారైన వస్త్రాలను ప్రపంచంలోని ప్రతి దేశంలో ప్రజలు ధరించేలా చేయాలన్నదే తన ఆశయమని అన్నారు.టెక్స్‌టైల్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని సీఎం భరోసా ఇచ్చారు. పెట్టుబడిదారులకు అవసరమైన భూమి, విద్యుత్, నీరు, రాయితీలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, అనుమతులు కూడా వేగంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. “మీకు విజన్ ఉంటే, మీకు సరైన భాగస్వాములం మేమే. కలిసికట్టుగా ప్రపంచాన్ని మార్చగల టెక్స్‌టైల్ వ్యవస్థను నిర్మిద్దాం” అని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ వస్త్రాలకు ఘనమైన చరిత్ర ఉందని, పోచంపల్లి ఇక్కత్, గద్వాల చీరల నుంచి వరంగల్ డర్రీల వరకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని సీఎం గుర్తుచేశారు. దేశంలోనే అత్యధికంగా నాణ్యమైన పత్తిని ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందని తెలిపారు. వరంగల్‌లో ప్రపంచ స్థాయి కాకతీయ మెగా



టెక్స్‌టైల్ పార్క్ అందుబాటులో ఉందని వివరించారు.హైదరాబాద్ ఫిల్మ్ ప్రొడక్షన్‌కు హబ్‌గా మారుతోందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలు ఏర్పాటు చేస్తున్నాయని సీఎం అన్నారు. బాలీవుడ్‌తో పాటు ఇప్పుడు హాలీవుడ్ కూడా హైదరాబాద్ వైపు చూస్తోందని, సినిమా పరిశ్రమ ఫ్యాషన్ అవసరాలను స్థానికంగానే తీర్చేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో గ్రీన్ టెక్స్‌టైల్ హబ్‌లను అభివృద్ధి చేస్తామని, యువతకు, ముఖ్యంగా మహిళలకు నైపుణ్య శిక్షణ ఇస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## భారత నౌకలకు ఆల్ రైట్

పశ్చిమాసియాలో ఇజ్రాయెల్, అమెరికాతో ఉద్రికత్తల కారణంగా హర్మూజ్ జలసంధి ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. దీంతో భారత నౌకల



భద్రతపై ఇరాన్ కీలక ప్రకటన చేసింది.భారత్లోని ఇరాన్ రాయబార కార్యాలయం సోషల్ మీడియా వేదిక ‘ఎక్స్’లో స్పందిస్తూ భారత నౌకలకు ఎలాంటి ప్రమాదం లేదని స్పష్టం చేసింది. భారత మిత్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు పూర్తిగా సురక్షితంగా ఉన్నారని తెలిపింది. హర్మూజ్ జలసంధి ప్రపంచ ఇంధన రవాణాలో అత్యంత కీలకమైంది. ప్రపంచంలో సుమారు 20 శాతం చమురు రవాణా ఈ మార్గం ద్వారానే జరుగుతోంది.ఇజ్రాయెల్, అమెరికాతో ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ప్రారంభమైన తర్వాత ఈ మార్గంలో నౌకల రాకపోకలపై పరిమితులు విధించారుఅయితే భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్థాన్ వంటి స్నేహపూర్వక దేశాలకు చెందిన నౌకలకు మాత్రం అనుమతి ఇస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ నిర్ణయం వల్ల భారత్కు కొంత ఊరట లభించినట్లైంది.ఇప్పటివరకు ఎనిమిది భారత నౌకలు హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటినట్లు సమాచారం. వాటిలో రెండు ఎల్పీజీ క్యారియర్లు ఉన్నాయి. ఈ నౌకల ద్వారా సుమారు 94 వేల టన్నుల ఎల్పీజీ భారత్కు చేరింది

## కవిత పార్టీ పేరు టీఆర్ ఎస్సా...



**హైదరాబాద్, ఏప్రిల్ 2:**టీఆర్ఎస్... ఈ పేరుతో తెలంగాణకు ప్రత్యేకమైన అటాచ్‌మెంట్ ఉంది. తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో ప్రత్యేక పార్టీ పెట్టి ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన పోరాటాలను కథల కథలుగా చెప్పుకుంటారు తెలంగాణ ప్రజలు. లేటెస్ట్ పాలిటిక్స్‌లో చాలా పార్టీలకు టీఆర్ఎస్ రోల్ మోడల్. ప్రత్యేక రాష్ట్ర సాధించిన పార్టీగా టీఆర్ఎస్‌కు ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం ఉంది. అయితే పార్టీని వేరే రాష్ట్రాల్లో విస్తరించాలనే ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర సమితిని, భారత రాష్ట్ర సమితిగా మార్చి సరికొత్త నినాదాన్ని అందుకున్నారు కేసీఆర్. తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. ఇప్పుడు తన కుమార్తె కవిత టీఆర్ఎస్ పేరుతో కొత్త పార్టీ పెట్టాలని ఆలోచన చేస్తున్నట్టు కనిపిస్తోంది. శుక్రవారం నిర్వహించిన మీడియా - మిగతా3లో

## బీఆర్ఎస్ ఖాళీ.. బీజేపీకి చోటు లేదు

### : టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ధ్వజం



**హైదరాబాద్, ఏప్రిల్3:** తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని ఆయన అన్నారు. గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా.. కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. ‘ బీఆర్ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడింది. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై.. కేవలం తన ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ.. దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతోంది. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. అందుకే ఆ పార్టీని దూరం పెడుతున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుంది. రాష్ట్రంలో 100 సీట్లు ఖాయం’ అని అన్నారు.

## కల్తీ మామిడి పండ్లతో జాగ్రత్త, ఫోన్ చేయండి

### సీపీ సజ్జనార్



**హైదరాబాద్, ఏప్రిల్ 3:**కల్తీ మామిడి పండ్లతో జాగ్రత్తగా ఉండాలని.. సీపీ సజ్జనార్ సూచించారు. కొంతమంది వ్యాపారులు.. మామిడి పండ్లను తొందరగా పక్వానికి వచ్చేందుకు ప్రమాదకరమైన రసాయనాలను ఉపయోగిస్తున్నారని తెలిపారు. పచ్చగా ఆకర్షణీయంగా కనిపిస్తున్న ప్రతీ మామిడి పండును మంచిది అని కొనుగోలు చేస్తే.. మన అనారోగ్యాన్ని మనమే తెచ్చుకున్నట్లు అవుతుందని సీపీ సజ్జనార్ తీవ్ర హెచ్చరికలు - మిగతా3లో

## వేముల వర్సెస్ కోమటిరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 3:**తెలంగాణలో హ్యామ్ రోడ్డు టెండర్ల చుట్టూ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. రూ. 8 వేల కోట్ల స్కామ్ జరుగుతోందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించగా.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వాటిని తీవ్రంగా ఖండించారు. టెండర్లు అన్నీ కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పారదర్శకంగా జరుగుతున్నాయని.. తనపై బురద చల్లడం మానుకోవాలని కోమటిరెడ్డి హెచ్చరించారు. ఈ వివాదం ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిందితెలంగాణ రాజకీయాలు హాట్ హాట్‌గా సాగుతున్నాయి. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. రాష్ట్రంలో అభివృద్ధి, పలు శాఖల్లో అవినీతిపై సభ్యులు విమర్శలు గుప్పించుకున్నారు. ఇక తాజాగా.. రాష్ట్ర రాజకీయం రోడ్ల అభివృద్ధి, హ్యామ్ టెండర్ల చుట్టూ తిరుగుతోంది. తనపై, ప్రభుత్వంపై మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



చేస్తున్న అవినీతి ఆరోపణలను రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. తన వ్యక్తిత్వాన్ని, పనితీరును ఉద్దేశించి మంత్రి కీలక కామెంట్స్ చేశారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎప్పుడూ అవినీతికి తావివ్వలేదన్నారు. తాను నిప్పు లాంటి వ్యక్తినని.. తన రాజకీయ జీవితంలో ఇప్పటివరకు ఎలాంటి అవినీతి మరకలు లేవన్నారు. కనీసం ఆరోపణలు కూడా రాలేదని.. అలాంటిది తన శాఖపై బురద చల్లాలని చూడటం - మిగతా3లో

# సంపాదకీయం

## ఓబీసీ మహిళలకు.. ప్రత్యేక కోటా ఇవ్వాల్సిందే!

చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని 33 శాతానికి పెంచే నారీశక్తి వందన్ అధినియం ప్రజాస్వామ్యానికి ఒక శుభపరిణామం. దేశ రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాల్సిన అవసరం ఎప్పటినుంచో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ చట్టం ఒక కీలక ముందడుగు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలైతే దేశ రాజకీయాల్లో స్త్రీ పురుష సమానత్వం దిశగా మరో కీలక ముందడుగు పడినట్లే. అయితే శాసనపరమైన ప్రక్రియలు ఏళ్ల తరబడి సాగితే, మహిళలు ఈ అవకాశాల కోసం ఇంకా ఎక్కువకాలం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది. ఓబీసీ మహిళల ప్రాతినిధ్యం గురించి కూడా నేతలు స్పష్టత ఇవ్వాలి. దేశ రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాల్సిన అవసరం ఎప్పటినుంచో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ చట్టం ఒక కీలక ముందడుగు.. 33 శాతం రిజర్వేషన్ ఒక పెద్ద నిర్ణయం అయినప్పటికీ, ఆ రిజర్వేషన్లలో సామాజిక న్యాయం ప్రతిఫలించాలంటే ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా తప్పనిసరి. అందుకు తగ్గ ప్రకటన ప్రభుత్వం నుండి రావాల్సి ఉంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలైతే దేశ రాజకీయాల్లో స్త్రీ-పురుష సమానత్వం దిశగా మరో కీలక ముందడుగు పడినట్లే. ప్రస్తుతం లోక్‌సభలో 74 మంది మహిళా ఎంపీలు ఉన్నారు.. లోక్‌సభ మొత్తం సభ్యుల సంఖ్య 534లో ఇది కేవలం 13.8 శాతం మాత్రమే.. జనాభాలో సగభాగం ఉన్న స్త్రీలు దేశాన్ని శాసించే లోక్‌సభలో ఇంత తక్కువ ప్రాతినిధ్యం కలిగి ఉండటం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. 33 శాతం రిజర్వేషన్ అమలులోకి వస్తే, ఇప్పుడున్న సీట్ల పరంగా లోక్‌సభలో మహిళల సంఖ్య ఒకేసారి 180కి పెరుగుతుంది. ఓబీసీ వర్గాలు ఇప్పటికే అనేక అడ్డంకులను, ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికంగా బలమైన వర్గాలకు చెందిన మహిళలు ఎన్నికల్లో సులభంగా పోటీ చేసే స్థితిలో ఉన్నారు.. వారికి అవసరమైన వనరులు, మద్దతు, వ్యవస్థాపక బలం అందుబాటులో ఉంటాయి. కానీ ఓబీసీ మహిళలు మాత్రం ఆర్థిక వనరుల కొరత, సామాజిక అడ్డంకులు, రాజకీయ పరిచయాల లోపం వంటి సమస్యలను ఎదుర్కొంటూ ముందుకు రావాల్సి వస్తోంది. రిజర్వేషన్ ఉన్నప్పటికీ, పోటీ చేయడానికి అవసరమైన వనరులు లేకపోతే ఆ రిజర్వేషన్ ఎంతవరకు ప్రయోజనం చేకూరుస్తుంది అందుకే మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ప్రత్యేకంగా కోటా కల్పించడం అత్యవసరం. ఇది ఒక వర్గానికి ఇచ్చే ప్రత్యేక ప్రయోజనం కాదు. సమాజంలో ఉన్న అసమానతలను సరిచేయడానికి తీసుకోవాల్సిన న్యాయబద్ధమైన చర్య. ఒకవేళ ఈ అంశాన్ని విస్మరిస్తే, మహిళా రిజర్వేషన్లు ప్రధానంగా అగ్రవర్గ మహిళలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించాలి. రాజకీయ పార్టీల బాధ్యత కూడా కీలకం. టికెట్లు కేటాయించే సమయంలో ఓబీసీ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మహిళా సాధికారత అనేది సమగ్ర భావన. ఒక మహిళా నేత ఎన్నికల బరిలో ఉంటే మహిళా ఓటింగ్ శాతం పెరగడమే కాకుండా, మౌలిక సమస్యలపై చర్చ జరుగుతుంది. అవకాశాల కోసం ఎదురుచూసే దశ నుంచి, అవకాశాలను శాసించే దశకు మహిళలు చేరుకోవాలి. చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం వల్ల పాలనలో మానవత్వం, పారదర్శకత పెరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.. ఈ మార్పు కేవలం అగ్రవర్ణాలకు మాత్రమే పరిమితం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క బీసీ నేతకు ఉంది. అందుకే మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ప్రత్యేకంగా కోటా కల్పించడం అత్యవసరం. ఇది ఒక వర్గానికి ఇచ్చే ప్రత్యేక ప్రయోజనం కాదు; సమాజంలో ఉన్న అసమానతలను సరిచేయడానికి తీసుకోవాల్సిన న్యాయబద్ధమైన చర్య. ఒకవేళ ఈ అంశాన్ని విస్మరిస్తే, మహిళా రిజర్వేషన్లు ప్రధానంగా అగ్రవర్గ మహిళలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించాలి. రాజకీయ పార్టీల బాధ్యత కూడా కీలకం - టికెట్లు కేటాయించే సమయంలో ఓబీసీ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మహిళా సాధికారత అనేది సమగ్ర భావన. ఒక మహిళా నేత ఎన్నికల బరిలో ఉంటే మహిళా ఓటింగ్ శాతం పెరగడమే కాకుండా, మౌలిక సమస్యలపై చర్చ జరుగుతుంది. అవకాశాల కోసం ఎదురుచూసే దశ నుంచి, అవకాశాలను శాసించే దశకు మహిళలు చేరుకోవాలి. చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం వల్ల పాలనలో మానవత్వం, పారదర్శకత పెరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మార్పు కేవలం అగ్రవర్ణాలకు మాత్రమే పరిమితం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క బీసీ నేతకు ఉంది. మహిళా ప్రజాప్రతినిధుల్లో కోటీశ్వరులే అధికంగా ఉన్నారని ఏడీఆర్ వెల్లడించింది. మొత్తం 464 మంది మహిళా ప్రజాప్రతినిధుల సగటు ఆస్తుల విలువ రూ.17.30 కోట్లు కాగా, మొత్తం ఆస్తుల విలువ రూ.8,234 కోట్లు అని తెలిపింది. అత్యధిక ఆస్తులు కలిగిన మహిళా ఎమ్మెల్యేగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టీడీపీ నేత వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఉన్నారు. ఆమె ఆస్తుల విలువ రూ.291 కోట్లుగా ఏడీఆర్ తెలిపింది. ఇంతటి పోటీని తట్టుకుని పేద బీసీలు నిలబడగలరా ఆర్థికంగా బీసీలు ఏ స్థాయిలో ఉన్నారో అందరికీ తెలిసిందే.. ఇప్పుడిప్పుడే కష్టాలను దాటి ముందుకు వస్తున్నారు. అందుకే ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా తప్పనిసరి చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా ఇస్తేనే న్యాయం, ధర్మం.

# మైనార్టీలే గెలుపు డిసైడ్...

**తిరువనంతపురం, ఏప్రిల్ 3:**కేరళ జనాభాలో ముస్లింలు సుమారు 26 శాతం, క్రైస్తవులు సుమారు 18 శాతం... కలిపి దాదాపు 45 శాతం పైగా ఉన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు తరచుగా హిందూ-ముస్లిం ధ్రువీకరణ చుట్టూ తిరుగుతుంటే, కేరళలో మాత్రం ఈ రెండు మైనారిటీ వర్గాల మొగ్గు ఎటువైపు ఉంటే ఆ కూటమి అధికార పీఠాన్ని అధిరోహిస్తుంది. దశాబ్దాలుగా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కు ఈ వర్గాలే కొండంత అండగా ఉంటూ వస్తున్నాయి. ముఖ్యంగా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ వంటి పార్టీలు కాంగ్రెస్ కూటమిలో ఉండటం వల్ల ముస్లిం ఓట్లు గంపగుత్తగా యూడీఎఫ్‌కే పడేవి. ఉత్తర కేరళలోని మలప్పురం , వయనాడ్ జిల్లాలు మైనారిటీ రాజకీయాలకు కేంద్రబిందువులు. మలప్పురంలో ముస్లిం జనాభా అధికంగా ఉండటంతో ఇక్కడ ముస్లిం లీగ్ తిరుగులేని శక్తిగా ఎదిగింది. అలాగే వయనాడ్ వంటి చోట్ల ముస్లిం, క్రైస్తవ ఓటర్ల కలయిక అభ్యర్థుల గెలుపోటములను శాసిస్తుంది. ఈ జిల్లాల్లో మెజారిటీ స్థానాలను సాధించకుండా ఏ కూటమి కూడా తిరువనంతపురంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం అసాధ్యం. గత ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్ నుండి పోటీ చేయడం కూడా ఈ మైనారిటీ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని చేసిన వ్యూహమే. ప్రస్తుతం ప్రియాంకాగాంధీ



వయనాడ్ ఎంపీగా ఉన్నారు. గతంలో మైనారిటీ ఓట్లు కేవలం కాంగ్రెస్ సొత్తని భావించేవారు, కానీ ఇటీవలి కాలంలో ఎల్డీఎఫ్ ఈ కోటలోకి చొచ్చుకెళ్లింది. మతతత్వ శక్తులను అడ్డుకోగల ఏకైక శక్తి కమ్యూనిస్టులేననే ప్రచారంతో ముస్లిం యువతను ఎల్డీఎఫ్ ఆకట్టుకుంది. అలాగే కేరళ కాంగ్రెస్ ఎం వంటి క్రైస్తవ ప్రాధాన్యత గల పార్టీని తమ కూటమిలోకి చేర్చుకోవడం ద్వారా మధ్య కేరళలోని క్రైస్తవ ఓటు బ్యాంకులో ఎల్డీఎఫ్ పట్టు సాధించింది. 2021లో ఎల్డీఎఫ్ వరుసగా రెండోసారి గెలవడానికి ఈ మైనారిటీ ఓట్ల చీలిక , మళ్లింపు ప్రధాన కారణం.ఒకప్పుడు కాంగ్రెస్‌కు వెన్నెముకలా ఉన్న క్రైస్తవ ఓటర్లలో ఇప్పుడు స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. చర్చిల్లో ఉన్న వివిధ వర్గాల మధ్య ఉన్న అంతర్గత సమస్యలు వారి ఓటింగ్ సరళిని ప్రభావితం చేస్తున్నాయి. జెకోబైట్ చర్చి వంటి వర్గాలు ఎల్డీఎఫ్‌కు మద్దతు తెలపడం యూడీఎఫ్‌కు గట్టి దెబ్బ. అదే సమయంలో, బీజేపీ కూడా క్రైస్తవ నాయకులతో మంతనాలు జరుపుతూ వారిని తమ వైపు తిప్పుకోవడానికి మైనారిటీల మధ్య అసమానతలు వంటి అంశాలను వాడుకుంటోంది.కేరళలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, మైనారిటీల ప్రయోజనాలను విస్మరించడం సాధ్యం కాదు. విద్యా సంస్థలు, మతపరమైన హక్కులు , సంక్షేమ పథకాల కేటాయింపులో ఈ వర్గాలకు ఇచ్చే ప్రాధాన్యతపైనే ఆయా పార్టీల మనుగడ ఆధారపడి ఉంటుంది. ముస్లిం లీగ్ వంటి పార్టీలు యూడీఎఫ్‌లో కింగ్ మేకర్లుగా వ్యవహరిస్తుంటే, ఎల్డీఎఫ్ తనదైన సోషల్ ఇంజనీరింగ్ ద్వారా మైనారిటీ మద్దతును కూడగడుతోంది. కేరళలో మైనారిటీ ఓటు అనేది కేవలం ఒక సంఖ్య కాదు, అది ఆ రాష్ట్ర రాజకీయ సుస్థిరతను నిర్దేశించే ఒక బలమైన శక్తి. రాబోయే ఎన్నికల్లో కూడా మలప్పురం నుండి కొట్టాయం వరకు ఈ వర్గాల మనసు గెలుచుకున్న వారే కేరళ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టిస్తారు.

# హర్మ్యూజ్‌ను తెరవడానికి 35 దేశాలు ప్రయత్నాలు..

## భారత్‌కు ఆహ్వానంపై స్పందించిన కేంద్రం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:**ఇరాన్‌తో తాము చేస్తున్న యుద్ధానికి మద్దతు ఇవ్వడం లేదని నాటో సహా మిత్ర దేశాలపై అమెరికా అధినేత డొనాల్డ్ ట్రంప్ కాలుగాలిన పిల్లిలా చిందులు వేస్తున్నారు. నాటో నుంచి అమెరికా వైదొలగుతుందని ఆయన బెదిరింపులకు దిగారు. బ్రిటన్ మాత్రం ఈ యుద్ధంతో తమకు ఎలాంటి సంబంధం లేదని ఖరాఖండిగా చెప్పింది. అవసరమైతే హర్మ్యూజ్ తెరవడానికి దౌత్య మార్గాల్లో ప్రయత్నిస్తామని ప్రకటన చేసింది. దీంతో 35 దేశాలతో సమావేశం నిర్వహిస్తుండగా.. దీనికి భారత్‌ను ఆహ్వానించింది.పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా దాదాపు మూసివేసిన హర్మ్యూజ్ జల సంధిని తెరిపించడానికి యూకే నాయకత్వంలోని 35 దేశాలు ఏర్పాటుచేసిన సమావేశానికి భారత్‌కు ఆహ్వానం అందినట్టు కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది. ఆ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ.. గురువారం జరగబోయే సమావేశంలో భారత్ తరఫున విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ వర్చువల్‌గా హాజరవుతారని ఆయన తెలిపారు. ‘ హర్మ్యూజ్ జల సంధి అంశంపై చర్చించేందుకు



ఏర్పాటుచేసిన సమావేశానికి భారత్ సహా పలు దేశాలను యూకే ఆహ్వానించింది.. భారత తరఫున విదేశాంగ కార్యదర్శి హాజరవుతారు’ అని జైస్వాల్ తెలిపారు.చమురు, ఎల్పీజీ, ఎల్ఎన్జీ సహా ఇంధనం మోసుకొచ్చే నౌకల సురక్షిత ప్రయాణం కోసం ఇరాన్, ఇతర దేశాలతో మేము సంప్రదింపులు జరుపుతున్నాం.. గత కొన్ని రోజులుగా జరిపిన చర్చల ఫలితంగా భారత్‌కు చెందిన ఆరు ట్యాంకర్లు హర్మ్యూజ్‌ను సురక్షితంగా దాటాయి.. నిరంతరం సంబంధిత పార్టీలతో సంప్రదింపులు కొనసాగిస్తున్నాం” అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు. ప్రపంచ ఇంధన సరఫరాకు హర్మ్యూజ్ అత్యంత కీలకమైంది. దీని ద్వారానే ప్రపంచ ఐదో వంతు ఇంధనం సరఫరా అవుతుండగా.. భారత్ దిగుమతి చేసుకునే చమురులో 40 శాతం, ఎల్ఎన్జీలో 50 శాతం, ఎల్పీజీలో 80 శాతం హర్మ్యూజ్ నుంచే వస్తుంది.ఈ జలసంధిని తిరిగి తెరవడం తన కీలక ప్రాధాన్యతలలో ఒకటని చెబుతూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం మాట మార్చారు. యూకేతో సహా అమెరికా మిత్రదేశాలను వారి చమురును వారే సమకూర్చుకోవాలని కోరారు. ఇకపై అమెరికా వారికి సహాయం చేయదని ఆయన నొక్కి చెప్పారు. అమెరికాకు అండగా నిలవని దేశాలకు.. తాము కూడా సహాయం చేయబోమని పేర్కొన్నారు. యూకే వంటి దేశాలకు రెండే మార్గాలున్నాయని ఒకటి ఇంధనం పుష్కలంగా ఉన్న తమ నుంచి ఆయిల్ కొనాలని.. రెండు ధైర్యం ఉంటే హర్మ్యూజ్ దగ్గరకు వెళ్లి తెచ్చుకోవాలని బెదిరింపులకు దిగారు.

# జాతీయ స్థాయిలో వైసీపీ ఏకాకి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:**ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లు-2026 పార్లమెంటులో ఆమోదం పొందడం జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల రాజకీయ వ్యూహానికి తగిలిన కోలుకోలేని దెబ్బ. దేశంలోని ప్రధాన రాజకీయ పక్షాలన్నీ అమరావతికి మద్దతుగా నిలిచాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఒంటరిగా మిగిలిపోయింది. జాతీయ స్థాయిలో ఆ పార్టీకి కనీసం గళం కలిపే మిత్రులు లేకపోవడం జగన్ రాజకీయ పరపతి ఏ స్థాయిలో పడిపోయిందో స్పష్టం చేస్తోంది.గతంలో ఢిల్లీ వేదికగా జగన్ నిర్వహించిన ధర్నాలకు తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీ వంటివి సంఘీభావం తెలిపాయి. కానీ అమరావతి బిల్లు విషయంలో అవే పార్టీలు వైసీపీకి కనీస మద్దతు కూడా ప్రకటించలేదు. రాజ్యసభలో కీలక బిల్లుల సమయంలో బీజేపీకి అండగా నిలిచిన జగన్, అవసరమైనప్పుడు ఇండియా కూటమి నేతలను సంప్రదించడంలో విఫలమయ్యారు. ఈ ద్వంద్వ వైఖరి వల్ల జాతీయ నేతలు జగన్ రెడ్డిని నమ్మకూడదని నిర్ణయించుకున్నారు. ఫలితంగా పార్లమెంటులో వైసీపీ వాదన వినిపించడానికి ఒక్కరు కూడా ముందుకు రాలేదు.మూడు రాజధానుల నినాదంతో ఐదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అడ్డుకున్నారన్న ఆరోపణలు ఇప్పుడు పార్లమెంటు సాక్షిగా బలపడ్డాయి. అమరావతికి చట్టబద్ధత కల్పించడం ద్వారా



జగన్ ప్రతిపాదించిన మూడు రాజధానుల సిద్ధాంతాన్ని దేశవ్యాప్త పార్టీలు ఏకగ్రీవంగా తిరస్కరించినట్లయింది. వైసీపీ ఎంపీలు సభలో నిలబడి తమ వాదన వినిపించే ధైర్యం చేయలేకపోయారు. చర్చ నుంచి వాకౌట్ చేసి పారిపోవడం జగన్ పంతానికి ఎదురైన పరాజయంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.రాజకీయాల్లో విశ్వసనీయత చాలా ముఖ్యం. కాంగ్రెస్ నుండి బయటకు వచ్చిన తర్వాత జగన్ తన అవసరాలకు తగ్గట్టుగా అటు బీజేపీకి, ఇటు విపక్షాలకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఏ పక్షానికీ ఆయన పూర్తిస్థాయి మిత్రుడు కాలేకపోయారు. అమరావతి బిల్లు రూపంలో ఒక స్పష్టమైన వైఖరి తీసుకోవాల్సిన సమయం వచ్చేసరికి ఏ ఒక్క పార్టీ కూడా వైసీపీ పక్షాన నిలబడలేదు. ఒకప్పుడు చక్రం తిప్పాలని భావించిన నేతకు ఇప్పుడు ఢిల్లీలో కనీసం మాట వినే నాథుడు లేని స్థితి రావడం ఆశ్చర్యకరం.అమరావతి బిల్లు ఆమోదం పొందడం ద్వారా జగన్ ఐదేళ్ల పాలన, ఆయన రాజకీయ చాణక్యం రెండూ విఫలమయ్యాయని తేలిపోయింది. ఇది కేవలం రాజధాని అంశం మాత్రమే కాదు, భవిష్యత్తులో వైసీపీ జాతీయ రాజకీయాల్లో ఎదుర్కోబోయే గడ్డు పరిస్థితులకు ముందస్తు హెచ్చరిక. రాష్ట్రంలో అధికారం కోల్పోయి, కేంద్రంలో మిత్రులు లేక వైసీపీ ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. సొంత పార్టీ నేతలు సైతం జాతీయ స్థాయిలో ఎదురైన ఈ అవమానాన్ని చూసి నిర్వేదంలో మునిగిపోయారు. ఇతర రాష్ట్రాల ఎంపీలు సైతం ఏపీకి ఒకే రాజధాని ఉండాలని, అమరావతికి న్యాయం జరగాలని కోరడం జగన్ రెడ్డికి వ్యక్తిగతంగా పెద్ద ఎదురుదెబ్బ. ప్రజల మనోభావాలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే జాతీయ స్థాయిలో కూడా మద్దతు లభించదని ఈ పరిణామం రుజువు చేసింది. ఐదేళ్ల పాటు సాగించిన వింత ప్రయోగాలు ఏపీ ప్రతిష్ఠను దిగజార్చడమే కాకుండా, వైసీపీని రాజకీయంగా ఏకాకిని చేశాయి.

# ఇరాన్ సీరియస్ వార్నింగ్...

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:**మధ్య ప్రాచ్యంలో ఐదు వారాలుగా కొనసాగుతున్న యుద్ధం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. గురువారం నాడు అమెరికా, ఇజ్రాయెల్ దళాలు సంయుక్తంగా ఇరాన్‌లోని కీలకమైన మౌలిక సదుపాయాలపై మెరుపుదాడులు చేశాయి. ఈ దాడుల్లో భాగంగా ఇరాన్ రాజధాని టెహ్రాన్ సమీపంలోని కరాజ్ నగరంలో ఉన్న అత్యంత ఎత్తైన బీ1 వంతెనను లక్ష్యంగా చేసుకున్నారు. ఈ దాడిలో వంతెన పాక్షికంగా ధ్వంసమవడమే కాకుండా పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరిగింది. అల్బోర్జ్ ప్రావిన్స్ డిప్యూటీ గవర్నర్ ఘోద్రతుల్లా సైఫ్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ దాడిలో 8 మంది ప్రాణాలు కోల్పోగా 95 మంది తీవ్రంగా గాయపడ్డారు. సోషల్ మీడియాలో ప్రచారమవుతున్న దృశ్యాల ప్రకారం దాడి జరిగిన వెంటనే వంతెనలోని ప్రధాన భాగాలు కుప్పకూలిపోయాయి. ధ్వంసమైన బీ1 వంతెన మధ్య ప్రాచ్యంలోనే అత్యంత ఎత్తైన వంతెనగా గుర్తింపు పొందింది. 136 మీటర్ల ఎత్తులో నిర్మిస్తున్న ఈ వంతెన, టెహ్రాన్‌ను పశ్చిమ నగరమైన కరాజ్‌తో కనెక్ట్ చేసే కీలక మార్గంగా రూపొందుతోంది. ఇది ఇంకా నిర్మాణ దశలోనే ఉంది. ఈ దాడి అనంతం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో వంతెన నుంచి వస్తున్న పొగలను చూపే వీడియోను పోస్టు చేస్తూ ఇరాన్‌ను హెచ్చరించారు. ఇరాన్ తిరిగి రాతి యుగంలోకి పంపిస్తామని ఆయన గతంలోనే హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇరాన్ తన దేశాన్ని గొప్పగా తీర్చిదిద్దుకోవాలని అనుకుంటే, సమయం మించిపోకముందే చర్చలకు ముందుకు రావాలి, లేకుంటే ఏమీ మిగలదు. అని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ లొంగిపోయే వరకు దాడులు కొనసాగుతాయని ఆయన సంకేతాలు ఇచ్చారు.

**ఇరాన్ ప్రతీకార చర్యగా హిట్ లిస్ట్ విడుదల**

అమెరికా- ఇజ్రాయెల్ దాడులకు ప్రతి చర్యగా ఇరాన్ ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. తన మౌలిక సదుపాయాలై జరిగిన దాడికి ప్రతీకారంగా మధ్య ప్రాచ్య ప్రాతంలోని నాలుగు దేశాలకు చెందిన 8 ప్రధాన వంతెనల జాబితాను విడుదల చేసింది. ఈ వంతెనలను ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉందని ఇరాన్ సెమీ అఫీషియల్ వార్తా సంస్థ ఫోర్స్ హెచ్చరించింది.

**ఇరాన్ హిట్ లిస్ట్‌లో ఉన్న వంతెనలు ఇవే**

కువైట్‌లోని షేక్ బజార్ అల్- అహ్మద్ అల్ సబా సీ బ్రిడ్జ్ యూఏఈలోని షేక్ జాయెద్ బ్రిడ్జ్ అల్ ముఖ్తా బ్రిడ్జ్, షేక్ ఖలీపా బ్రిడ్జ్ సౌదీ అరేబియా- బహ్రెయిన్ లోని సౌదీ అరేబియాను బహ్రెయిన్‌తో కలిపే కింగ్ ఫహద్ కాజ్‌వే.జోర్డాన్ లోని కింగ్ హుస్సేన్ బ్రిడ్జ్, దమియా బ్రిడ్జ్, అబ్దున్ బ్రిడ్జ్ ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పందిస్తూ... నిర్మాణంలో ఉన్న వంతెనలు వంటి పౌర నిర్మాణాలపై దాడులు చేయడం వల్ల ఇరాన్ లొంగిపోదని స్పష్టం చేశారు. ఈ చర్యలు కేవలం శత్రువుల నైతిక పతనాన్ని , అశాంతిని మాత్రమే సూచిస్తాయని అభిప్రాయపడ్డారు. ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఈ యుద్ధంలో ఇప్పటి వరకు 1340 మంది మరణించారని నివేదికలు చెబుతున్నాయి ఇందులో ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ కూడా ఉన్నారు.

# నిజామాబాద్ లో లవ్ స్టోరీ...

### వరుడు గ్రేట్ శాక్రిఫైజ్

**నిజామాబాద్, ఏప్రిల్ 3:**నిజామాబాద్ జిల్లా నవీపేట మండలంలోని ఆ కళ్యాణ మండపం పెళ్లి సందడితో కళకళలాడుతోంది. బంధుమిత్రుల కోలాహలం, మంగళ వాయిద్యాల హోరు మధ్య వధువు పల్లవి , వరుడు వేణుగోపాల్ పెళ్లి పీటల మీద కూర్చున్నారు. పండితులు మంత్రోచ్చారణలు చేస్తూ పెళ్లి తంతును నడిపిస్తున్నారు. జీలకర్ర బెల్లం కార్యక్రమం పూర్తయ్యింది. ఇక ప్రధాన ఘట్టమైన మాంగల్య ధారణ సమయం రానే వచ్చింది. పెళ్లికొడుకు వేణుగోపాల్ చిరునవ్వుతో తాళిని పల్లవి మెడలో కట్టబోయాడు.సరిగ్గా అదే క్షణంలో.. కాలం ఆగిపోయినట్లుగా పల్లవి ఒక్కసారిగా వద్దు.. ఈ పెళ్లి నాకు ఇష్టం లేదు! అని గట్టిగా అరిచింది. ఆ ఒక్క మాటతో పెళ్లి పందిరంతా నిశ్శబ్దం అలుముకుంది. అప్పటివరకు సంతోషంగా ఉన్న బంధువుల ముఖాల్లో ఒక్కసారిగా ఆందోళన, అయోమయం నెలకొన్నాయి. పల్లవి కన్నీళ్లతో తన మనసులోని నిజాన్ని అందరి ముందూ బయటపెట్టింది. తాను వేరే కులానికి చెందిన వ్యక్తిని ప్రేమిస్తున్నానని, ఇంట్లో చెబితే ఎక్కడ ఒప్పుకోరో అన్న భయంతో ఇంతకాలం మౌనంగా ఉన్నానని నిజాయితీగా ఒప్పేసుకుంది.ఈ మాట వినగానే పల్లవి



తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. బంధువులు ఆమెను ఒప్పించే ప్రయత్నం చేశారు. ఇప్పుడు పెళ్లి ఆగిపోతే పరువు పోతుంది, కాపురం మొదలుపెట్టాక అంతా సర్దుకుంటుంది అని నచ్చజెప్పారు. కానీ పల్లవి 58తన నిర్ణయానికి కట్టుబడింది. తనని ప్రేమించిన వాడికి కాకుండా మరొకరికి భార్యగా కాలేనని తెగేసి చెప్పింది. పరువు కోసం ఒక నిరర్థకమైన బంధంలో బందీ కావడానికి ఆమె నిరాకరించింది.అక్కడ అందరూ ఆశ్చర్యపోయే మరో దృశ్యం ఆవిష్కృతమైంది. తన మెడలో తాళి కట్టాల్సిన అమ్మాయి అలా చెప్పడంతో సాధారణంగా ఏ వరుడైనా అవమానంగా భావించి గొడవ చేస్తాడు. కానీ వేణుగోపాల్ సంస్కారం ముందు అందరూ తలవంచాల్సిందే. పల్లవి బాధను, ఆమె నిజాయితీని అతను అర్థం చేసుకున్నాడు. నాపై ప్రేమ లేని అమ్మాయిని బలవంతంగా పెళ్లి చేసుకొని, ఇద్దరి జీవితాలను నాశనం చేయడం నాకు ఇష్టం లేదు. ఆమె ఇష్టాన్నే నేను గౌరవిస్తాను అని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచాడు.ఘటన సినిమాల్లో వచ్చే క్లైమాక్స్ లా అనిపించినా, వేణుగోపాల్ చూపించిన ఆ పరిణతికి అక్కడున్న వారంతా ఫిదా అయిపోయారు. ఆ గొడవలో ఆమెను విమర్శించకుండా, ఒక ప్రాణం విలువ తెలిసిన మనిషిగా అతను పెళ్లి రద్దుకు అంగీకరించాడు. చివరికి బంధువులు కూడా చేసేదేమీ లేక పెళ్లిని రద్దు చేసుకున్నారు. ఒకవైపు తన ప్రేమ కోసం సాహసం చేసిన వధువు పల్లవి, మరోవైపు తనను కాదన్న అమ్మాయి వ్యక్తిత్వాన్ని గౌరవించిన వరుడు వేణుగోపాల్.. వీరిద్దరి నిర్ణయాలు సమాజంలో ఒక కొత్త చర్చకు దారితీశాయి. ప్రేమ, పెళ్లి అనేవి బలవంతంగా రుద్దేవి కావని, అవగాహనతో కూడినవని ఈ సంఘటన మరోసారి నిరూపించింది.

# వామ్మో.. విజయ్ ఆస్తులు 624 కోట్లు

దక్షిణాది సూపర్ స్టార్ దళపతి విజయ్ తొలిసారి తమిళనాడు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.విజయ్ మొత్తం చరాస్తుల విలువ సుమారుగా రూ. 404.58 కోట్లు. ఆయన మొత్తం స్థిరాస్తుల (భూమి, ఇల్లు వంటివి) ప్రస్తుత అంచనా మార్కెట్ విలువ సుమారు రూ.220.15 కోట్లు. కాబట్టి మొత్తం నికర ఆస్తి విలువ సుమారుగా రూ.624.74 కోట్లు. ఆయన వద్ద ?200,000 నగదు ఉంది. అంతేకాకుండా 2024–25 ఆర్థిక సంవత్సరానికి ఆయన మొత్తం ఆదాయం ?184.53 కోట్లుగా పేర్కొన్నారు. రుణాలు– పెట్టుబడులు – – విజయ్ వివిధ వ్యక్తులకు ,సంస్థలకు రూ. 140 కోట్లకు పైగా వ్యక్తిగత రుణాలు ఇచ్చారు ఆయన చెన్నైలోని టి. నగర్, కొరత్తూరు వంటి ప్రాంతాల్లోని వాణిజ్య భవనాల్లో కూడా



భారీగా పెట్టుబడులు పెట్టారు. చెన్నైలోని నీలంగరై, సాలిగ్రామం, పోరూర్, విరుగంబాక్కం వంటి ప్రధాన ప్రాంతాల్లో అనేక విలాసవంతమైన ఇళ్లు, అపార్ట్మెంట్లు ఉన్నాయి. ఒక్క నీలంగరైలోని ఆయన నివాస భవనం మార్కెట్ విలువ ?20 కోట్లకు పైగా ఉంది.విజయ్ వద్ద అనేక ఖరీదైన లగ్జరీ కార్లు ఉన్నాయి, వాటి మొత్తం విలువ కోట్లలో ఉంటుంది: ఒక దీవీఔ ఱ7 అత్యంత ఖరీదైన కారు,టయోటా లెక్సస్ 350 దీని ధర రూ. 3.01 కోట్లు.టయోటా వెల్ఫైర్ దీని ధర రూ. 1.63 కోట్లు ఉన్నాయి దీవీఔ 530 (2020 మోడల్): దీని ధర రూ. 80,54,119.ఆయన వద్ద రూ. 5.35 లక్షల విలువైన మారుతి స్విఫ్ట్, రూ. 67,400 విలువైన ఎుూ శూ సూపర్ కూడా ఉన్నాయి.

# కల్తీ మామిడి పండ్లతో జాగ్రత్త, ఫోన్ చేయండి

- మొదటి పేజీ తరువాయి

చేశారు. ప్రస్తుతం వేసవి కాలం రావడంతో మామిడి పండ్ల సీజన్ వచ్చేసింది. పండ్లలో రారాజు అయిన మామిడి పండు పేరు వింటేనే నోట్లో నీళ్లు ఊరుతున్నాయి. మార్కెట్లో బంగారు వర్ణంతో.. చూస్తేనే తినాలనే విధంగా.. నిగనిగలాడే మామిడి పండ్లు.. బండ్లు, దుకాణాల్లో సందడి చేస్తున్నాయి. రకరకాల మామిడి పండ్లు అన్నీ మార్కెట్‌కు రావడంతో మ్యాంగో లవర్స్ ఆనందంలో మునిగిపోతున్నారు. అయితే ఇప్పుడు మామిడి పండ్ల ప్రియుల గుండె గుభేల్ మనే వార్త వచ్చింది. కొందరు కాసుల కక్కుర్తి ఉన్న వ్యాపారులు.. మామిడి పండ్లను రసాయనాలతో మగ్గించి.. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఈ విషయంపై హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా.. ప్రజలను అప్రమత్తం చేశారు. కల్తీ మామిడి పండ్లకు సంబంధించిన సమాచారాన్ని ఫోన్ చేసి చెప్పాలని వెల్లడించారు.వేసవి రాకతో పండ్లలో రారాజైన మామిడి పండ్లు మార్కెట్‌లో సందడి చేస్తోందని.. నోరూరించే ఈ ఫలాల మాటున ప్రాణాంతకమైన విషపు కోరలు దాగి ఉన్నాయన్న నిజాన్ని ప్రజలు విస్మరించకూడదని సజ్జనార్ అలర్ట్ చేశారు. కాసుల కక్కుర్తితో కొందరు స్వార్థపరులైన వ్యాపారులు ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్నారని.. సహజ సిద్ధంగా పక్వానికి రావాల్సిన మామిడి పండ్లను కాల్షియం కార్బైడ్, ఇతర రసాయాలను ఉపయోగించి కృత్రిమంగా మగ్గించి విక్రయిస్తున్నారని తెలిపారు. రోడ్డు పక్కన బండ్ల మీద నిగనిగలాడుతూ.. పసిడి






వర్ణంతో కంటికి అత్యంత ఆకర్షణీయంగా కనిపిస్తున్న ప్రతి పండునూ నాణ్యమైనదిగా భావించి కొనుగోలు చేయడం అంటే.. అనారోగ్యాన్ని స్వయంగా కొని తెచ్చుకోవడమేనని సజ్జనార్ ట్వీట్ చేశారు.సాధారణంగా సహజంగా పండిన పండు అంతటా ఒకే రంగులో ఉండదు.. కానీ రసాయనాలతో మగ్గించిన పండ్లు మాత్రం పైన పసుపు పచ్చగా ఉండి.. లోపల మాత్రం పచ్చిగా ఉండి విషతుల్యంగా మారుతాయని సీపీ సజ్జనార్ తెలిపారు. ఇలాంటి రసాయనాలతో మగ్గించిన పండ్లను తినడం వల్ల గొంతులో మంట, కడుపులో వికారం, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలతో పాటు.. దీర్ఘకాలంలో నాడీ వ్యవస్థ దెబ్బతినడం, శ్వాసకోశ ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారని సజ్జనార్ పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే ఇలాంటి కల్తీ వ్యాపారుల పట్ల హైదరాబాద్ పోలీస్ విభాగం ఇప్పటికే ఉక్కుపాదం మోపుతోందని సీపీ సజ్జనార్ వెల్లడించారు. కల్తీ మామిడి పండ్లపైనా హెచ్–ఫాస్ట్ నిఘా ఉంచుతోందని.. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పండ్ల రూపాన్ని చూసి ప్రజలు మోసపోకుండా.. వాటి సహజత్వాన్ని గుర్తించి కొనుగోలు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు.సహజంగా పండిన పండ్ల కంటే అసహజమైన రంగు, రసాయన వాసన, వింత రుచి కలిగిన మామిడి పండ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సీపీ సజ్జనార్ సూచించారు. మామిడి పండ్లపై అసాధారణంగా మచ్చలు ఉన్నా లేదా బేకింగ్ సోడా నీటిలో కడిగినప్పుడు రంగు మారినా అవి ఆరోగ్యానికి హానికరమని గ్రహించాలని తెలిపారు. కల్తీ మామిడి పండ్ల సమాచారం తెలిస్తే డయల్ 100కి గానీ.. హెచ్–ఫాస్ట్ ఫోన్ నంబర్ 8712661212కు సమాచారం ఇవ్వాలని సజ్జనార్ ప్రజలకు వెల్లడించారు.

# అడ్డూ, అదుపు లేకుండా ఫీజులు..

- మొదటి పేజీ తరువాయి

ప్రముఖ విద్యా సంస్థలు ఆరో తరగతి ఫీజును అమాంతం 30 వేల రూపాయలు అదనంగా పెంచాయి! దీన్ని సాకుగా చూపెడుతూ కొన్ని యాజమాన్యాలు మా దగ్గర ఫీజు తక్కువగా ఉంది. బయట చూడండి మీకే తెలుస్తుంది అంటూ ఏదో తక్కువ చేస్తున్నట్టు నటి స్తూ అందినకాడికి దండుకుంటున్నాయి.ఇలాగైతే సామా న్యుల పిల్లలకు విద్య అందేనా? ఈ దోపిడీకి కళ్లెమెప్పుడు? ఈ ప్రశ్నే తల్లిదండ్రుల గుండెలో ఇప్పుడు ఒక ఆందోళనగా ఉంటోంది. ఇంత బహిరంగంగా ఫీజుల్ని పెంచుతుంటే, ప్రభుత్వ పెద్దల కట్టడి చేసే చర్యలు మాటలకే పరిమితం కావడం శోచనీయం.ప్రభుత్వం ఏడాది క్రితమే ఫీజుల నియంత్రణకు చట్టం తెచ్చేందుకు బిల్లు నమూనా సిద్ధమైనప్పటికీ, దాని పై ఇంకా స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదు.ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అనేక అంశాలపై బిల్లులు ఆమోదం పొంది నా ఫీజుల బిల్లును మాత్రం ఆమోదానికి పెట్ట లేదు. దీని వెనుక అంతర్య మేంటి? వ్యక్తిగత అంశాలపై సవాల్ విసురు కునేందుకు సమయం కేటాయించిన అధికార, ప్రధాన ప్రతిపక్షసభ్యులు లక్షల మందికి ఉపయోగపడే బిల్లు గురించి ఎందుకు మాట్లాడలేదు? కావాలనే పక్కన పడేశారా అన చర్చ ఇప్పుడు నడుస్తోంది.దీనికి జవాబు పాలకులే చెప్పాలి. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం పాఠశాలల ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని 2022 జనవరి 17న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆనాటి ప్రభుత్వం



నిర్ణయం తీసుకుంది. కానీ, ఆచరణలో అడుగు కూడా ముందుకు పడలేదు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రస్తుత సర్కార్ రుసుములను కట్టడి వేసేందుకు కమిటీని ఏర్పాటు చేస్తామని 2024 సెప్టెంబర్లో ప్రకటించింది.రాష్ట్ర విద్యాకమిషన్ కూడా దీనికోసం చట్టం తీసుకురా వాలని స్పష్టంగా సిఫార్సు చేసింది. అయినప్పటికీ అమల్లోకి రాకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఒకవైపు విద్య వంటి ప్రాథమిక హక్కు విషయంలో ఇలా ఆలస్యం చేయడం అనేక అనార్థాలకు దారితీస్తుందని మేధావులు, విద్యావేత్తల అభిప్రాయం. ఇంకోవైపు, అందరికీ అందుబా టులో నాణ్యమైన విద్య అనే నినాదం ప్రజలను ఆకర్షించేలా ఉన్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు దానికి విరుద్ధంగా కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి స్థాయిలో విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నామనే ప్రకటనలు వినిపిస్తున్నాయి.యంగ్ ఇండియా వంటి పేర్లతో కొత్త ప్రభుత్వ పాఠశాలల ప్రచారం జరగడం ఒకవైపు ఆశాజనకంగా కనిపించినా, టెక్నో, గ్లోబల్, ఒలింపియాడ్ వంటి పేర్లతో ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులతో దోచుకుంటున్నాయి. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తూ ఫీజులు పెంచుకునేందుకు పాలకవర్గాలే అవకాశం కల్పిస్తున్నాయి. కొన్ని పాఠశాలలు అదనపు ఫీజులు, ప్రత్యేక కార్యక్రమాల పేరుతో మరింత భారాన్ని మోపుతు న్నాయి. దీనివల్ల మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.విద్యను వ్యాపారంగా మార్చే ధోరణి పెరుగు తున్నప్పుడు,ప్రభుత్వ నియంత్రణ ఉండాలి.కానీ, లేకపోవడం బాధాకరం. విద్య అనేది లాభాపేక్షతో నడిచే రంగం కాకూడదు. అది సమాజ అభివృద్ధికి పునాది. అందరికీ సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. దీన్ని నిర్వర్తించడంలో ఆలస్యం చేయడమంటే భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టినట్టే. ఇలాంటి పరిస్థితుల్లో మాటలు కాకుండా చర్యలు అవసరం. ఇప్పటికైనా ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలి. ఆ చట్టంలో ప్రతి పాఠశాల ఫీజుల నిర్మాణం పారదర్శ కంగా ఉండేలా నిబంధనలు పెట్టాలి. నియంత్రణ సంస్థను ఏర్పాటు చేసి, ఫీజుల పెంపుపై పర్యవేక్షణ చేయాలి.

# కాంగ్రెస్ లో గొంతు లేస్తోంది..

- మొదటి పేజీ తరువాయి



హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చామని రెండేళ్ళు అవుతున్నా ఇంకా వాటిని నెరవేర్చలేదని ఆమె విమర్శించారు. ఉద్యమంలో అమరులైన కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చెప్పారని అలాగే ఉద్యమ కారులకు నెలకు పాతిక వేల రూపాయల గౌరవ భృతి ఇస్తామని హామీ ఇచ్చారని ఆమె గుర్తు చేశారు. ఉద్యమకారులు లేకపోతే సీఎం అయినా మంత్రులు అయినా ఉండేవారా అని ఆమె నిలదీసినంత పని చేశారు. ఈ విధంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇద్దరూ తమ సొంత ప్రభుత్వం మీద విమర్శలు గుప్పించడంతో కొంత ఇబ్బందికరమైన పరిస్థితిలో ప్రభుత్వం పడింది అని అంటున్నారు. జీవన్ రెడ్డితో మొదలు : ఇక సీనియర్ మోస్ట్ కాంగ్రెస్ లీడర్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ మీద తీవ్ర విమర్శలు చేసి పార్టీ వదిలి వెళ్లారు. పార్టీలో ఉంటూ ఈ ఇద్దరూ ఒకింత అసంతృప్తితోనే ప్రభుత్వం మీద విమర్శలు చేశారు అని అంటున్నారు. ఇంకా చాలా మంది తమలోపల అసంతృప్తిని దాచుకున్నారు అని అంటున్నారు. ఇప్పటిదాకా ఒక ఎత్తు ఇక మీదట మరో ఎత్తు అన్నట్లుగానే ఈ పరిస్థితి కాంగ్రెస్ లో ఉందని అంటున్నారు. అయితే ఈ అసంతృప్తిని తగ్గించే ప్రయత్నం చేయాలి. అలాగే బహిరంగ విమర్శలు చేయకుండా చూసుకోవాలి. ఇప్పటి నుంచే డ్యామేజ్ కంట్రోల్ చేసుకోకపోతే విపక్షాలకు ఇది ఆయుధంగా మారుతుందని గతానుభవాలను చూసిన వారు కాంగ్రెస్ లో పెద్దలుగా ఉన్న వారు హితైషులు చెబుతున్నారు

### మళ్లీ 3వ వారంలో

# పార్లమెంట్ సెషన్స్...

- మొదటి పేజీ తరువాయి



2011 జనాభా లెక్కల ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు వీలుగా డీలిమిటేషన్ చట్టాన్ని సవరించనున్నారు. దీనివల్ల జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల సీట్ల సంఖ్య తగ్గకుండా, అన్ని రాష్ట్రాల్లోనూ దాదాపు 50 శాతం మేర సీట్లు పెరిగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందుకోసం ఒక రాజ్యాంగ సవరణ బిల్లుతో పాటు సాధారణ బిల్లును కూడా సభలో ప్రవేశపెట్టనున్నారు. ప్రతిపక్షాల నుంచి వస్తున్న విమర్శలు, సందేహాలను నివృత్తి చేసేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పటికే పలువురు విపక్ష నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రభుత్వం ఈ హడావుడి చేస్తోందని కాంగ్రెస్ వంటి పార్టీలు విమర్శిస్తున్నప్పటికీ, మహిళా సాధికారత విషయంలో వెనక్కి తగ్గకూడదని కేంద్రం గట్టి పట్టుదలతో ఉంది. ఈ ప్రత్యేక సమావేశాలు విజయవంతమైతే, భారత పార్లమెంట్ చరిత్రలో మహిళల ప్రాతినిధ్యం అత్యున్నత స్థాయికి చేరుకోవడం ఖాయం.

# కవిత పార్టీ పేరు టీఆర్ ఎస్సా...

- మొదటి పేజీ తరువాయి



సమావేశంలో ఆమె చేసిన కామెంట్స్ సంచలనంగా మారుతున్నాయి. బంజారాహిల్స్‌లోని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆమె సమావేశం పెట్టింది ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై అయినా సరే రాజకీయంగా కూడా కొన్ని కామెంట్స్ చేయడం సంచలనంగా మారింది. తన పార్టీ గురించి మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానంగా టీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు అందుబాటులో ఉందని, దాన్ని ఎవరైనా పెట్టుకోవచ్చని అన్నారు. తన పార్టీ ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాల మేరకే నడుస్తుందని చెప్పారు. తమకు ఇతర రాష్ట్రాల సిద్ధాంతకర్తలు అవసరం లేదని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ ఫ్రీ అయిందని చెప్పడం వెనుక కవిత పార్టీ పేరు అదే అయి ఉంటుందని ప్రచారం మొదలైంది. ఈ నెలాఖరున పార్టీ పేరు అజెండా ప్రకటిస్తానంటూ ఆమె చెప్పుకొచ్చారు. ఈ పేరును వదిలేసిన బీఆర్ఎస్ నుంచి ఎలాంటి రియాక్షన్ వస్తుంది. ప్రజల్లో వచ్చే స్పందన ఏలా ఉంటుందనే విషయాల గురించి తెలుసుకునేందుకు మీడియా సమావేశంలో కవిత ఇలాంటి కామెంట్స్ చేసి ఉంటారని విశ్లేషకులు అంటున్నారు.

# వేముల వర్సెస్ కోమటిరెడ్డి

- మొదటి పేజీ తరువాయి

హాస్యాస్పదంగా ఉందని కోమటిరెడ్డి మండిపడ్డారు.హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ పద్ధతిలో చేపడుతున్న రోడ్డు పనుల్లో భారీ స్కామ్ జరుగుతుందన్న విమర్శలను కోమటిరెడ్డి ఖండించారు. హ్యామ్ రోడ్ల టెండర్లలో ఎలాంటి అవినీతి జరగలేదని అన్నారు. పారదర్శకంగానే రోడ్ల నిర్మాణం జరుగుతోందని వివరించారు. ఈ టెండర్లన్నీ కేంద్ర ప్రభుత్వానికి చెందిన నేషనల్ హైవేస్ అథారిటీ నిబంధనల ప్రకారమే ఖరారు చేసినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని, తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి రోడ్ల నిర్మాణం, నిబంధనల గురించి ఏమాత్రం అవగాహన లేదని విమర్శించారు. రోడ్ల గురించి, టెండర్ల ప్రక్రియ గురించి వేముల ప్రశాంత్ రెడ్డికి కనీస జ్ఞానం లేదన్నారు. గత పదేళ్లలో రాష్ట్రంలో రోడ్లను అధ్వాన్నంగా మార్చిన వారు ఇప్పుడు తమపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు.కాగా, రోడ్ల అభివృద్ధి పేరిట తీసుకొస్తున్న హ్యామ్ రోడ్స్ విధానంలో రూ.8 వేల కోట్ల స్కాం జరుగుతుందని వేముల ప్రశాంత్ రెడ్డి ఇటీవల ఆరోపించారు. 6 వేల కిలోమీటర్ల హ్యామ్ మోడల్ రోడ్లకు రూ. 13 వేల కోట్లతో టెండర్ల పిలిచారన్నారు. మొబిలైజేషన్ కింద 10 శాతం అంటే రూ. 1300 కోట్లు ముందే ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యిందని ఆరోపించారు. ఈ టెండర్‌లో ఎక్సెస్ టెండర్ వేసుకోవాలని ప్రభుత్వమే సలహాలు ఇవ్వటాన్ని ఆయన తప్పుబట్టారు. హ్యామ్ మోడల్ రోడ్ల విషయంలో రేవంత్ ప్రభుత్వం మరోసారి రివ్యూ చేసుకోవాలని సూచించారు. ఈ రోడ్లను జేఇంఫ్రా , బృందా ఇంఫ్రా కంపెనీలకు ఇచ్చేందుకు సిద్ధమయ్యాని.. ఈ కంపెనీలకు అనుభవం లేదని.. ఆర్అండ్‌బీలో పనులు చేసిన దాఖలాలు లేవని అన్నారు. దీనిపై విజిలెన్స్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రశాంత్ రెడ్డి చేసిన ఈ ఆరోపణలకు తాజాగా కోమటిరెడ్డి కౌంటర్ ఇచ్చారు.

# ఈ నెల 13 న జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరిక



**హైదరాబాద్:** మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఏప్రిల్ 13వ తేదీన బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. ఏప్రిల్ 7వ తేదీన జీవన్ రెడ్డి నివాసానికి కేటీఆర్ వెళ్లి పార్టీలోకి ఆహ్వానించనున్నారు. ఏప్రిల్ 13న పార్టీ చేరిక అనంతరం, జగిత్యాలలోనే పార్టీ ప్లీనరీ పెట్టాలనే ఆలోచనలో బీఆర్ఎస్ పార్టీ వుందని సమాచారం.

# డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా హుజురాబాద్ బంద్

**వ్యాపారులు, ప్రజల స్వచ్ఛంద మద్దతు...**

**పూర్తి స్థాయిలో మూతపడిన దుకాణాలు**





**హుజురాబాద్ :** హుజురాబాద్ పట్టణం శుక్రవారం ప్రజా గర్జనతో మార్మోగింది. 'వేస్ట్ టు ఎనర్జీ' డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పిలుపుతో చేపట్టిన బంద్‌కు విస్తృత స్పందన లభించింది. పట్టణం మొత్తం ఒకే స్వరంతో నిరసన వ్యక్తం చేయడంతో డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటం మరింత ఉధృతమైంది. ఉదయం మొదలైన బంద్‌కు వ్యాపారులు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించారు. దుకాణాలు, వాణిజ్య సముదాయాలు, హోటళ్లు పూర్తిగా మూతపడ్డాయి. నిత్యావసర సేవలు మినహా అన్ని రంగాలు బంద్‌లో పాల్గొనడం గమనార్హం. పెట్రోల్ బంకులు సైతం స్వచ్ఛందంగా మూసివేసి నిరసనకు మద్దతు తెలపడం ఉద్యమ తీవ్రతను చాటింది. ఇక ఉదయం నుంచే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ సాగుతూ డంపింగ్ యార్డ్ వల్ల కలిగే ప్రమాదాలను ప్రజలకు వివరించారు. వ్యాపారులను కలిసి బంద్‌కు సహకరించాలని కోరగా, ప్రజలు, వ్యాపారులు ఉత్సాహంగా స్పందించారు.

సిరసపల్లి శివారులో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న దీక్షలు 12వ రోజుకు చేరుకోవడంతో ఉద్యమం మరింత వేడెక్కింది. అంబేద్కర్ చౌరస్తాలో నిరసనకారులు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా ఉన్న ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. అవసరమైతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. బంద్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. పట్టణంలోని కీలక ప్రాంతాల్లో బలగాలను మోహరించి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించారు. ర్యాలీలు, నిరసనలు జరిగినప్పటికీ ఎక్కడా ఉద్రిక్తతలు చోటుచేసుకోకపోవడం గమనార్హం. మొత్తంగా ప్రజలు, వ్యాపారులు ఒకే తాటిపైకి వచ్చి బంద్‌ను విజయవంతం చేయడంతో ప్రభుత్వం డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని పునరాలోచించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ పోరాటం ఇకపై మరింత ఉధృతం కావచ్చన్న సంకేతాలు కనిపిస్తున్నాయి.

# ప్రైవేటు స్కూళ్లకి కళ్లెం వేయాలి

**కవిత**



**హైదరాబాద్:** రాష్ట్రంలో ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు 30% నుంచి 40% ఫీజులు పెంచడం మధ్య తరగతి తల్లితండ్రులకు తలకు మించిన భారంగా మారుతున్నదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. . అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేట్ స్కూల్ యాజమాన్యాల పై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు. తక్షణమే ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి.. అధిక ఫీజు వసూళ్లను కట్టడి చేయాలని అన్నారు. .

# తెలంగాణలో 41 వేల కోట్ల ఎక్సైజ్ ఆదాయం





తెలంగాణలో గత ఏడాది భారీగా మద్యం అమ్మకాలు జరిగాయి. ఏకంగా రూ.40 వేల కోట్లకుపైగా మద్యాన్ని మందుబాబులు తాగేశారు. దీంతో తెలంగాణ ఎక్సైజ్ శాఖ ఆదాయంలో సరికొత్త రికార్డును అందుకుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొలిసారి రూ.40 వేల కోట్ల మార్కు దాటింది. ఇందులో బీర్ల అమ్మకాలు తగ్గగా.. లిక్కర్ సేల్స్ మాత్రం పెరిగినట్లు తెలుస్తోంది. గతేడాదిలో 7 శాతం లిక్కర్ సేల్స్ పెరిగినట్లు లెక్కల ద్వారా తెలుస్తోంది. ఇందులో మొత్తంగా 382.91 లక్షల కేస్ల లిక్కర్.. 387.34 లక్షల కేస్ల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఇక అత్యధికంగా డిసెంబరు నెలలో రూ.5,051 కోట్ల మేర లిక్కర్ సేల్స్ జరగ్గా.. అత్యల్పంగా అక్టోబరు నెలలో రూ.2,709 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయి. ఇక అంతకుముందు ఆర్థిక సంవత్సరం 2024-25తో పోల్చితే రాష్ట్రంలో బీర్ల అమ్మకాల్లో 9 శాతం తగ్గుదల నమోదైంది. అదే సమయంలో లిక్కర్ అమ్మకాలు మాత్రం భారీగా పెరిగాయి. 2018-19లో రాష్ట్రంలో మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.20,859 కోట్ల ఆదాయం రాగా.. అది 2025-26 ఆర్థిక ఏడాది నాటికి రూ.44 వేల కోట్లు దాటింది. 2024-25 ఏడాదిలో మొత్తంగా రూ.37,487 కోట్ల మద్యం అమ్మకాలు జరగ్గా.. అది ఈ ఏడాది మరింత పెరిగింది.

# మళ్ళీ నాని ఫైర్...

**విజయవాడ, ఏప్రిల్ 3:** మచిలీపట్నంలో ఒక ఇంటి కూల్చివేత ఉదంతం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పేర్ని నాని, ఆయన తనయుడు పేర్ని కిట్టులపై పోలీసులు కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. తమపై కేసు నమోదు చేయడంపై పేర్ని నాని ఘాటుగా స్పందించారు."పోలీసులు మమ్మల్ని ఏకవచనంతో దూషించలేదా? తప్పుడు నాయకులు ఉన్నట్లే, తప్పుడు అధికారులు కూడా ఉంటారు" అని మండిపడ్డారు. జిల్లాలోని 4 వేల మంది అధికారుల్లో 3 వేల మంది నిజాయతీపరులేనని, కానీ కొందరు మాత్రం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. "రెడ్ బుక్ రాజ్యాంగం రాగానే పామర్రులో ఒక సీఐకి పోస్టింగ్ ఇచ్చి, జాయిన్ అవ్వగానే ఎందుకు ఖాళీ చేయించారు?" అని ప్రశ్నించారు. ప్రభుత్వ తప్పులను నిలదీయడమే తన పని అని పేర్ని నాని స్పష్టం చేశారు. "నన్ను జైలుకు పంపినా సరే, ఇలాగే ప్రశ్నిస్తూనే ఉంటాను. తప్పు చేసిన అధికారిని నిలదీస్తే అందరినీ అన్నట్లు కాదు" అని వివరణ ఇచ్చారు. నిన్నటి గొడవలో పోలీసులు తమతో ప్రవర్తించిన తీరు వల్లే తాము రియాక్ట్ అయ్యామని ఆయన పేర్కొన్నారు.

# టార్గెట్ హరీష్ రావు...



**హైదరాబాద్, ఏప్రిల్ 3:** తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు మాజీ మంత్రి హరీష్ రావు చుట్టూ తిరుగుతున్నాయి. నిన్నటి వరకు కేటీఆర్, కవితలపైనే విమర్శనాస్త్రాలు సంధించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు తన రూటు మార్చి హరీష్ రావును టార్గెట్ చేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా హరీష్ రావుపై భూకబ్జా ఆరోపణలు చేయడం, వ్యక్తిగత విమర్శలకు దిగడం వెనుక పెద్ద రాజకీయ వ్యూహమే ఉందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. రేవంత్ రెడ్డి నేరుగా పేరు ఎత్తకపోయినా, హరీష్ రావును ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా కలకలం రేపాయి. ముఖ్యంగా కన్న తండ్రిని పట్టించుకోని వారు.. ప్రజలను ఏం పట్టించుకుంటారు అనే అర్థం వచ్చేలా రేవంత్ చేసిన ఆరోపణలు హరీష్ రావును తీవ్రంగా ఇబ్బంది పెట్టేవిగా ఉన్నాయి. రాజకీయాల్లో ట్రబుల్ షూటర్‌గా పేరున్న హరీష్ రావుపై ఇలాంటి వ్యక్తిగత , అవినీతి ఆరోపణలు రావడం ఆయన ఇమేజ్‌కు పెద్ద సవాల్‌గా మారింది. ప్రభుత్వం ఇప్పటికే హరీష్ అనుచరులు, ఆయనకు సంబంధించిన భూ వ్యవహారాలపై విచారణకు ఆదేశించడం ఆయనను మరింత ఒత్తిడిలోకి నెట్టింది. ఈ పరిణామాల మధ్య కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు కొత్త ట్విస్ట్‌ను ఇచ్చాయి. రేవంత్ రెడ్డి కావాలనే హరీష్ రావును ఒంటరిని చేస్తున్నారని, కేటీఆర్ మరియు కవితలతో రేవంత్ కున్న రహస్య ఒప్పందంలో భాగంగానే ఈ వ్యూహం నడుస్తోందని సంజయ్ ఆరోపించారు. అంటే, బీఆర్ఎస్ పార్టీని హరీష్ రావు చేతుల్లోకి వెళ్లకుండా అడ్డుకోవడానికి, కల్వకుంట్ల కుటుంబంలోని అంతర్గత విభేదాలను రేవంత్ తనకు అనుకూలంగా మార్చుకుంటున్నారన్నది బీజేపీ వాదన. ఈ ఆరోపణల్లో నిజమెంత ఉన్నా, రేవంత్ రెడ్డి ఒక్కసారిగా హరీష్ పై పడటం వెనుక బీఆర్ఎస్ కేడర్‌ను గందరగోళానికి గురిచేసే ప్లాన్ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతానికి పరిస్థితులు హరీష్ రావుకు వ్యతిరేకంగా మారుతున్నట్లు కనిపిస్తున్నాయి. అటు ప్రభుత్వపరంగా విచారణలు, ఇటు రాజకీయంగా సొంత పార్టీలోనే ప్రాధాన్యత తగ్గిపోతోందన్న ప్రచారం ఆయనను ఆత్మరక్షణలో పడేశాయి. కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్న సమయంలోనే హరీష్ రావుపై ఈ స్థాయిలో దాడులు జరగడం యాదృచ్ఛికం కాదని రాజకీయ పండితులు భావిస్తున్నారు. హరీష్ రావుకు ఉన్న మాస్ ఇమేజ్‌ను దెబ్బతీయడం ద్వారా బీఆర్ఎస్‌ను బలహీనపరచవచ్చని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఎన్నికల సమయంలో లేదా పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు సంక్షోభాలను చక్కదిద్దే హరీష్ రావు, ఇప్పుడు తన సొంత రాజకీయ ఉనికిని కాపాడుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. రేవంత్ రెడ్డి విసురుతున్న సవాళ్లను ఆయన ఎలా ఎదుర్కొంటారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే హరీష్ రావు తనపై వస్తున్న ఆరోపణలను ఖండిస్తూ, ప్రభుత్వం వద్ద ఆధారాలు ఉంటే బయటపెట్టాలని సవాల్ విసిరారు. కానీ, అటు కాంగ్రెస్ ప్రభుత్వం, ఇటు బీజేపీ నేతల విమర్శల మధ్య ఆయన తన పట్టును ఎలా నిలుపుకుంటారో చూడాలి. రేవంత్ రెడ్డి వర్సెస్ హరీష్ రావు పోరు రాబోయే రోజుల్లో మరింత ముదిరే అవకాశం ఉంది. ఒకవైపు ప్రజా సమస్యలపై పోరాడుతూనే, మరోవైపు తనపై వస్తున్న అవినీతి మరకలను తొలగించుకోవాల్సిన బాధ్యత హరీష్ పై ఉంది. రేవంత్ రెడ్డి చేస్తున్న ఈ మైండ్ గేమ్ ' బీఆర్ఎస్‌లో చీలిక తెస్తుందా లేక హరీష్ రావును మరింత బలమైన నేతగా మారుస్తుందా అనేది కాలమే నిర్ణయించాలి.

# కబ్జా కోరల్లో చెరువులు...



**వరంగల్, ఏప్రిల్ 3:** చినుకు పోనుకోకపోతే గత ఏడాది వర్షాకా లంలో పడ్డ తిప్పలు మళ్ళీ పడాల్సిన పరిస్థితి ఎదురవక తప్పదు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వందలాది చెరువులు, కుంటలు, నాళాలు కబ్జా కోరల్లో చిక్కిపోయాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాలుగు వేలకు పైగా చెరువులు, కుంటలు ఉండగా అందు లో వెయ్యికి పైగా చెరువులు, కుంటలు అధిక విస్తీర్ణంలో కబ్జాలకు గురైనట్లు ఆరోపణలు వస్తున్నాయి. పట్టణాల్లో ఉన్న చెరువులను ఆక్రమించిన కొందరు అందులో అక్రమ నిర్మాణాలు చేపట్టడం, గ్రామస్థాయిలో ఉన్న చెరువులు, కుంటలు ఆక్రమించిన వారు అందులో వ్యవసాయం చేయడం వల్ల చెరువులు, కుంటలు నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయి రోజు రోజుకు కుంచించుకుపోతున్నానే విమర్శలు వస్తున్నాయి. అలాగే వరద (నాళాలు) కాలువలను ఆక్రమించడం వల్ల వర్షం నీరు కుంటలు, చెరువుల్లోకి చేరే పరిస్థితి లేకుండా పోయిందనే విమర్శలు వస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రధాన చెరువులుగా గుర్తించిన వాటిని సైతం ఆక్రమిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. చెరువులు, కుంటల బఫర్ జోన్, ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్ టి ఎల్) పరిధిలను దాటేసి కూడా కొందరు చెరువుల్లోకి చొరబడి చెరువులను చెరబడుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వంలోని వివిధ శాఖల పరిధిలో ఉన్న చెరువులు, కుంటలకు నిర్ణీత దూరంలో బఫర్ జోన్, ఎఫ్ టీ ఎల్ ఉండాల్సి ఉండగా,ఎక్కడ కూడా అటువంటి పరిస్థితి లేదనే విమర్శలు వస్తున్నాయి. కుంటలు, చెరువుల ఆక్రమణ రోజురోజుకు పెరిగిపోయి పట్టణాలు, పల్లెలో వర్షాకాలం వరదల ముంపు తీవ్రత పెరగడానికి కారణంగా మారిందని ఆరోపిస్తున్నారు. గత ఏడాది అక్టోబర్ లో కురిసిన భారీ వర్షాలకు త్రీ నగరి గా పేరుగాంచిన వరంగల్ రోడ్లన్నీ నదులుగా మారడం, ఎక్కడి నీరు అక్కడే తిష్ట వేసి అనేక కాలనీలు రోజుల తరబడి జలదిగ్బంధంలో చిక్కుకొని భారీగా ఆస్తులు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైళ్ల రాకపోకల తో పాటు, రోడ్డు రవాణా కూడా పూర్తిగా స్తంభించిపోయింది. అయినప్పటికీ ఇప్పటివరకు అధికార వర్గాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చెరువులు, కుంటలు, నాళాలు ఆక్రమణకు గురవుతున్నా పట్టించుకోకపోవడం, దీనికి తోడు ఆక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించడం, ఆక్రమించిన చెరువులు, కుంటలు, నాళాల్లో నిర్మించిన అక్రమ నిర్మాణాలకు రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజీ సౌకర్యం కల్పించడం విమర్శలకు తావిస్తోంది. దీనివల్ల చెరువులు, కుంటలు, నాళాల విస్తీర్ణం రోజురోజుకు కూచించుకుపోయి, భవిష్యత్తులో చెరువులు, కుంటలు, నాళాలు పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడనుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువులు, కుంటలు ఆక్రమించడం వల్ల వర్షాకాలంలో వరద నీరు చెరువుల్లోకి వెళ్లకుండా, దిగువకు వెళ్ళిపోయి భూగర్భ నీటిమట్టం స్థాయి తగ్గుతుందనే విమర్శలు వస్తున్నాయి. హైదరాబాద్ మహానగరంలో చెరువులు, కుంటలు, నాళాల ఆక్రమణలను తొలగించడానికి 'హైడ్రా' ఏర్పాటుచేసిన విధంగా ప్రతి జిల్లాలో కూడా చెరువులు, కుంటలు, నాళా లు, ఇతర అక్రమ నిర్మాణాలను కట్టడి చేయడానికి ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయాలనిప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే చెరువులు, కుంటలు, నాళాలు ఆక్రమించిన వారిని తొలగించాలని, భవిష్యత్తులో మళ్లీ ఆక్రమణ లు జరగకుండా పటిష్టమైన కార్యాచరణ చేపట్టి చెరువులు, కుంటలు, నాళాల రక్షణకు ప్రభుత్వం కృషి చేయాలి. చెరువులు, కుంటలు, నాళాల ఆక్రమణ వల్ల రైల్వే శాఖకు కూడా భారీగా నష్టాన్ని తెచ్చిపెడుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైల్వే ట్రాక్ వెంట ఉన్న చెరువులు, కుంటలు, నాళాలు ఆక్రమించడం వల్ల భారీ వర్షాలకు ఒక్కసారిగా వరద ఉప్పొంగి ప్రవహించడం వల్ఎక్కడైనా చెరువు తెగితే రైల్వే ట్రాక్ పూ ర్తిగా నీట మునిగి రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. అక్టోబర్ 2025లో కురిసిన భారీ వర్షాలకు కాజీపేట నుండి డోర్నకల్ సెక్షన్లో కొన్ని కుంటలు తెగిపోవడంతో భారీ వరద రైల్వే ట్రాక్ ను ముం చెత్తింది. దీనితో ఒకరోజు పూర్తిగా దక్షిణాది నుండి ఉత్తరాదికి రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. రైల్వే స్టేషన్లన్నీ కూడా చెరువులను తలపించాయి. అలాగే వర్షాకాలంలోకురిసిన భారీ వర్షానికి కేసముద్రం ఇంటికన్నె రైల్వే స్టేషన్ల మధ్య రైల్వే ట్రాక్ కొట్టుకుపోయింది. దీనితో రోజులపాటు రైళ్ల రాకపోకలు స్తంభించాయి. రైల్వే శాఖ 'ట్రాక్ ఎఫెక్టెడ్ ట్యాంక్స్' ను గుర్తించి వాటి నుండి వరద ముప్పు నివారణకు కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇరిగేషన్, పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖలు స్పందించి ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న చెరువులు, కుంటలకు, నాళా ల ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ సర్వే నిర్వహించి , హద్దులు నిర్ణయించి ఎఫ్ టీ ఎల్ పరిధిలో నిర్మించిన నిర్మాణాలను తొలగించి, చెరువులు, కుంటలు, నాళాలను పరిరక్షించే కార్య క్రమాలను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. చెరువులు, కుంటలు, నాళాలు ఆక్ర మణకు గురైతే సంబంధిత శాఖల అధికారులపై చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం నిబంధనలు రూపొందించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఎప్పటికప్పుడు చెరువులు, కుంటలు, నాళాలు ఆక్రమణలకు గురికాకుండా నిరంతర పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## మీ సేవ కేంద్రాల ఛార్జీల విషయంలో
# కీలక మార్పులు...





**హైదరాబాద్, ఏప్రిల్ 3:** తెలంగాణ రాష్ట్రంలో పౌర సేవలను డిజిటల్ రూపంలో ప్రజలకు చేరవేసే మీ సేవ కేంద్రాల ఛార్జీల విషయంలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. 15 ఏళ్లుగా ఉన్న పెంపు డిమాండ్‌ను ఇన్ని రోజులు నెరవేర్చారు. ఇప్పుడు పెరిగిన ఛార్జీల ప్రకారం ఏయే సర్టిఫికెట్లకు ఎంత వసూలు చేస్తారో చూద్దాం. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు ఉత్తర్వుల మేరకు, బుధవారం నుంచి అన్ని రకాల పౌరసేవలపై వినియోగ ఛార్జీలు పెరిగాయి. గతంలో కేవలం వినియోగ ఛార్జీలు మాత్రమే ఉండగా, ఇప్పుడు ప్రభుత్వం వీటికి 18 శాతం జీఎస్టీని అదనంగా చేర్చింది. మీ సేవలో అందించే సేవలను ప్రధానంగా రెండు కేటగిరీలుగా విభజిస్తారు. కేటగిరి ఏలో ఉండే డాక్యుమెంట్ స్కాన్ లేదా సంబంధిత విభాగాల విచారణ అవసరం లేని సేవలు ఉంటాయి. గతంలో దీనికి 35 రూపాయలు వసూలు చేసే వారు. ఇప్పుడు దీన్ని 62 రూపాయలకు పెంచారు. కేటగిరి బీలో వివిధ శాఖల విచారణ లేదా పరిశీలిన తర్వాత అందించే సేవలు వస్తాయి. ఈ కేటగిరి కింద అందించే సేవలకు 45 రూపాయలు తీసుకునే వాళ్లు. ఇప్పుడు దాన్ని 80 రూపాయలకు పెంచారు. వాస్తవానికి ప్రభుత్వం ప్రకటించిన పెంపు 50శాతమే అయినప్పటికీ జీఎస్టీని కూడా పరిగణలోకి తీసుకుంటే ఈ భారం 77 శాతం నుంచి 78 వరకు పెరుగుతుంది. ఈ ధరల పెంపు ముఖ్యంగా సర్టిఫికెట్లు కోసం మీ సేవ కేంద్రాలకు వెళ్లి వారిపై ప్రభావం చూపనుంది. ఇప్పటి వరకు కుల ధ్రువీకరణ పత్రం తీసుకునే వారు కేవలం 45 రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది. ఇప్పుడు ఆ సర్టిఫికెట్ కోసం 80 రూపాయలు చెల్లించాలి. గతంలో దరఖాస్తుతోపాటు నాలుగు కంటే ఎక్కువ పేజీలు స్కాన్ చేయాల్సి వస్తే పేజీకి రెండు రూపాయలు వసూలు చేసే వాళ్లు ఇప్పుడు అది 2.50కు పెంచారు. ప్రజలపై భారం వేసిన ప్రభుత్వం మీ సేవ కేంద్రాల నిర్వాహకులకు ఊరట కల్పించింది. వారి కమిషన్లు పెంచింది. కేటగిరి ఏలో సేవలకు గతంలో 13 రూపాయల కమీషన్ ఉండేది. దీన్ని ఇప్పుడు 40.34 రూపాయలకు పెంచారు. కేటగిరి బీ సేవలకు 52.10 రూపాయాల కమిషన్ ఇస్తారు. ఎక్కువ తీసుకుంటే ఎవరికి ఫిర్యాదు చేయాలి? ప్రభుత్వం నిర్ణయించిన ఈ కొత్త ధరల కంటే మీ సేవ కేంద్రాల నిర్వాహకులు అదనంగా వసూలు చేయడానికి లేదు. అలా ఎవరైనా వసూళ్లకు పాల్పడిదే 1100 లేదా 18004251110 నెంబర్లకు ఫోన్ చేయవచ్చు లేదా. **meesevasupport@telangana.gov.in**కు మెయిల్ చేయవచ్చు.

# నకిరేకల్ లో పిచ్చికుక్కల స్వైర విహారం



**నల్గొండ:** నకిరేకల్ లో నాలుగు సంవత్సరాల అబ్బాయి శరత్చంద్ర పై వీధిలో ఆడుకుంటుండగా కుక్క దాడి చేసింది. దాంతో ముఖంపై భారీగా గాయాలు అయ్యాయి. బాలుగు అపస్మారక స్థితిలో పడిపోయాడు. బంధువులు హుటాహుటిన ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. తీవ్ర గాయాలుతున్న చిన్నారి శరత్ చంద్రకు ప్రథమ చికిత్స చేసి హైదరాబాద్ నీలోఫర్ ఆస్పత్రికి తరలించారు. కుక్కకు పిచ్చి లేచి అందరినీ కరుస్తుందని ఎవరూ పట్టించుకోవట్లేదు అని చిన్నారి శరత్చంద్ర తల్లిదండ్రులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

# దొడ్డి కొమరయ్యకు బీఆర్ఎస్ నేతల నివాళులు..



**హైదరాబాద్:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా.. తెలంగాణ భవన్ లో వారి చిత్ర పటానికి బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సుమిత్రానంద్, ఉపేంద్ర చారి, బాలరాజ్ యాదవ్, కురువ విజయ్ కుమార్, తుంగ బాలు, దేవరి మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతకు ప్రతీక జానంపేట వెంకటేశ్వర ఆలయం

## పార్టీలకు అతీతంగా నాయకుల సేవలు భేష్
## వేడుకల్లో కనిపించే మతసామరస్యత అదే ఈ దేవాలయ ప్రత్యేకత
## అందరి సహకారంతోనే జానంపేట గుడి బ్రహ్మోత్సవాలు విజయం
## షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మీడియా సమావేశం







**రంగారెడ్డి జిల్లా (స్కై న్యూస్) ఏప్రిల్ 3 :** చుట్టూ ముట్టు సవైకోట సుందరమైన జానంపేట అంటూ అప్పట్లో ఇక్కడి ఆధ్యాత్మిక చరిత్ర గురించి పాటలు పాడుకున్నారు వర్తమానంలో కూడా పార్టీలకు అతీతంగా నాయకులు, మతాలకు అతీతంగా మానవత్వవాదులు జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రత్యేకతను నిలబెడుతూ వస్తున్నారు ఒక విధంగా బ్రహ్మోత్సవాల విజయోత్సవానికి కూడా కారణం ఇదే అని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు అన్నారు ఫరూక్ నగర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల విజయవంతం అనంతరం శుక్రవారం భక్తులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బక్కని నరసింహులు మాట్లాడుతూ ఆ రోజుల్లో సవై అంటే హీరో అని అర్థం ఉండేదని, అలాంటి బిరుదు పొందిన పూర్వ రాజు సవై వెంకటరెడ్డి తన తల్లి జానమ్మ పేరిట ఈ ఆలయాన్ని నిర్మించారని గుర్తు చేశారు షాద్ నగర్ నియోజకవర్గంలో చారిత్రాత్మక ప్రాంతాలకు కూడా పేర్లు పెట్టినట్లు తెలిపారు సవై వెంకట్ రెడ్డి తల్లి జానమ్మ పేరిట జానంపేట, భార్య కేశమ్మ పేరిట కేశంపేట నిర్మించారని గుర్తు చేశారు ప్రతి ఏటా ఇక్కడ ఘనంగా వేడుకలు జరుగుతున్నాయని, పార్టీలు ఏవైనా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు వచ్చి ఈ కార్యక్రమాలలో పాల్గొని ఐక్యతను చాటుతున్నారని తెలిపారు ఎలాంటి రాజకీయాలకు ఆస్కారం లేని ఆలయంగా ఈ ఆలయం గుర్తింపు పొందిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, గత ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, సి.ప్రతాప్ రెడ్డి తదితరులు ఆలయ ఉత్సవాలకు సహకరిస్తున్నారని అన్నారు అదేవిధంగా మీడియా సహకారం కూడా మరువలేనిదని ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**మతోన్మాదం మంచిది కాదు**

మతం ఏదైనా కావచ్చు, పూజించే దేవుళ్ళు వేరు కావచ్చు కానీ ఏ మతాన్ని కూడా తక్కువ చేసి చూడడం సరికాదని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు పేర్కొన్నారు సనాతన ధర్మం భూమి మీద ఉన్న ప్రతి వస్తువును దైవంగా భావించిందని, అందుకే మనం రాయిని, చెట్టును, సకల చరాచర జీవులను కూడా దైవంగా భావించి పూజిస్తామని గుర్తు చేశారు అశోకుడు, శ్రీరామచంద్రుడు, హరిశ్చంద్రుడు ఆదర్శ పురుషులను అలాంటి వారి మార్గంలో మనం నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. రాముడు పాలించిన రాజ్యంలో కులాలకు, మతాలకు తావు లేదని, ఈ ప్రపంచంలో అందరం సమానమేనని ఆయన స్పష్టం చేశారు. అందరూ కలిసిమెలిసి ఉండాలనే ఆలోచనతోనే గతంలో భక్తతుకారం కాలంలో సత్సంఘాలు ఏర్పాటయ్యాయని గుర్తు చేశారు.

**ఐక్యతకు నిదర్శనం షాద్ నగర్**

కులమతాల ఐక్యతను తీసుకున్న, రాజకీయ నాయకుల ఐక్యతను తీసుకున్న షాద్ నగర్ ఇందుకు ఆదర్శంగా నిలుస్తుందని గుర్తు చేశారు ఇప్పుడు ఏ కార్యక్రమం జరిగిన అందరూ తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేస్తారని ఆయన అన్నారు భక్తులు కూడా అన్ని కార్యక్రమాలకు తమ సహకారాన్ని అందిస్తుండడం వల్లనే ఆలయం ఎంతగానో అభివృద్ధి చెందిందని అన్నారు ఆనాటి సవై వెంకట్ రెడ్డి చూపించిన మార్గంలోని ఈరోజుకు మతాలకు అతీతంగా ఇక్కడ ఎలాంటి వివాదాలు లేకుండా ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగడం సంతోషకరమన్నారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు సహకరించిన పోలీసు శాఖకు, మున్సిపాలిటీ సిబ్బందికి, విద్యుత్ శాఖ అధికారులకు, మీడియాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు మీడియా ప్రతినిధులకు వేద ఆశీర్వచనాలను అందజేస్తే సన్మానించారు ఈ కార్యక్రమంలో సాయిశ్వర్ రెడ్డి, కుమార్ గౌడ్, ఒగ్గు కిషోర్, కానుగు అంతయ్య, నర్సింలు గుప్తా, అంజయ్య, భూపాల్, బాల్ రెడ్డి, యాదయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఐక్యత, సాంప్రదాయానికి నిదర్శనం

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**

**రంగారెడ్డి జిల్లా (స్కై న్యూస్) ఏప్రిల్ 3 :** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ వీరనాగమ్మ మాత కల్యాణ మహోత్సవంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ గారు ఘనంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు గ్రామ పెద్దలు, భక్తులు సంప్రదాయబద్ధంగా పూలమాలలతో స్వాగతం పలికారు అనంతరం వీరనాగమ్మ మాతను దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల సుఖశాంతులు, ఐశ్వర్యం కోసం ప్రార్థనలు చేశారు ఈ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం మొత్తం భక్తి పరవశంతో నిండిపోయి, భక్తుల రద్దీతో కళకళలాడింది మహిళలు, యువత, వృద్ధులు అన్నివర్గాల వారు పెద్ద ఎత్తున పాల్గొని



అమ్మవారి ఆశీస్సులు పొందారు ఈ సందర్భంగా వై. రవీందర్ యాదవ్మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల్లో ఐక్యత, సాంప్రదాయ విలువలు మరింత బలపడతాయని తెలిపారు మన పూర్వీకుల సంస్కృతి, ఆచారాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ జిలెల్ల వెంకట్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సర్పంచులు వేణుగోపాల్, రమేష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ పర్వత్ రెడ్డి, సురేందర్, మాజీ సర్పంచులు శ్రవణ్ పట్వారీ, నవీన్ కుమార్, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, నరేష్, దశరథ, జమాల్ ఖాన్, సాజిద్, వినోద్, నిరంజన్, శ్రీశైలం, ఉదయ్ గౌడ్, శ్రీనివాస్, బాలు, రాజేష్, వెంకటేష్, శ్రీను తదితరులు, మండల బీఆర్ఎస్ శ్రేణులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన యువతి ఆచూకీ లభ్యం...



**రంగారెడ్డి జిల్లా (స్కై న్యూస్) ఫిబ్రవరి 3 :** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల కేంద్రానికి చెందిన మమత శుక్రవారం ఉదయం అదృశ్యమైన విషయం విధితమే సాయంత్రం మమత ఆచూకీ ఎట్టకేలకు లభ్యమైంది ఉదయం నుండి కనిపించకుండా పోయిన ఆమె, సాయంత్రం సమయానికి సాయిబాలాజీ వెంచర్‌లో కనిపించింది ఆమె అదృశ్యంపై సోషల్ మీడియాలో వచ్చిన పోస్ట్‌లను చూసిన లక్ష్మారెడ్డి అనే వ్యక్తి, యువతిని గుర్తించి వెంటనే కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని యువతిని సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు సోషల్ మీడియా స్పందన వల్ల యువతి ఆచూకీ త్వరగా లభించడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు ఈ సందర్భంగా యువతి కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీకి సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా (స్కై న్యూస్) ఏప్రిల్ 3 :** పరిగి కొడంగల్ రోడ్డు కొప్పుల అనంత రెడ్డి గార్డెన్ లో వివాహ వేడుకలో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట ఏప్రిల్ 3 (స్కైన్యూస్)** ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్న నేపథ్యంలో, కొంతమంది యువత తక్కువ సమయంలో, సులువుగా డబ్బులు సంపాదించాలని ఆశించి క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇలాంటి బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా నష్టపోయి, జీవితాలు నాశనం చేసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని సందర్భాల్లో తీవ్ర నిరాశకు గురై ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం కూడా ఉందని, దీంతో కుటుంబాలు తీవ్రంగా దెబ్బతింటాయని హెచ్చరించారు.క్రికెట్ బెట్టింగ్స్ చట్టరీత్యా నేరమని, ఇందులో పాల్గొనే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని స్పష్టం చేశారు. అలాగే బెట్టింగ్ నిర్వహించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.యువత ఈ మాయలో పడకుండా జాగ్రత్తపడాలని, తమ భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని ఎస్పీ సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచి, వారి రోజువారీ కార్యకలాపాలను గమనించాలని సూచించారు. మ్యాచ్‌ల సమయంలో పిల్లల్లో ఏవైనా అనుమానాస్పద మార్పులు గమనిస్తే వెంటనే చర్యలు




తీసుకోవాలని తెలిపారు.క్రికెట్ వంటి ఆటలను వినోదంగా మాత్రమే చూడాలని, వాటిని బెట్టింగ్‌ల కోసం ఉపయోగించకూడదని అన్నారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.క్రికెట్ బెట్టింగ్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారదాతల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## రైలు ఢీకొని గుర్తు తెలియని వృద్ధురాలు మృతి

**రంగారెడ్డి జిల్లా (స్కై న్యూస్) ఏప్రిల్ 3 :** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం చిలకమర్రి రైల్వే గేట్ సమీపంలో రైలు ఢీకొని గుర్తుతెలియని వృద్ధురాలు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిలకమర్రి రైల్వే గేట్ సమీపంలో ఉదయం సుమారు 5: 20 నిముషాల సమయంలో రైలు పట్టాలు దాటడంతో రైలు రాకను గమనించకపోవడంతో వెంకటాద్రి ఎక్స్ప్రెస్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి మృతి చెందిందని మృతురాలు గ్రీన్ రంగు చీర




గ్రీన్ జాకెట్ చేతికి రాయి ఉంగరాలు ఉన్నట్టు తెలిపారు షాద్ నగర్ స్టేషన్ మాస్టర్ అభిషేక్ కుమార్ ఫిర్యాదు మేరకు రైల్వే కానిస్టేబుల్ డి. మల్లేశ్వర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారని సమాచారం అందించారు మృతదేహాన్ని షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మృతి చెందిన వృద్ధ మహిళను గుర్తిస్తే షాద్ నగర్ రైల్వే పోలీసులను సెల్ నెంబర్ 9848090426 కు సంప్రదించాలని రైల్వే పోలీసులు కోరారు.

## ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఆంక్షలు అమలు పోలీస్ కమిషనర్ కీలక ఆదేశాలు



**రంగారెడ్డి జిల్లా (స్కై న్యూస్) ఏప్రిల్ 3 :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల సందర్భంగా ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు (ఐ పి ఎస్) కీలక ఆదేశాలు జారీ చేశారు భారతీయ నాగరిక్ సురక్ష చట్టం ( బి ఎన్ ఎస్ ఎస్) సెక్షన్ 163 ప్రకారం, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 04.04.2026 శనివారం ఉదయం 6:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు నిషేధాలు అమలులో ఉంటాయి ఎన్నికలు వాయిదా పడినట్లయితే, ఈ ఆంక్షలు ఏప్రిల్ 5న కూడా కొనసాగుతాయి ఐదుగురు (5) మందికి పైగా గుమికూడడం నిషేధం, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధం శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలు పూర్తిగా నిషేధం ఈ ఉత్తర్వులను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## షాద్ నగర్ లో మాజీమంత్రి హరీష్ రావుకు ఘన స్వాగతం

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో హరీష్ రావును కలుసుకున్న కార్యకర్తలు**



**రంగారెడ్డి జిల్లా (స్కై న్యూస్) ఏప్రిల్ 3 :** బిఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి హరీష్ రావు కు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఘన స్వాగతం లభించింది షాద్ నగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సీనియర్ నేత వై అంజయ్య యాదవ్ తదితర పార్టీ నేతల ఆధ్వర్యంలో హరీష్ రావుకు స్వాగతం పలికారు కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండలంలోని తిమ్మారెడ్డిపల్లి లో వెలసిన శ్రీ గురు లోకానందు సంత్ మహారాజ్ దేవస్థానం జాతర ఉత్సవాలకు బయలుదేరి వస్తున్న హరీష్ రావు షాద్ నగర్ చేరుకోగానే రోడ్డుపై అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో వందల నదిగా కార్యకర్తలు తరలివచ్చి స్వాగతం పలికారు నియోజకవర్గం లోని ఆయా మండలాలు గ్రామాల నుండి అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు హరీష్ రావు జిందాబాద్ అంజన్న జిందాబాద్ అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ సందర్భంగా హరీష్ రావు పై అభిమానులు పూల వర్షం కురిపించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య తో పాటు మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్ రాష్ట్ర సహకార సంఘం కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజవరప్రసాద్, మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు రాంబాబు నాయక్ మిట్టు నాయక్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్ మాజీ కౌన్సిలర్లు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం...



**జోగులాంబ గద్వాల, ఏప్రిల్ 3(స్కై న్యూస్):** దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహానుభావుడని బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా అన్నారు. శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 99 వ జయంతి కార్యక్రమాన్ని కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అణచివేతలకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. కొమురయ్య చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. ప్రజల హక్కులు, సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినవారమవుతామని తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉట్కూర్ అచల ఆశ్రమంలో గురు పూజ



**నారాయణ పేట, ఏప్రిల్ 2(స్కైన్యూస్ ):** ప్రతి పౌర్ణమి సందర్బంగా శ్రీ గురు చరణానంద దత్త ఎడ్ల దాసయోగి గారి ప్రియ శిషులు, భక్తులు నిర్వహించే పాదుక పూజ ఈ పౌర్ణమి తేదీ 02-04-2026 నాడు ఉట్కూర్ దగ్గర శ్రీలింగాపురంలోని శ్రీ దత్తాత్రిలింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలోని శ్రీ అచలగురు మందిరంలో శ్రీ గురు చరణానంద దత్త ఎడ్ల దాసయోగి పాదుక పూజ నిర్వహించడం జరిగింది. ఈసందర్బంగా ఉదయం 10.30 గంటలకు గురువుగారి దంపతుల సమాధి వద్ద లఘు పూజ చేసిన భక్తులు అనంతరం అచల గరు మందిరంలో గురు పూజ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ గురు దర్శనానంద విజయార్యులు ఆధ్వర్యంలో జరిగిన పూజ కార్యక్రమంలో భక్తులు, కుటుంబ సభ్యులు పాల్గొని గురువు గారి కృప పాత్రులు కాగలరని మనవి.

## శ్రీధర్ గౌడ్ గారి కుమారుని వివాహానికి హాజరైన గద్వాల ఎమ్మెల్యే



**జోగులాంబ గద్వాల, ఏప్రిల్ 3 (స్కై న్యూస్):** హైదరాబాద్ లోని శ్లోక కన్వెన్షన్ లొ గద్వాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పచ్చర్ల శ్రీధర్ గౌడ్ తనయుడు డా,, ఉమేష్ చంద్రన్ గౌడ్ డా,, శ్వేత వర్షిణి వివాహానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలొ మాజీ డీసీసీ పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, సత్యనారాయణ గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు

శనివారం 04 ఏప్రిల్ 2026

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం..



**నారాయణపేట ఏప్రిల్ 3 (స్కైన్యూస్)** నారాయణ పేట జిల్లా జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 99వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టరేట్ ఏవో శ్రీధర్ బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీపీ ఆర్ వో రషీద్ లతో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**ఈ సందర్భంగా ఏ వో శ్రీధర్ మాట్లాడుతూ...**

దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహానుభావుడని తెలిపారు. అణచివేతలకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. కొమురయ్య చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. బీసీ సంక్షేమ

**శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్ మాట్లాడుతూ..**

ప్రజల హక్కులు, సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినవారమవుతామని తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీ.సీ సంక్షేమ శాఖ వసతి గృహాల వార్డెన్లు రేణుక, మంజుల, జ్యోతి, అన్వేష్ ,ముస్తఫా, శివ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జీసస్ మహా త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే

**సంఘ కాపరి ఎస్ బి జోసెఫ్...**



**చిన్న చింతకుంట ఏప్రిల్ 3 (స్కై న్యూస్);**చిన్న చింతకుంట మండల పరిధిలోని ఉంద్యాల గ్రామ ఎం.బి హేర్మన్ చర్చి కౌన్సిల్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రమల దినాలను గూర్చి దేవాది దేవుని స్త్రీ పురుషులు మధుర స్తుతి గానములతో ప్రార్థనలతో దేవుని ప్రార్థించారు. అనంతరం సిలువపై పలికిన ఏడు మాటలు గురించి చిన్న చింతకుంట పొలా చైర్మన్, ఉంద్యాల ఎంబి హేర్మన్ చర్చి లోఎస్బి జోసెఫ్ ఫాదర్ మాట్లాడుతూ జీసెస్ మహా త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే అని తెలిపారు. దేవుని ఆరాధిస్తున్న ప్రతి ఒక్కరు ప్రేమ శాంతి సమాధానము తో ఆయన అడుగుజాడలో నడుచుకోవాలని సూచించారు. సంఘం ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ చైర్మన్ సారంగపాణి సంఘ కార్యదర్శి ఎం సురేష్ కుమార్ సంఘ కోశాధికారి బి ఆశీర్వాదం తో పాటు సంఘ పెద్దలు, సంఘ స్త్రీలు, సంఘ యవనస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## రైస్ మిల్ ప్రారంభం



**జోగులాంబ గద్వాల ఏప్రిల్ 3 ( స్కై న్యూస్):**నూతన రైస్ మిల్ ప్రారంభోత్సవానికి హాజరైనబాసు హనుమంతు నాయుడు. గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం బసల్ చెరువు గ్రామంలో జి.సుధాకర్ రెడ్డి మరియు బ్రహ్మేశ్వర రెడ్డి లినూతన శ్రీ లక్ష్మీ రైస్ మిల్ ప్రారంభోత్సవానికి హాజరై, వారు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని,వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్ నాయుడు, శ్రీరాములు,నూర్ పాషా,మద్దిలేటి,జాంపల్లి భరత్ సింహారెడ్డి,పూడూరు రఘు నాయుడు, సామెలు,నాగరాజు, శ్రీకాంత్, లక్ష్మణ, రాఘవేంద్ర, తిమ్మప్ప, రాముడు, మల్లికార్జున్,వెంకటేష్, నరసింహులు,మరియు తదితరులు పాల్గొన్నారు....

## రాంగ్ ట్రాక్ లో తమ్ముళ్లు..

**దారికి తెచ్చే పనిలో సీఎం**

**గుంటూరు, ఏప్రిల్ 3:**ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఎమ్మెల్యేలు, అధికారుల మధ్య సమన్వయం కుదరడం లేదన్న విమర్శలు పెరిగిపోతున్నాయి. తాము చెప్పిన పనులు జరగడం లేదని, అధికారుల నుండి సరైన గౌరవం దక్కడం లేదని అధికార పార్టీ ఎమ్మెల్యేలు బహిరంగంగానే అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. తాజాగా పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఏకంగా పది గంటల పాటు ధర్నాకు దిగడం, గదిలో బంధించుకుని నిరసన తెలపడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. తాము సిఫార్సు చేసిన వారికే పోస్టింగ్ ఇవ్వాలన్న పట్టుదల, అధికారులపై ఒత్తిడి తేవడం వంటి పరిణామాలు ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని పార్టీ అధిష్టానం భావిస్తోంది.ఎమ్మెల్యేల ప్రవర్తనపై తీవ్ర అసంతృప్తితో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఈ ఉద్రేకాలకు అడ్డుకట్ట వేసేందుకు సరికొత్త వ్యూహాన్ని తెరపైకి తెచ్చారు. ఎమ్మెల్యేలందరూ తమ భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలని, నిరంతరం ఒత్తిడికి గురవుతున్న వారు మెడిటేషన్ చేయాలని ఆయన సూచించారు. గతంలో కూడా చంద్రబాబు తన కేబినెట్ సహచరులకు, అధికారులకు ఈషా ఫౌండేషన్ వంటి ఆధ్యాత్మిక సంస్థల ద్వారా యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలను నిర్వహించిన అనుభవం ఉంది. ఇప్పుడు మళ్ళీ అదే పద్ధతిలో ఎమ్మెల్యేల మనసులను ప్రశాంతం చేయాలని, వారు ప్రజల మధ్య సంయమనంతో ఉండేలా చేయాలని బాబు భావిస్తున్నారు.చాలామంది ఎమ్మెల్యేలు తాము గెలిచిన నియోజకవర్గాలకు మేమే కింగులం అనే భావనలో ఉండటం వల్లే ఇలాంటి ఘర్షణలు తలెత్తుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అధికారులపై హుకుం జారీ చేయడం, వారి గౌరవానికి భంగం కలిగించడం ద్వారా పనులు జరగవని, అది కేవలం అరాచకానికి దారితీస్తుందని చంద్రబాబు హెచ్చరిస్తున్నారు. పెన్షన్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాల్లో కూడా ఆయన ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. అధికారం అంటే బాధ్యత అని, అది అహంకారానికి వేదిక కాకూడదని హితవు పలికారు. ధ్యానం ద్వారా ఎమ్మెల్యేలలో ఉన్న ఆ అహంకారాన్ని తొలగించి, వారిని సేవా మార్గంలోకి మళ్లించడమే బాబు లక్ష్యంగా కనిపిస్తోంది.చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, పోలీస్ స్టేషన్లు, ఎస్పీ కార్యాలయాల ముందు ధర్నాలు చేయడం వంటి చర్యలు గత ప్రభుత్వం చేసిన తప్పులను గుర్తు చేస్తున్నాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలి

**ముఖ్యమంత్రి సొంత జిల్లా నుండే యుద్ధం**

**నల్లమల్ల అడవిని గొర్రెల కాపరులకు అప్పగించాలి**





**అచ్చంపేట నాగర్ కర్నూల్ ఏప్రిల్ 3 (స్కై న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా,సొంత నియోజకవర్గం నుంచే యాదవుల తిరుగుబాటు యుద్ధం ప్రారంభమైందాన్ని యాదవ జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు.శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గం కేంద్రంలోని టీ ఎన్ జీవో భవనంలో యాదవ జేఏసీ చైతన్య సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనల్లమల్ల ప్రాంతం నుంచే యాదవుల యుద్ధం ప్రారంభమైందన్నారు.నల్లమల్ల అడివిని గొర్రెల మేత కోసం గొర్రెల కాపరులకు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రములో యాదవులపై దాడులు జరుగుతున్నాయన్నారు.రాష్ట్ర మంత్రివర్గంలో యాదవులకు చోటు కల్పించాలన్నారు.అలాగే నామినేటెడ్ పదవులల్లో యాదవులకు సముచిత స్థానం కల్పించాలన్నారు.5000 కోట్ల రూపాయలతో యాదవ కార్పొరేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు.కోకాపేట్ లో ఏర్పాటు చేస్తున్న యాదవ భవనాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో యాదవులకు ఇస్తానన్న హామీలను అమలు చేయకుండా రెండున్నర ఏళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ జేఏసీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మ్యకల శివశంకర్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కడారి కాశీం యాదవ్, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు నారమోని నరేష్ యాదవ్, స్టేట్ మీడియా కన్వీనర్ ప్రశాంత్ యాదవ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్,ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాశన్న యాదవ్,శీలం వెంకటేష్ యాదవ్,దుడ్డు సత్తయ్య యాదవ్, నియోజకవర్గం అధ్యక్షుడు బద్దుల అజయ్ యాదవ్,ఉపాధ్యక్షుడు మహేశ్ యాదవ్,ప్రధాన కార్యదర్శి సాయి యాదవ్ , నాగర్ కర్నూల్ జిల్లా మీడియా ఇంచార్జ్ మంత్రాల శ్రీనివాస్ యాదవ్,పలువురు యాదవ జేఏసీ నేతలు కుమార్ యాదవ్,లాలు యాదవ్,మహేష్ యాదవ్,సుధాకర్ యాదవ్,రామ కృష్ణ యాదవ్,లడ్డు యాదవ్,సలేశ్వరం యాదవ్,మల్లయ్య యాదవ్,శ్రీకాంత్ యాదవ్,యాదవ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ లో జోగులాంబ గద్వాల జిల్లా అద్భుత ప్రగతి

**21వ స్థానం నుంచి మూడవ స్థానానికి చేరువ....**



**జోగులాంబ గద్వాల, ఏప్రిల్ 3(స్కై న్యూస్):**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఇటీవలి కాలంలో స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్లడంతో జిల్లా ఎస్ఐఆర్ నివేదికలో విశేషమైన పురోగతిని సాధించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవస్థలో ఉన్న లోపాలను సమగ్రంగా గుర్తించి, వాటిని వేగంగా సరిదిద్దే దిశగా జిల్లా అధికార యంత్రాంగం తీసుకున్న నిర్ణయాల కారణంగా ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో జిల్లా 21వ స్థానం నుంచి మూడవ స్థానానికి చేరుకున్నట్లు చెప్పారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేస్తున్న సూపర్వైజర్లు, బూత్ లెవెల్ అధికారులపై పర్యవేక్షణ పెంచడంతో ఎస్ఐఆర్ 63 శాతం నుండి 74 శాతంకు పెరిగి భారీ మెరుగుదల నమోదు చేసిందన్నారు. ఫలితంగా జిల్లా 27.02.2026 నాటికి రాష్ట్రస్థాయిలో 21వ స్థానంలో ఉండగా, 31.03.2026 నాటికి 3వ స్థానానికి చేరుకుందన్నారు. ఇది తక్కువ సమయంలో సాధించిన విశేష విజయంగా కలెక్టర్ పేర్కొన్నారు.నిరంతర సమీక్షలు, సమయపాలనతో కూడిన కార్యాచరణ ఈ విజయానికి కీలకంగా నిలిచాయన్నారు. ప్రత్యేకంగా బూత్ స్థాయి అధికారులతో సమావేశాలు, మండల స్థాయి సమీక్షా సమావేశాలు నిర్వహించడంతో పాటు, రాజకీయ ప్రతినిధులు మరియు సంబంధిత వర్గాలను భాగస్వామ్యం చేయడం ద్వారా సమన్వయాన్ని పెంచి, పారదర్శకతతో ముందుకెళ్లామన్నారు.తన దిశా నిర్దేశంలో మొత్తం పరిపాలనా బృందం సమష్టిగా కృషి చేయడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ప్రస్తుత దృఢ నాయకత్వం, క్రమశిక్షణ, సమష్టి కృషి, సమన్వయం భవిష్యత్తులోనూ కొనసాగుతుందన్నారు.రాబోయే ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను దృష్టిలో ఉంచుకుని, ఇదే విధమైన కట్టుదిట్టమైన కార్యాచరణ కొనసాగించాలని, త్వరలోనే మన జిల్లా ఎస్ఐఆర్ నివేదికలో మొదటి స్థానానికి చేరుకునేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులకు, సిబ్బందికి పిలుపునిచ్చారు.

# కేరళ సీఎం ను విమర్శించే హక్కు సీఎంకు లేదు...

**మతిలేని విమర్శలు మానుకోకపోతే బుద్ధి చెబుతారు**

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాల నరసింహ**



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 3 (స్కైన్యూస్)** కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ ను విమర్శించే స్థాయి నిత్యం అబద్దాలతో రాజకీయ పబ్బం గడుపుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాల నరసింహ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఎక్కడ పూర్తిస్థాయిలో అమలు అయ్యాయో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని ప్రశ్నించారు. ప్రచారాల కోసం అసత్యాలను మాట్లాడడం మానుకోకపోతే కేరళ ప్రజలు ఆ పార్టీకి బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు కేరళ రాష్ట్రం ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సినిమా డైలాగులతో బిజెపికి ఓటు వేసినట్లు అని మాట్లాడడం మతిభ్రమించినట్లేనని కేరళ సీఎం పినరాయి విజయన్ ప్రధాని నరేంద్ర మోడీ ఒకటే అని వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. గతంలో ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నరేంద్ర మోడీ మా బడే బాయ్ అని మాట్లాడిన వ్యాఖ్యలు తెలంగాణ కేరళ రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదని అన్నారు యు డి ఎఫ్ ఇచ్చిన గ్యారెంటీలకు నేను హామీ అంటూ ప్రకటించడం పెద్ద జోక్ గా ఉందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఎక్కడ పోయిందని ఎకరాకు 15వేల రైతు భరోసా ఏమైంది అని రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేశారా అంటూ నిలదీశారు. ప్రతినెల మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు బ్యాంకులో జమ చేశారా నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేశారా అంటూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు తెలంగాణ రాష్ట్రంలో వామపక్ష పార్టీలు ఇచ్చిన గ్యారెంటీలకు పరిశీలించేందుకు సిద్ధంగా ఉందని ప్రభుత్వం సిద్ధమా అని సవాలు విసిరారు ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఆనంద్ జి జిల్లా కౌన్సిల్ సభ్యులు మారేడు శివశంకర్ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శివకృష్ణ పట్టణ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి నాయకులు శేఖర్ సత్యం హుస్సేన్ బాల పిరు విజయ్ తదితరులు పాల్గొన్నారు

## నారాయణపేట రూరల్ ఎస్సైగా ఎస్ సతీష్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**నారాయణపేట ఏప్రిల్ 3 (స్కై న్యూస్)** నారాయణపేట జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్‌హెచ్‌ఓ)గా ఎస్ సతీష్ రెడ్డి ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఆయన, బదిలీపై నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు.ఇప్పటివరకు రూరల్ ఎస్సైగా పనిచేసిన రాముడు నారాయణపేట జిల్లా వీఆర్‌కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నూతన ఎస్‌హెచ్‌ఓ ఎస్ సతీష్ రెడ్డి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ని జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని పూల మొక్క అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతన ఎస్‌హెచ్‌ఓకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మండల పరిధిలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, స్నేహపూర్వక పోలీసింగ్ ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందాలని సూచించారు. నేర నియంత్రణలో చురుకుగా వ్యవహరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్ సతీష్ రెడ్డి తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు.

## కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ




**చిన్న చింతకుంట ఏప్రిల్ 3 (స్కై న్యూస్);** చిన్న చింతకుంట మండల పరిధిలోని దమగ్నాపూర్ గ్రామం లో శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో పర్ది పూర్ గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ తెలుగు శివకుమార్ సమక్షంలో లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. కావలి నరసింహులు గత కొన్ని రోజుల కింద ప్రమాదవశాత్తు మరణించిన ఐదు లక్షల రైతు బీమా చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నీరడి నరసింహారెడ్డి మాజీ సింగల్ విండో చైర్మన్ ఉమామహేశ్వర్ రెడ్డి మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి చిన్నచింతకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుగు వెంకటేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆనందం కృష్ణారెడ్డి రాజిరెడ్డి ఆటో బాలరాజ్ మాయాస్ కాంత్ రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్స్ ప్రొడక్షన్ యాక్ట్ తీసుకొచ్చినందుకు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి ఘనంగా సన్మానం



**చిన్న చింతకుంట ఏప్రిల్ 3 (స్కై న్యూస్);** చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్ గ్రామంలో శుక్రవారం అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకొచ్చిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నివాసంలో కలిసి శాల్వలతో ఘనంగా సన్మానం చేసి ధన్యవాదాలు తెలియజేసిన మహబూబ్ నగర్ జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు, ఆత్మకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, తదితర అడ్వకేట్లు.

## చైర్మన్ ఫంక్షన్ హాల్ లో తడి పొడి చెత్త బుట్టలు....



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 3( స్కై న్యూస్)** జిల్లా కేంద్రంలోని మున్సిపల్ చైర్మన్ కు సంబంధించిన ఒక ఫంక్షన్ హాల్ లో తడి పొడి చెత్త లకు పోలి ఉన్న చెత్తబుట్టిలను ఏర్పాటు చేయడంపై సర్వత్ర గుసగుసలు వినిపించాయి. ఆ చెత్తబుట్టలు మున్సిపాలిటీకి సంబంధించినగా లేదా అదే కలర్ లో పోలి ఉన్న వాటిని ఇక్కడ ఏర్పాటు చేశారా అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేశారు

# నిత్యస్మరణీయుడు ఛత్రపతి శివాజీ


ధర్మ ప్రతిష్టాపనే లక్ష్యంగా, కర్తవ్య పరాయణత్వమే ధ్యేయంగా జీవించి ధన్యుడైన వారిలో నిత్యస్మరణీయుడు ఛత్రపతి శివాజీ. అందుకే శివాజీ 'స్వరూపాన్నే ధ్యానించండి, ఆయన ప్రతాపాన్నే అనుష్ఠించండి' అని సమర్థ రామదాసు వంటి మహనీ యులు మన జాతికి ప్రబోధించారు. హిందూ ధ్వజాన్ని మళ్ళీ ఉత్తుంగ శిఖరాలపై ఎగురవేసి, హిందూత్వం లో అమృతాన్ని నింపి ప్రాణప్రతిష్ఠ చేసిన మహనీయుడు శివాజీ. స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మధ్య యుగంలో హిందూ మతధర్మాన్ని పరిరక్షించిన మహోన్నత వీరుడు శివాజీ. మహారాష్ట్ర ప్రాంతంలో యాదవులు స్థాపించిన హిందూ సామ్రాజ్యం 1307 మార్చి 24తో ఢిల్లీ సుల్తాను ఖిల్జీ ద్వారా నాశనం కాగా, ఆ తర్వాత 350 ఏళ్ల వరకూ మరో హిందూ సామ్రాజ్యమే లేకుండా పోయింది. 1630, ఫిబ్రవరి 19వ తేదీన భావి హైందవ సామ్రాజ్య నిర్మాతయైన శివాజీ జన్మించాడు. దేశభక్తిని ఉగ్గుపాలతోనే రంగరించుకున్న శివాజీ తన తల్లి జిజియాబాయి పెంపకంలో అనేక విషయాలు నేర్చుకున్నాడు. 'రామ రామరాజ్యం వంటి హైందవ సామ్రాజ్యం నిర్మాణం చేయాలనే కోరిక' శివాజీలో బాల్యంలోనే స్థిర పడింది. తల్లి సంరక్షణ, దాదాజీ ఖాండ్‌దేవ్ శిక్షణతో శివాజీ వీరుడిగా అవతరించారు. భారత రామాయ ణాల విశిష్టత, హిందూ మతం గొప్పదనం తల్లిద్వారా నేర్చుకున్నాడు. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం కూడా ఆమె ద్వారా పెంపొందించుకున్నాడు. తండ్రి పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనతి కాలంలో యుద్ధ తంత్రంలో నిష్ణాతు డయ్యాడు. సకల విద్యా పారంగతుడైన శివాజీ, మరాఠా సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా వ్యూహారచన చేశాడు. శివాజీ జాగీరులో రాంఝా గ్రామ పటేలు ఒక స్త్రీని బలత్కారం చేయగా, శివాజీ 1645 జనవరి 28న పటేలును బంధించి, కాళ్ళు చేతులు నరికించి శిక్షించాడు. అలా క్రమంగా ప్రజల అభిమాన పాత్రుడైనాడు. అప్పట్లో కాశ్మీరం నుండి కావేరీ వరకు మధ్యనున్న చాందా, గోండువనం వదిలి మిగిలిన దేశమంతా తురుష్కుల అధీనంలో ఉండేది. దేవగిరి, విజయనగరం రాజ్యాలు అస్తమించాక, శివాజీ తన మిత్రులందరితో భవిష్యత్ సామ్రాజ్య నిర్మాణం కోసం దేవాలయం, కొండగుహ, కీకారణ్యం ఇసుకతిన్నెలు వంటి అనేక ప్రాంతాల్లో చర్చోపచర్చలు జరిపేవాడు. మొదట బీజాపూర్ సుల్తాన్ చే నిర్లక్ష్యం కాబడిన 'కాన' లోయలోని 'తోరణ' దుర్గాన్ని జయించి, హిందూ సామ్రాజ్య నిర్మాణానికి తోరణం కట్టాడు. తోరణ దుర్గానికి ఎదురుగా ఉన్న 'మురుంబదేవ' గిరిపై కొత్త కోటను నిర్మించి, "రాజ్ గఢ్" అని పేరు పెట్టాడు. తర్వాత 'కువారి' కోటను వశం చేసుకున్నాడు. ఇవన్నీ పదహారేళ్ళ ముక్కుపచ్చలారని ప్రాయంలో శివాజీ చేసిన గొప్ప పనులు. తర్వాత కొండణా కోటను తన స్వరాజ్యంలో కలుపు కున్నాడు. శివరళ, సుభాను మంగళి దుర్గాలను వశపరు కున్నాడు. 1648 జూలై 25న వజీరు ముస్తాపా, బాజీ ఘోర్పడేలు సైన్యంతో శివాజీ తండ్రి అయిన శహాజీని బంధించారు. శత్రువును శరణు వేడడమా? తండ్రి ప్రాణమా? స్వరాజ్యమా? అనే శివాజీ ప్రశ్నలకు... తల్లి జిజియా బాయి- తన మాంగల్యం కన్నా దేశభక్తి గొప్పదని చెప్పింది. పురంధర కోటలో ఉన్న శివాజీ సైన్యానికి, ఫతేఖాన్ సైన్యానికి భీకర యుద్ధం జరగగా శివాజీకే విజయం దక్కింది. 1648 ఆగస్టు 8న ఫతేఖాన్ ఓటమి పాలయ్యాడు. పురంధర దుర్గంలో ఫతేఖాన్, బెంగుళూరులో ఫరాదఖాన్ ఓటముల



పాలు కాగా, బీజాపూర్ లో శివాజీ తండ్రి శహాజీ 1649 మే 16న బంధ విముక్తు డైనాడు. 1654 మే 23న బీజాపూర్ సుల్తాన్ మహరాజ్ పంత్ మరణించగా, ఆయన నలుగురు కుమారుల తగవుల కారణంగా శివాజీ వారిని బంధించి, ఉచిత పదవులు కట్టబెట్టి నేతాజీ పాల్కర్ అనే సర్దార్ ను అధికారిగా నియమించాడు. కృష్ణానదీ సమీపంలో టావళి అధిపతి దౌలత్ రావు మృతి చెందగా, ఆయనకు సంతానం లేకపోగా దత్తపుత్రుడైన యశ్వంతరావుకు పదవినిచ్చాడు. తన అధికారానికి ఇష్టపడని కారణాన 1656లో యుద్ధంలో యశ్వంతరావును ఓడించి శివాజీ స్వరాజ్యంలో కలుపుకు న్నాడు. దీనిలో అంతర్భాగ కొండ ప్రాంతమైన 'రాయరి' కోటనే కొన్నే ళ్ళకు శివాజీ రాజధానిగా రాయగఢ్ దుర్గం ఏర్పడింది. 1956 నవంబర్ 2న బీజాపూర్ సుల్తాన్ ఆదిల్షా చనిపోగా, మొగలు సామ్రాజ్య దక్షిణ సుబేదారైన ఔరంగజేబు అనుమతిని పొంది, 1957 ఏప్రిల్ 23న స్వరాజ్యంలో కలుపు కున్నాడు. శివాజీ బీజాపూర్ ప్రాంతం నుండి కోంద్వానా కొం కణ, దండరాజపురి, భీవండి కళ్యాణి, మాహు తదితర కోటల ను పోర్చుగీసు వారి నుండి చోళ ప్రాంతాన్ని జయించాడు. కటావ్, మయణి, అష్టి, ఖరాహడ్, సుపే, కొల్హాపూర్, పనాళీ గడ్, యెగావ్ తదితర కోటలను జయించాడు. ఔరంగజేబు సలహాదారులైన కారతలబ్ ఖాన్, నామదర్ ఖాన్, ఇనాయత్ ఖాన్, షహిస్త ఖాన్, భావసింహ, జస్వంత సింహ తదితరుల ను ఓడించాడు. అహ్మద్ నగర్ , సూరత్, జున్నర్ నగ రాలను లూటీ చేశాడు. అలా సాగిన శివాజీ తన జైత్రయాత్ర ఫలితంగా 1674 జూన్ 6న సింహాసనాన్ని అధిష్టించాడు. ఆంగ్లేయుల రాయబారి హెన్రీ ఆక్సెం డర్ శివాజీ మహారాజుకు ప్రణమిల్లి భారీగా కానుకలు సమర్పించాడు. తన రాజ్యానికి అష్టప్రధానుల పారశీక నామాలను మార్చి సంస్కృత పేర్లను శివాజీ పెట్టాడు. ప్రభుత్వ పాలన సంస్కృతంలోనే సాగాలని రాజ్య వ్యవహార కోశం తయారు చేయించాడు. యుద్ధ తంత్రాలలో మాత్రమే కాకుండా పరి పాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్ర గణ్యుడు. మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్ఠమైన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేశాడు. ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు కాకుం డా ప్రజాక్షేమం కోసమే పాటుపడ్డాడు. సుదీర్ఘంగా యుద్ధాలు చేసినా ఎన్నడూ పవిత్ర స్థలాలను ధ్వంసం చేయలేదు. ఓడిపో యిన శత్రురాజ్యంలో నిస్సహాయులు, మహిళలు, పసివారికి సహాయం చేశాడు. తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను స మానంగా గౌరవించాడు. కేవలం ఆలయాలే కాదు, మసీదు లను సైతం కట్టించాడు. శివాజీ సైన్యంలో మూడు వంతులు ముస్లిములే. వారిని కూడా ఉన్నత పదవుల్లో నియమించాడు. ముప్ఫై సంవత్సరాలు శివాజీ, ఆయన అనుచరులు చూపిన పరాక్రమాలు, కర్తృత్వ శక్తి, త్యాగశీలత, ధ్యేయ నిష్ఠ హిందువులలో నూతనోత్తేజం నింపాయి. యాభై ఏళ్ళ సామ్రాజ్య నిర్మాణ కృషి ఫలితంగా దేహం పూర్తిగా అలసిపోగా ఆరోగ్యం క్షీణించడంతో, 1680 ఏప్రిల్ 3న శివాజీ తుది శ్వాస విడిచాడు. భారతీయుల ఆదర్శ పురుషునిగా నిలిచాడు.

# అసమాన యోధుడు జనరల్ మానెక్‌షా

ఆయన యుద్ధ వీరుడు. సాహస సైనికుడు. సమర్థ నాయకుడు. అయిదు యుద్ధాలలో పాల్గొని, తుపాకీ గుళ్ళు శరీరంలో దిగినా, విశ్రమించని పోరాట యోధుడు. పాకిస్తాన్ యుద్ధ విజయ సారథి. ఆయనే ధైర్య సాహసాలకు మారు పేరుగా నిలిచిన భారత సైనికుడు, జాతీయ హీరో ఫీల్డ్ మార్షల్ మానెక్‌షా. అయన పూర్తి పేరు శాం హోర్ముస్‌జీ ఫ్రేంజీ జెమ్‌షెడ్జీ మానెక్ షా (ఏప్రిల్ 3, 1914 ? జూన్ 27, 2008). 1971లో పాకిస్తాన్తో యుద్ధంలో భారత్‌కు అతిపెద్ద సైనిక విజయాన్ని సాధించి పెట్టిన ఆయన బంగ్లాదేశ్ ఆవిర్భావానికి అద్యుడయ్యారు. 1914 ఏప్రిల్ 3వ తేదీన అమృతసర్ లోని పార్శీ దంపతులకు మానెక్‌షా జన్మించారు. ఆయన తల్లిదండ్రులు గుజరాత్ రాష్ట్రంలోని వల్సాద్ అనే చిన్న పట్టణం నుంచి అమృతసర్, పంజాబ్ రాష్ట్రంకు వలస వెళ్ళారు. అమృతసర్, నైనిటాల్‌లలో పాఠశాల విద్య పూర్త య్యాక డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో క్యాడెట్‌గా తొలి బ్యాచ్‌లో మానెక్ షా చేరారు. 1934లో ఆయన సైన్యంలో రెండో లెఫ్టినెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. జూన్ 7, 1969 న జనరల్ కుమార మంగళం నుండి 8వ సైనిక దళాల ప్రదానాదికారిగా బాధ్యతలు స్వీకరించి 15, జనవరి 1973 న పదవీ విరమణ చేసారు. బ్రిటిష్ పాలనా కాలం మొదలుకొని నాలుగు దశాబ్దాల పాటు సైన్యంలో సేవలు అందజేసిన శాం మానెక్‌షా- రెండవ ప్రపంచ యుద్ధంలోను, భారత స్వాతంత్ర్యానంతరం చైనా, పాకిస్థాన్‌లతో జరిగిన మూడు యుద్ధాల సందర్భంగాను ప్రదర్శించిన వ్యూహ చతురత, బుద్ధి కుశలత అమోఘమైనవి. రెండో ప్రపంచ యుద్ధం జరుగు తున్నప్పుడు జపాన్ ఆక్రమిత దళాలను తిప్పి కొట్టేందుకు ఉద్దేశించిన సైనిక విభాగం అధిపతిగా బర్మాలో ఆయన ప్రాణాలొడ్డి పోరాడారు. కడుపులోకి ఏడు గుళ్లు దూసుకుపోయి తీవ్రంగా గాయపడ్డారు. అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించిన సైనికులకు ఇచ్చే అత్యున్నత పతకం 'మిలిటరీ క్రాస్'ను మృతులకు ప్రకటించ రాదన్నది నియమం. మానెక్‌షా బతికి బట్టకట్టక పోవచ్చునని భావించిన నాటి మేజర్ జనరల్ డి.టి.కోవన్, తన 'మిలిటరీ క్రాస్ రిబ్బన్'ను తక్షణం మానెక్‌షాకు ప్రదానం చేశారు. అదృష్టవశాత్తు మృత్యుముఖం లోంచి బయట పడిన మానెక్‌షా, మరోసారి బర్మాలో జపాన్ సైనికులను ఢీకొన్నారు. మళ్ళీ గాయ పడినప్పటికీ వెన్ను చూపలేదు. జపాన్ సైనికులు లొంగిపోయాక, 10 వేల మందికిపైగా యుద్ధ ఖైదీలకు పునరావాసం కల్పించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. 1947లో దేశవిభజన,



1947-48లో జమ్ము కాశ్మీర్‌లో సైనిక చర్యల సందర్భంగా ఆయన తన పోరాటపటిమను మరోమారు లోకానికి చాటి చెప్పారు. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధం ఆయన వ్యూహ నైపుణ్యానికి, దీక్షాదక్షతలకు అద్దం పట్టింది. ఆ యుద్ధంలో పాక్ చిత్తుగా ఓడిపోవడమే కాదు, 45,000 మంది పాక్ సైనికులు, మరో 45,000 మంది పౌరులు యుద్ధ ఖైదీలుగా పట్టుబడ్డారు. తరువాత బంగ్లా ఆవిర్భావానికి దోహద పడిన సిమ్లా అంగీకారం కుదర్చడంలోనూ ఆయనది కీలక భూమికే. ఆయన సమర్థ సారథ్యం దేశసైనిక దళాల్లో సరికొత్త విశ్వాసాన్ని, ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపింది. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం 1973 జనవరిలో మొట్టమొదటి ఫీల్డ్‌మార్షల్‌గా పదోన్నతి కల్పించి, ఆయనను సముచిత రీతిలో గౌరవించింది. 1971 ఆరంభంలో తూర్పు పాకిస్థాన్ నుంచి పెద్దయెత్తున శరణార్థులు భారత్‌లోకి వస్తున్న సమస్యపై ఆ ఏడాది ఏప్రిల్ 27న జరిగిన క్యాబినెట్ సమావేశానికి త్రివిధ దళాధిపతుల కమిటీ అధ్యక్షుడిగా ఉన్న మానెక్‌షానూ ఆహ్వానించారు. ఈ సమస్యని పరిష్కరించడానికి తక్షణం సైనికులని పంపాలన్న ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నిర్ణయాన్ని వాతావరణం అనుకూలంగా లేదన్న కారణముతో ఒప్పుకోకుండా, వెంటనే యుద్ధానికి దిగక తప్పదంటే మానసిక లేదా శారీరక అనారోగ్య కారణాలపై రాజీనామా చేయడానికీ తాను సిద్ధమే అనడం ద్వారా తన నాయకత్వ లక్షణాలని చాటిన ఈయన, తన సమర్థ వాదనతో క్యాబినెట్‌ను ఒప్పించి 1971 డిసెంబరులో, అన్ని విధాలా సానుకూల పరిస్థితుల్ని చూసుకొని పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధాన్ని ప్రారంభించి, అద్భుత విజయం సాధించి చూపి తన నిర్ణయం ఎంత సరియినదో నిరూపించి వ్యూహ కర్తగా ఆయన చతురతను చాటిచెప్పిన వైనం అద్వితీయం. మీ యుద్ధ విమానాలు నాశనం చేశాం, మిమ్మల్నందరిని మా సైనికులు చుట్టూ ముట్టి వున్నారు. లొంగిపోక పోతే నిర్ధాక్ష్యంగా చంపేస్తాం అంటూ పాకిస్తాను సైనికులని కఠినంగా హెచ్చరించి శత్రువులని లొంగదీసుకున్న గొప్ప తనం ఆయనకే సొంతం. శాం మానెక్‌షా గొప్ప వక్త కూడా. ముక్కు సూటిగా నిర్మొహమాటంగా మాట్లాడే వ్యక్తి. భారత సమాజాన్ని నాయకత్వ కొరతే పట్టి పీడిస్తోందంటూ ఒక సందర్భంలో ధైర్యంగా దాపరికం లేకుండా చెప్పారు. అన్ని రంగాల్లో నాయకత్వ కొరతే దేశంలోని అస్తవ్యస్త పరిస్థితులకు కారణమని స్పష్టం చేశారు. వృత్తిపరమైన సామర్థ్యం, విజ్ఞానం, నిజాయతీ, నిష్పాక్షికత, ధైర్యం, విశ్వసనీయత, ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిబద్ధత - ఇవీ నాయకుడికి ఉండాల్సిన లక్షణాలని వివరించి, లక్షలమంది సైనికులకు, సైనికులుగా చేరాలనుకున్న వారికే కాకుండా సామాన్యులకి కూడా స్ఫూర్తిగా నిలిచారు. భారత్‌కు ఎన్నో విజయాలను అందించిన యుద్ధ సేనాని మానెక్ షా జూన్ 26, 2008 గురువారం అర్ధరాత్రి 94ఏళ్ల వయసులో మృతి చెందారు.

## క్యాన్సర్‌పై అవగాహనే
# ప్రాణానికి రక్షణ...
### ముందస్తు గుర్తింపు -- ఆధునిక చికిత్సలపై దృష్టి




**హైదరాబాద్, ఏప్రిల్3 (స్కైన్యూస్) :**క్యాన్సర్ అనేది అనేక రకాల అసాధారణ కణాల పెరుగుదల వల్ల కలిగే క్లిష్టమైన వ్యాధి. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా కోట్ల సంఖ్యలో కొత్త కేసులు నమోదవుతున్నాయి. రొమ్ము, ఊపిరితిత్తులు, పెద్దప్రేగు, ప్రోస్టేట్, గర్భాశయ క్యాన్సర్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి.క్యాన్సర్‌పై అవగాహన పెంపు, ముందస్తు నిర్ధారణ ప్రాముఖ్యతను వివరించేందుకు యశోద హాస్పిటల్స్ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ముందస్తు గుర్తింపు, సమయానికి చికిత్సతో క్యాన్సర్‌ను నియంత్రించవచ్చని వైద్య నిపుణులు తెలిపారు.డయాగ్నోస్టిక్ ఇమేజింగ్, జెనెటిక్ టెస్టింగ్, రోబోటిక్ సర్జరీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ వంటి ఆధునిక విధానాలతో చికిత్స మరింత సమర్థవంతంగా మారిందని పేర్కొన్నారు.యశోద హాస్పిటల్స్ క్లినికల్ డైరెక్టర్ డా. సచిన్ మర్దా మాట్లాడుతూ, అవగాహన, క్రమబద్ధమైన స్క్రీనింగ్, సమయానికి చికిత్సతో క్యాన్సర్‌ను అధిగమించవచ్చని తెలిపారు. అలాగే, అవసరమైతే తమను సంప్రదించేందుకు 91549 95462 నంబర్‌లో అపాయింట్‌మెంట్ పొందవచ్చని సూచించారు.పొగాకు వినియోగం, అనారోగ్యకర జీవనశైలి, వ్యాయామం లేకపోవడం వంటి అంశాలు క్యాన్సర్‌కు ప్రధాన కారణాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బరువు తగ్గడం, అలసట, గడ్డలు, రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు

# హైదరాబాద్ కు మరో డాల్బీ థియేటర్

**హైదరాబాద్, ఏప్రిల్ 3:**రెండు వారాల కిందట హైదరాబాద్‌లో ప్రారంభమైన అల్లు సినిమాస్ డాల్బీ థియేటర్ ఇప్పుడు నగరానికే ఓ స్పెషల్ అట్రాక్షన్. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఫ్యామిలీ పేరుతో దేశంలోనే అతిపెద్ద డాల్బీ స్క్రీన్‌ను హైదరాబాద్‌కు తీసుకొచ్చింది. ఇప్పుడు సూపర్ స్టార్ మహేష్ బాబు కూడా హైదరాబాద్‌కు మరో డాల్బీ థియేటర్‌ను తీసుకురాబోతున్నారు. మహేష్‌కు థియేటర్లు కొత్తకాదు.. ఆయన చాలా ఏళ్లుగా ఈ బిజినెస్‌లోనే ఉన్నారు. ఇప్పుడు మహేష్ కూడా హైదరాబాద్‌కు డాల్బీ తెస్తున్నారు.సూపర్ స్టార్ మహేష్‌బాబు చాలా ఏళ్ల కిందటి నుంచి వివిధ రకాల బిజినెస్‌లలో ఉన్నారు. అందులో ముఖ్యమైంది మూవీస్. ప్రముఖ ఎగ్జిబిటర్, డిస్ట్రిబ్యూటర్ ఆసియన్ సునీల్ భాగస్వామ్యంతో మహేశ్‌బాబు ఎఎంబీ సినిమాస్‌ను ప్రారంభించారు. ఈ బ్యానర్ కింద వివిధ నగరాల్లో మల్టీప్లెక్స్‌లు ఉన్నాయి. అల్లు సినిమాస్ ఈ మధ్యన హైదరాబాద్‌లో డాల్బీ థియేటర్‌ను ప్రారంభించింది కానీ..అసలు సౌత్ ఇండియాలో మొట్టమొదటి డాల్బీ థియేటర్‌ను ఇంట్రడ్యూస్ చేసింది మహేష్ బాబే. ఈ జనవరి 16న బెంగళూరులోని లో సౌత్ ఇండియాలోనే మొట్టమొదటి డాల్బీ థియేటర్‌ను మహేష్ ప్రారంభించారు. 9 స్క్రీన్‌లు ఉన్న ఆ మల్టీప్లెక్స్‌లో 588 సీట్లు ఉన్న పెద్ద థియేటర్‌ను డాల్బీగా మార్చారు. ఇప్పుడు అదే క్రమంలో హైదరాబాద్‌కు ఆయన డాల్బీ థియేటర్‌ను తెస్తున్నారు.హైదరాబాద్ సినిమా కూడలి అయిన ఆర్టీసీ క్రాస్ రోడ్స్ ని సుదర్శన్ థియేటర్‌ను మహేష్‌బాబు భాగస్వామ్యంలో ఆసియన్ సంస్థ ఏఎంబీ క్లాసిక్ పేరుతో మల్టీప్లెక్స్‌గా మారుస్తోంది. పాత థియేటర్ స్థానంలో మొత్తం 7 స్క్రీన్ల మల్టీప్లెక్స్ అక్కడ వస్తోంది. ఇప్పుడు అందులో ఓ ఆడిటోరియంను డాల్బీ థియేటర్‌గా మారుస్తున్నారు. 4ఖ లేజర్ ప్రొజెక్షన్‌తో డాల్బీ విజన్ స్క్రీన్ అందుబాటులోకి వస్తోంది. ఇప్పటికే కోకాపేటలో దేశంలోనే అతిపెద్ద డాల్బీ స్క్రీన్ అందుబాటులోకి వచ్చింది. ఇది వెస్ట్ హైదరాబాద్‌లో ఉంటే.. మహేష్ డాల్బీ థియేటర్ హైదరాబాద్ నడిబొడ్డున రానుంది. పైగా క్రాస్‌రోడ్ అంటే సినిమా జంక్షన్. సో నగరవాసులకు అందుబాటులోకి స్క్రీన్ వస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి క్లాసిక్ డాల్బీ రెడీ కానుంది. మహేష్‌బాబు సినిమానే కాదు... హైదరాబాద్‌లో అతి తొందరలోనే మరో డాల్బీ సినిమా అంద్నటులోకి వస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ జీడిమెట్ల రంగా థియేటర్‌ను తీసుకుని దానిని పూర్తిగా ఆధునీకరిస్తోంది. ఈ థియటర్‌కూడా డాల్బీ విజన్ స్క్రీన్‌తో సిద్ధమవుతున్నట్లు సమాచారం. అది ఈ ఏడాది జూన్ నాటికే రెడీ అవుతుందంట.. అయితే ఇక హైదారబాద్ వాసులకు పండుగే. ఈ ఏడాది చివరినాటికి మొత్తం మూడు డాల్బీ థియేటర్లు హైదరాబాద్‌లో అందుబాటులో ఉంటాయి. అలాగే నగరంలోని పెద్ద స్క్రీన్, థియేటర్ అయిన ప్రసాద్స్ కూడా ఆధునీకరించారు. లేటెస్ట్.. ప్రొజెక్షన్ అందుబాటులోకి తెచ్చారు. ఇక హైదరాబాద్‌కు ఉన్న లోటు స్క్రీన్. ఒకప్పుడు ప్రసాద్స్‌లో ఉన్న ఐ మ్యాకస్ సేవలు నిలిచిపోవడంతో ఆ లోటు అలాగే మిగిలిపోయింది. ఇప్పుడు మన సినిమాలు భారీ విజువల్ ఎఫెక్ట్స్‌తో వస్తున్నాయి. భారీ స్క్రీన్‌లపై వాటిని అనుభూతి చెందితే ఆ థ్రిల్లే వేరు. వారణాసి, రామయణ్ లాంటి ఇండియన్‌మూవీస్‌ను ఇప్పుడు ఐమాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరించారు. మరికొన్ని భారీ సినిమాలు కూడా వస్తాయి. అయితే హైదరాబాద్‌లో స్క్రీన్ కూడా మహేష్‌బాబునే తీసుకొచ్చే అవకాశం ఉంది. ఆసియన్ భాగస్వామ్యంతో హకీంపేట్ వద్ద భారీ థియేటర్‌ను నిర్మిస్తున్నారు. ఇందులో ఓ స్క్రీన్ ఐమాక్స్ అవుతుందనే ప్రచారం జరుగుతోంది కానీ.. దానిని వాళ్లు అధికారికంగా ధృవీకరించలేదు.

# పేర్ని నానిపై కేసు నమోదు

మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత పేర్ని నానిపై కేసు నమోదైంది. పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతో పాటు వారిని బెదిరించారని, ఓ అధికారిని బాడీ షేమింగ్ చేస్తూ దూషించారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో చిలకలపూడి పోలీస్ స్టేషన్లో ఈ కేసు నమోదు చేశారు.గురువారం మచిలీపట్నంలోని కొబ్బరితోట ప్రాంతంలో మున్సిపల్ అధికారులు చేపట్టిన అక్రమ నిర్మాణాల కూల్చివేత ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఘటనపై స్పందించిన పేర్ని నాని, అక్కడ బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చిలకలపూడి సీఐ పరమేశ్వరరావును ఉద్దేశించి బాడీ షేమింగ్ వ్యాఖ్యలు చేస్తూ అవమానించారని ఆరోపణలు వెల్లువెత్తాయి.పోలీసుల పట్ల పేర్ని నాని వ్యవహరించిన తీరుపై కృష్ణా జిల్లా పోలీస్ అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విధి నిర్వహణలో ఉన్న అధికారులను బెదిరించడం, వ్యక్తిగతంగా దూషించడం సరికాదని పేర్కొంటూ చిలకలపూడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. తమ ప్రభుత్వం వచ్చాక ఎవ్వరినీ వదిలిపెట్టమని, అంతు చూస్తామని నాని హెచ్చరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు పేర్ని నానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అమరావతిలో లెక్క తప్పిన వైసీపీ



**విజయవాడ, ఏప్రిల్ 2:**ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుపై వారం రోజులుగా చర్చలు జరుగుతున్నాయి. దీనిపై కూటమి పార్టీలు చాలా దూకుడుగా రాజకీయంగా ఎత్తులు వేస్తూ గేమ్‌లో పైచేయి సాధించాయి. కానీ ఈ విషయంలో వైసీపీ మాత్రం మరోసారి సెల్ఫ్‌గోల్స్‌తో మరోసారి అబాసుపాలైంది. అమరావతి అనే ఎమోషన్‌ను క్యారీ చేయడంలో కూటమి పార్టీలు ముఖ్యంగా టీడీపీ విజయవంతం అయిందని చెప్పవచ్చు. ఈ విషయంలో విధానం అంటూ లేకుండా వైసీపీ తీవ్రంగా విమర్శలు పాలైంది. ఈ బిల్లు పార్లమెంట్‌లో చర్చకు వచ్చే సందర్భంలో కూడా తన వాదనను బలంగా చెప్పలేకపోయింది. అన్ని పార్టీలు ముక్తకంఠంతో అమరావతికి జై కొడితే ఒక్క వైసీపీ మాత్రమే తన స్టాండ్ ఏంటో చెప్పలేక చతికిలపడింది. అమరావతి చట్టబద్ధత బిల్లుపై రాజ్యసభలో చర్చ జరుగుతున్న టైంలో శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేదీ మాట్లాడుతూ, టీడీపీ లీడర్లంతా గ్యాలరీల్లో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి నారా లోకేష్‌తోపాటు లోక్‌సభ ఎంపీలంతా కూడా అక్కడ కూర్చొని చర్చ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఇది చూడటానికి సాధారణ విషయమే కావచ్చు కానీ, ప్రియాంక చతుర్వేదీ మాట్లాడుతూ అమరావతిపై వారికి ఉన్న ఎమోషన్ ఎలాంటిదో అంటూ కితాబు ఇచ్చారు. దీని అక్కడ ఉన్న వారంతా చప్పట్లు కొడుతూ స్వాగతించారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాత అందరూ లేచి సభకు నమస్కరించారు. హర్షధ్వానాలు చేశారు. అక్కడి వారంతా జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. ఈ మొత్తం ఎపిసోడ్‌లో అమరావతి అనే ఎమోషన్‌ను పార్లమెంట్‌లో క్యారీ చేయడంలో కూటమి పార్టీలు, ముఖ్యంగా టీడీపీ విజయవంతం అయ్యింది. అందుకే అన్ని పార్టీలు బిల్లుకు మద్దతు ఇచ్చారు. ఎన్డీఏ, ఇండి కూటమి పార్టీలు అన్నీ జై అమరావతి అని నినదించాయి. ఇంతటి కీలకమైన ఘట్టంలో వైసీపీ పాత్ర లేకుండా పోయింది. దీనికి ఆ పార్టీ కన్ఫ్యూజన్ స్టాండే కారణం. సందర్భానుసారం స్టాండ్ మారుస్తూ అటు పార్టీ క్యాడర్‌ను, ఇటు ప్రజలను డైలమాలో పడేసింది. అసలు అమరావతిని వ్యతిరేకిస్తున్నారో చెప్పలేదు. సమర్థిన్నారో చెప్పడం లేదు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఎత్తున్న మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నామనే విషయంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. ఇప్పుడు కొత్తగా మావిగన్ అంటూ సరికొత్త పల్లవి అందుకుంది. రోజుల వ్యవధిలోనే రకరకాల రంగులు మార్చి అటు సభల్లో ఇటు ప్రజల్లో చులకనైంది. తెలంగాణ ఏర్పాటుకు టీడీపీ వ్యతిరేకమా అనుకూలమా అంటే పార్టీ అధిష్ఠానం నాడు ఠక్కున సమాధానం చెప్పలేని పరిస్థితి. 2009లో తెలంగాణకు జై కొట్టిన తర్వాత మళ్లీ ప్లేట్ మార్చింది. ఇక్కడ ఆంధ్రప్రాంతంలో జై సమైక్యాంధ్ర నినాదం, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కోవాలని కోరడం, చంద్రబాబు రెండు కళ్ల సిద్ధాంతం ఇలా భిన్నమైన స్టాండ్‌తో జనాలను కన్ఫ్యూజ్ చేసింది. అదే తర్వాత తెలంగాణ పార్టీ తుడిచిపెట్టుకుపోవడానికి ఒక కారణం అయ్యింది. అయితే చివరకు క్లైమాక్స్‌లో మాత్రం తెలంగాణకు అనుకూలంగా లెటర్ ఇచ్చి తెలంగాణకు జై కొట్టినా ప్రయోజనం లేకపోయింది. ఆ పార్టీపై ప్రజలకు అనుమానం అలానే ఉండిపోయింది. ఇప్పుడు వైసీపీ అదే స్థితిలో ఉంది. 2019కు ముందు అమరావతికి జగన్‌తోపాటు పార్టీ నేతలంతా జై కొట్టారు. అధికారంలోకి వస్తే టీడీపీ చేసిన దానికంటే ఎక్కువ చేస్తామనీ హామీలు ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ప్లేట్ ఫిరాయించింది. మూడు రాజధానులు అంటూ సరికొత్త మ్యూజిక్ స్టార్ట్ చేసింది. అంతే రాజధాని ప్రాంత రైతులంతా రోడ్లపైకి వచ్చారు. అధికారంలో ఉన్న వైసీపీ నాడు వారికి పోటీగా మూడు రాజధానులు కావాలనే వాదనలో అమరావతిలోనే ప్రత్యేక ధర్నా శిబిరాన్ని ఏర్పాటు చేసింది. కనీసం అక్కడి రైతులతో మాట్లాడి వారి సమస్యలేంటీ, మూడు రాజధానుల విధానం ఎందుకు ఎంచుకున్నామో అనే విషయాన్ని వివరించే ప్రయత్నం చేయలేదు. ఉక్కుపాదం మోపి ఉద్యాన్ని అణచివేయాలని చూశారు. వారిపై తీవ్రమైన విమర్శలు చేశారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. ఇలా చేసి వారిపై సానుభూతి వచ్చేలా చేశారు. అప్పటి వరకు రాజధాని రైతులు గురించి పెద్దగా పెట్టించుకోని వారంతా కూడా తెలుసుకోవడం మొదలు పెట్టారు. డబ్బులు తీసుకోకుండా ప్రభుత్వంపై నమ్మకం భూములు ఇచ్చిన రైతుల పట్ల ప్రభుత్వం ఇలా ప్రవర్తిస్తుందా అనేలా వైసీపీ చేసింది. దీంతో అప్పటి వరకు లేని ఒక ఎమోషన్ కనెక్షన్ వారితో ఏర్పడింది. వీటికి తోడు వైసీపీ ఎత్తుకున్న మూడు రాజధానులను ముందుకు తీసుకెళ్లేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వైజాగ్‌లో రుషి కొండను బద్దలు కొట్టి కట్టుకున్న ప్యాలెస్ కూడా నెగెటివ్ భావన వచ్చింది. 2024 ఎన్నికల్లో మూడు రాజధానులను ప్రజలు తిరస్కరించారనే విషయాన్ని కూడా వైసీపీ అంగీకరించడం లేదు. అలాగనే మూడు రాజధానులకు ఇప్పటికీ కట్టుబడే ఉన్నామని చెప్పడానికి కూడా ముందుకు రావడం లేదు. ఎన్నికల వరకు మూడు రాజధానులు అంటూ ప్రచారం చేసిన ఆ పార్టీ తర్వాత సైలెంట్ అయిపోయింది. అమరావతిలో అభివృద్ధి జరగడం లేదని సన్నాయి నొక్కులు నొక్కడం మొదలు పెట్టింది. ఇప్పుడు తేల్చుకోవాల్సిన వచ్చిన సందర్భంలో కూడా అసెంబ్లీకి వెళ్లకుండా, పార్లమెంట్‌లో వాదన గట్టిగా వినిపించకుండా తేలిపోయింది. అమరావతికి అనుకూలంగా ఉన్నామంటూనే బిల్లును వ్యతిరేకిస్తున్నామని అటూఇటూ కాని స్టేట్మెంట్‌తో అబాసుపాలైంది. లోక్‌సభలో, రాజ్యసభలో రెండింటిలో అన్ని పార్టీలు అమరావతి వర్ధిల్లాలంటూ దీవిస్తుంటే వైసీపీ మాత్రం శాపనార్థాలు పెట్టి బయటకు వచ్చేసింది. అన్నింటికి తోడు జగన్ చేసిన మావిగన్ కూడా తీవ్ర విమర్శలకు ట్రోలింగ్‌కు గురైంది. చంద్రబాబు విమర్శించినట్టు అమరావతి అనడం కూడా జగన్‌కు ఇష్టం లేదని అందుకే పూటకో నినాదం చేస్తున్నారని అన్నట్టుగానే వారి తీరు ఉంది. ఇలా అడుగడుగునా తప్పుల మీద తప్పులు చేస్తూ అమరావతి ప్రాంతానికే కాకుండా ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాలకు వైసీపీ దూరంగా జరిగిపోయింది. అందుకు భిన్నంగా టీడీపీ. అమరావతి రాగం ఎత్తుకున్నప్పటి నుంచి వారి పార్టీ లీడర్లంతా ఒకటే మాటపై ఉన్నారు. జగన్ మూడు రాజధానుల ఎత్తుగడను కూడా లెక్క చేయకుండా అన్ని ప్రాంతాల్లో ఒకే నినాదం ఉండేలా చూసుకున్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో రాజధానికి పైస ఆశించకుండా రైతులు భూములు ఇచ్చిన విషయాన్ని ప్రపంచం దృష్టికి తీసుకెళ్లారు. తాత్కాలికంగా అని చెప్పి కొన్ని బిల్డింగ్స్ ఏర్పాటు చేశారు. దీనికి తోడు టీడీపీ నేతలు ఎవరూ ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకోవడానికి ప్రయత్నించ లేదు. విజిటింగ్ లీడర్స్ అంటూ విమర్శలు ఎదురైనా వాటిని తట్టుకొని నిలబడ్డారు. అక్కడ వైజాగ్‌లో జగన్ తన కోసం ప్యాలెస్ రెడీ చేసుకోవడం, ఇక్కడ చంద్రబాబు తనకంటూ ఇంటిని నిర్మించుకోకపోవడం కూడా కలిసి వచ్చింది. సంక్షోభంలోనే అవకాశాలు వెతుక్కునే చంద్రబాబు అమరావతి రైతుల ఉద్యమం, నాటి ప్రభుత్వం వారిని చిత్రవధ చేసిన పరిణామాలను తనకు రాజధానికి అనుకూలంగా ప్రజలను ఏకం చేయడానికి చేసుకున్నారు.అమరావతి రైతులను టీడీపీ వదిలేస్తుందని ప్రచారం చేసిన వైసీపీ అక్కడి రైతులను పట్టించుకోకుండా తప్పుల మీద తప్పులు చేసింది. రైతులను పట్టించుకోదని విమర్సలు ఎదుర్కొన్న టీడీపీ మాత్రం వారిని నమ్ముకొని, ఉద్యమాలు చేసి సెంటిమెంట్‌ను రాజేసి రాష్ట్ర ప్రజలందరితో జై అమరావతి అనేలా చేసింది. రాష్ట్ర ప్రజలతోనే యావత్ దేశ ప్రజలతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మాత్రమే అని నినదించేలా చేసింది. అమరావతి నినాదాన్ని పట్టుకొని టీడీపీ వంద మెట్లు పైకి ఎగబాగితే, పూటకో నినాదంతో వైసీపీ మరింత కిందికి జారిపోయింది.

## కార్పొరేషన్లలో పెరుగుతున్న డివిజన్లు

**విశాఖపట్టణం, ఏప్రిల్ 3:**ఏపీలోని పలు కార్పొరేషన్లలో భారీగా వార్డులను పెంచుతూ కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో ఏపీలో అత్యధిక వార్డులు ఉన్న కార్పొరేషన్ గా మహా విశాఖ నగర పాలక సంస్థ జీవీఎంసీ నిలిచింది. అక్కడ 98 నుంచి ఏకంగా 120 దాకా వార్డులు పెరిగాయి. ఆ తరువాత స్థానంలో విజయవాడ కార్పొరేషన్ ఉండబోతోంది. ఇక్కద 64 వార్డులు ఉండేవి, వాటిని 86 వార్డులుగా పెంచారు. ఇక మూడవ స్థానంలో గుంటూరు కార్పోరేషన్ ఉంది. ఇక్కడ 57 వార్డులు ఉంటే దానికి 76 వార్డులుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక ఏపీలో ఉన్న 13 కార్పొరేషన్లలో వరస ప్రకారం చూస్తే పెరిగిన వార్డుల వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరులో 54 వార్డులు ఉంటే అవి కాస్తా 72 వార్డులు అవుతున్నాయి. కర్నూల్ కార్పోరేషన్ కి 52 వార్డులు ఉంట్టే 68 వార్డులుగా పెరుగుతున్నాయి. తిరుపతికి 50 వార్డులు ఉంటే 66 వార్డులుగా మారుతున్నాయి. కడపకు 50 వార్డులు ఉంటే అవి 66కి చేరుకున్నాయి. ఏలూరుకి 50 వార్డులు ఉంటే 62 వార్డులుగా చేశారు. అనంతపురం కార్పోరేషన్ కి 50 వార్డులు ఉంటే 62గా చేశారు. ఒంగోలుకి 50 వార్డులు ఉంటే 62గా, విజయనగరంలో 50 వార్డులు ఉంటే 62గా చేశారు. చిత్తూరు కార్పోరేషన్ కి 50 వార్డులు ఉంటే 60గా మచిలీపట్నానికి 50 వార్డులు ఉంటే 60 గా పెంచారు. ఇలా చూసుకుంటే మొత్తం పెరిగిన వార్డులు రాష్ట్రవ్యాప్తంగా 197 గా ఉన్నాయి. దీంతో ఎంతో మంది ఆశావహులకు పోటీ చేసేందుకు అవకాశం లభిస్తోంది. కార్పోరేటర్ గా కీలకమైన పదవులలో వారు కూర్చునేందుకు మహత్తరమైన చాన్స్ గా ఇది ఉండబోతోంది. కేవలం కార్పోరేషన్లకే కాదు మునిసిపాలిటీలకు కూడా వార్డులను రాష్ట్రవ్యాప్తంగా పెంచుతున్నారు. దాంతో వందకు పైగా ఉన్న మునిసిపాలిటీలలో కూడా ఈ పెంపు వల్ల అంతకు నాలుగైదింతలు అవకాశాలు పెరుగుతాయని అంటున్నారు మొత్తం మీద చూస్తే కనుక ప్రస్తుతం పట్టణ స్థానిక సంస్థలలో ఇప్పటిదాకా ఉన్న ప్రజా ప్రతినిధులకు తోడుగా మరో ఇరవై నుంచి పాతిక శాతం అదనంగా చేరుతారు అని అంటున్నారు. కూటమిలో మూడు పార్టీలు ఉన్నాయి. ఎంతో మంది స్థానిక ఎన్నికల్లో పోటీకి తయారుగా ఉన్నారు. ఇపుడు వీరంతా పోటీకి బంగారు అవకాశం లభిస్తోంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల రాజకీయ ఆశావహులలో పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం అవుతోంది.

## చిత్తూరు-తచ్చూరు మధ్య గ్రీన్‌ఫీల్డ్ హైవే

**తిరుపతి, ఏప్రిల్ 3:**ఏపీలో ఆరు లైన్ల గ్రీన్‌ఫీల్డ్ హైవే రెడీ అయ్యింది.. ఈ మేరకు అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. చిత్తూరు నుంచి తమిళనాడులోని తచ్చూరు వరకు 116 కిలోమీటర్ల హైవే అందుబాటులోకి రానుంది. ఈ హైవే 116 కిలోమీటర్లలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే ఏకంగా 95 కిలోమీటర్లు ఉంది. ఈ హైవేను బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేకి అనుసంధానం చేశారు అధికారులు.ఆంధ్రప్రదేశ్‌లో మరో గ్రీన్‌ఫీల్డ్ హైవే అందుబాటులోకి రానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు నుంచి తమిళనాడును కనెక్ట్ చేసే.. చిత్తూరు-తచ్చూరు గ్రీన్‌ఫీల్డ్ హైవేపై ట్రయల్ రన్ నిర్వహించారు. ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు ఈ హైవేపైకి వాహనాలను అనునమతించారు. ఈ హైవేలో సుమారు 100 కి.మీ వేగంతో వెళితే దాదాపు గంటన్నరలోనే తమిళనాడుకు, పోర్టుకు చేరుకోవచ్చని అధికారులు అంచనా వేశారు. త్వరలోనే ఈ హైవేపైకి వాహనాలను పూరిస్థాయిలో అనుమతించనున్నారు.. టోల్ రుసుము వసూలు చేయనున్నారు. ఈ హైవే మొత్తం 116 కిలోమీటర్లు ఆరు లైన్లుగా ఉంటే.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే 95 కిలో మీటర్లు ఉంది.. మిగిలిన 21 కిలోమీటర్లు తమిళనాడులో ఉంది.చిత్తూరులోని మాపాక్షి దగ్గర ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రారంభమవుతుంది.. ఆ తర్వాత గంగాధర నెల్లూరు, ఎస్ఆర్‌పురం, నగరి మీదుగా కొనసాగుతుంది. అక్కడి నుంచి తమిళనాడులోని ఎంటరై ఊతుకోట్టై వరకు.. మళ్లీ అక్కడి నుంచి కట్టుపల్లి పోర్టు వరకు హైవే ఉంది.

## అమరావతి బిల్లును లోకసభ రాజ్యసభ లో ఆమోదించడం పై హర్షం...

**మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మాధవస్వామి**

**నందవరం:** అమరావతి రాజధాని బిల్లు ను లోకసభ,రాజ్యసభ లో బిల్లు ఆమోదించడం పై మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవస్వామి హర్షం వ్యక్తం చేశారు. స్వగృహం లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పడాలంటే రాజధాని అవసరం అని చంద్రబాబు ప్రజా రాజధాని గా అమరావతి ని ఏర్పాటు చేస్తే వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు ముక్కలు ఆట ఆడి రాజధాని నాశనం చేశారని ఏదేవా చేశారు.తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చాక రాజధాని బిల్లు ను లోకసభ, రాజ్యసభ లో బిల్లు ఏమోదించడం పై ఆమోదం పై హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బి.వి.జయ నాగేశ్వర్ రెడ్డి చేనేత కార్మికుల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని ఓర్వలేకనే మాజీ ఎంపీ బుట్టా రేణుక అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని విమర్శిస్తూ రూపొందించిననియోజకవర్గ ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి ప్రతిష్టను దెబ్బతీసేలా మాజీ ఎంపీ బుట్టా రేణుక నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు తీవ్రంగా ఖండించారు.కేవలం రాజకీయ ఉనికి కోసమే ఆమె చేనేత సొసైటీ అంశాన్ని తెరపైకి తెచ్చి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వారు మండిపడ్డారు.ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి పదవిలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల అభివృద్ధి కోసం,వారికి రావాల్సిన బకాయిలు మరియు కొత్త పథకాల అమలు కోసం నిరంతరం శ్రమిస్తున్నారని నాయకులు గుర్తు చేశారు.ఎమ్మెల్యేకు పెరుగుతున్న ఆదరణను చూసి తట్టుకోలేక, పస లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని బుట్టా రేణుక చూస్తున్నారని వారు విమర్శించారు.సొసైటీ అభివృద్ధి: గతంలో ఎన్నడూ లేని విధంగా చేనేత సొసైటీల బలోపేతానికి ఎమ్మెల్యే కృషి చేస్తుంటే, వాటిపై అసత్యాలు ప్రచారం చేయడం కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పర్ఫెక్ట్ ప్లాన్ తో పవన్...



**విజయవాడ, ఏప్రిల్ 3:**ట్టడం ఆయన అభిమానులకు గర్వ కారణం. అయితే పవన్ కళ్యాణ్ కేవలం ఆ పదవి ని అలంకరణ కోసం వాడుకోకుండా, తానూ బాధ్యత చేపట్టిన శాఖలకు నూటికి నూరు శాతం న్యాయం చేస్తున్నాడు. ముఖ్యంగా ఆయన ఆద్వర్యం లో నడుస్తున్న పంచాయితీ రాజ్ శాఖ దేశం లోనే నెంబర్ 1 స్థానం లో నిల్చింది. వైసీపీ పార్టీ ప్రభుత్వ హయాం లో 24 వ స్థానం లో ఉన్న ఈ శాఖ, ఇప్పుడు మొదటి స్థానానికి చేరుకుందంటే పవన్ కళ్యాణ్ పని తీరు ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. గ్రామా సభలు ఏర్పాటు చేసి, గ్రామాల్లోని ప్రజలు చేత వాళ్లకు అవసరమయ్యే పనులన్నీ కలెక్టర్ల దృష్టికి చేర్చి, పల్లె పండుగ పేరుతో రెండు విడతల్లో పవన్ కళ్యాణ్ ఈ స్థాయి ఫలితాలను అందుకున్నాడు.అభిమానులు ఎంతసేపు సినిమా ఫ్యాన్ వార్స్ లో దూరి రికార్డ్స్ కోసం కొట్లాడుకోవడం కాకుండా, ఇలాంటి విషయాలను జనాల్లోకి తీసుకెళ్తే నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఇమేజ్ ఎక్కడికో వెళ్తుంది అంటూ సోషల్ మీడియా లో రాజకీయ విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యం లో ప్రతీ ఏడాది దీనదయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సేతత్ వికాస్ జాతీయ సంస్థ గ్రామీణాభివృద్ధి, నీటి సంరక్షణ , పారిశుద్యం విభాగాల్లో పురస్కారాలను అందిస్తూ ఉంటుంది. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే పంచాయితీ రాజ్ శాఖ లో అవార్డులు అందుకుంది. ఇప్పుడు వరుసగా రెండవసారి కూడా అవార్డులను అందుకోవడం విశేషం. ఈ సంవత్సరం అయితే పంచాయితీ రాజ్ శాఖ ఏకంగా 5 విభాగాల్లో అత్యుత్తమ ర్యాంక్ అందుకుంది. గుడ్ గవర్నెన్స్ విభాగం లో శృంగవరం పంచాయత్ మొదటి స్థానం లో నిలబడింది.అదే విధంగా వుమెన్ ఫ్రెండ్లీ పంచాయత్ గా బొక్కాసం పాలెం అనే గ్రామం కూడా మొదటి స్థానం లో నిల్చింది. పేదరికం లేని గ్రామంగా, అత్యంత ప్రమాణాలతో జీవనం సాగుతున్న గ్రామం గా చెమ్ములపల్లి పంచాయత్ 2 వ స్థానం లో కొనసాగుతుండగా, సెల్ఫ్ సఫీషియంట్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ విభాగం లో గుండుమల పంచాయత్ 3వ ర్యాంక్ లో కొనసాగుతుంది. ఇక ఉత్తమ మండలం విభాగం లో అయితే కుప్పం దేశం లోనే 3 వ ర్యాంక్ సాధించింది. ఇలా పవన్ కళ్యాణ్ ఆద్వర్యం లో పంచాయితీ రాజ్ శాఖ ఎప్పుడూ చూడనంత అభివృద్ధిని చూస్తూ దేశంలోనే మన ఆంధ్ర ప్రదేశ్ ని ఆదర్శవంతమైన రాష్ట్రము గా తీర్చి దిద్దాడు పవన్ కళ్యాణ్.

# హిందుత్వ ముద్ర కోసం భూమన ఆరాటం



**తిరుపతి, ఏప్రిల్ 3:**ఆధ్యాత్మిక నగరి తిరుపతి రాజకీయాలు ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటాయి. అయితే, గత కొంతకాలంగా వైసీపీ సీనియర్ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చుట్టూ తిరుగుతున్న రాజకీయ పరిణామాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. తనపై ఉన్న 'హిందూ వ్యతిరేకి' ముద్రను చెరిపేసుకునేందుకు భూమన వేస్తున్న అడుగులు, తాజాగా జరిగిన ఒక ముస్లిం దంపతుల మత మార్పిడి ఉదంతం రాజకీయ వర్గాల్లో వేడి పుట్టిస్తోంది.తిరుపతికి చెందిన యాలమూరి శ్రీనివాస్‌రెడ్డి, పుష్ప దంపతులు ఉపాధి కోసం సుమారు 27 ఏళ్ల క్రితం సౌదీ అరేబియా వెళ్లారు. అక్కడ ఉన్న కాలంలో వారు ఇస్లాం మతాన్ని స్వీకరించి, తమ పేర్లను అబ్దుల్లా, అమీనాగా మార్చుకున్నారు. అన్ని అధికారిక పత్రాల్లోనూ అవే పేర్లతో కొనసాగారు. 2015లో భారతదేశానికి తిరిగి వచ్చిన వీరు తిరుపతిలోని పెద్దకాపు వీధిలో నివాసం ఉంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న భూమన కరుణాకర్ రెడ్డి, స్వయంగా వారి ఇంటికి వెళ్లి పలుమార్లు చర్చలు జరిపారు. హిందూ ధర్మం విశిష్టతను వారికి వివరించి, తిరిగి స్వధర్మానికి రావాలని ప్రేరేపించారు. ఫలితంగా, భూమన నివాసంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆ దంపతులు తిరిగి హిందూ మతాన్ని స్వీకరించారు. అబ్దుల్లా మళ్ళీ శ్రీనివాస్‌రెడ్డిగా, అమీనా పుష్పగా తమ మూలాల్లోకి వచ్చారు.వైఎస్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన భూమనపై ప్రత్యర్థులు మొదటి నుంచీ ఒకే రకమైన దాడి చేస్తున్నారు. ఆయన నాస్తికుడని, దేవుడిని నమ్మరని, లోలోపల క్రైస్తవ మతాన్ని ప్రోత్సహిస్తారని రాజకీయ విమర్శలు నిత్యం వినిపిస్తుంటాయి. ముఖ్యంగా టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలోనూ ఆయనపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, ఒక ముస్లిం జంటను హిందూ మతంలోకి తీసుకురావడం ద్వారా తనపై ఉన్న వ్యతిరేక ప్రచారానికి భూమన గట్టి కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు.భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. తిరుమల ఆస్థాన మండపంలో 90 మంది పీఠాధిపతులు, మఠాధిపతులతో నిర్వహించిన వేద విద్వత్ సదస్సులో ఒక తీర్మానం చేశారు. ఇతర మతాల నుంచి హిందూ మతంలోకి రావాలనుకునే వారికి తిరుమల శ్రీవారి సన్నిధినే వేదికగా చేయాలని, శ్రీవారే వారికి దిక్సూచి కావాలని ఆయన సంకల్పించారు. అయితే, ఈ లోపే ప్రభుత్వం మారిపోవడం, తదుపరి వచ్చిన కూటమి ప్రభుత్వం దీనిపై పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో ఆ ప్రక్రియ ఆగిపోయింది. ఇప్పుడు వ్యక్తిగత స్థాయిలో ఆయన ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు.ప్రస్తుతం తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ వివాదంలో అప్పటి టీటీడీ బోర్డు పైనా, వైసీపీ ప్రభుత్వం పైనా హిందూ సమాజంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. సరిగ్గా ఇలాంటి క్లిష్ట సమయంలో భూమన ఇలాంటి మత పునఃస్వీకరణ కార్యక్రమాలు చేపట్టడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు.

# తమ్ముళ్లలో అసంతృప్తి....



**నెల్లూరు, ఏప్రిల్ 3:**కూటమి ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు అయిపోతుంది. పవర్‌లోకి వచ్చాం సరే..పదవుల మాటేమిటని తెలుగు తమ్ముళ్లు ఎదురు చూస్తూనే ఉన్నారు. నామినేటెడ్ పోస్ట్ అయినా, పార్టీ పదవి అయినా..పార్టీ కోసం పనిచేసిన వారికే ఇవ్వాలంటున్నారు. అయితే ఎన్నికలకు ముందు..ఆ తర్వాత వైసీపీతో సహా వివిధ పార్టీల నుంచి వచ్చి టీడీపీలో చేరిన లీడర్లకు..పదవులు దక్కుతుండటం..తెలుగు తమ్ముళ్లకు ఏ మాత్రం మింగుడు పడటం లేదట. అసలే కూటమి పొత్తులో భాగంగా షేరింగ్‌లో పదవులు దక్కడం లేదన్న ఫీలింగ్‌లో ఉంటే..వలస నేతలను పెద్దపీట వేస్తుండటంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట.తెలుగు భాషా పాతాలుమరీ ముఖ్యంగా వైసీపీ లీడర్లకు పదవులు కట్టబెట్టడాన్ని ఏ మాత్రం జీర్ణించుకోలేక ..అధిష్టానంకు ఫిర్యాదులు చేస్తున్నారట. జంపింగ్‌లను నమ్మి పదవులు కట్టబెడితే పార్టీని ముంచేస్తారని చెబుతున్నారట. దీంతో పార్టీ, లోకల్‌గా నామినేటెడ్ పదవుల భర్తీలో టీడీపీ హైకమాండ్ ఒత్తిళ్లు ఫేస్ చేయాల్సి వస్తోందట. ఓవైపు సీనియర్లు..ఇంకోవైపు క్యాస్ట్ ఈక్వేషన్స్, మరోవైపు పార్టీ కోసం కష్టపడ్డోళ్లు, పార్టీని నమ్ముకుని వచ్చిన నేతలు ..ఇలా అందరికి పదవులు ఇవ్వడం ఇబ్బందిగానే ఉందట.టీడీపీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో..ద్వితీయ శ్రేణి నాయకుల్లో ఉన్న అసంతృప్తి బయటపడిందని అంటున్నారు. ఎన్నికల తర్వాత వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన వారికి కీలక పదవులు ఇవ్వడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారట సైకిల్ పార్టీ నేతలు. పార్టీలో సంస్థాగతంగా పదిహేను ఏళ్ల నుంచి సేవ చేస్తున్నామని..ఆస్తులను అమ్ముకుని కూడా పార్టీ కోసం ఖర్చు చేసిన నాయకులు ఉన్నారని, అలాంటి వారికి పదవులు ఇవ్వాలని సూచించారట. క్షేత్రస్థాయిలో పార్టీ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు వంటి పదవులను వైసీపీ నుంచి వచ్చిన కొందరికి ఎమ్మెల్యేలు సిఫారసు చేయటంపై అసంతృప్తి వ్యక్తం చేశారట. తమ ఎమోషన్స్‌కు విలువ ఇవ్వకుండా పదవులు ఇచ్చేస్తే ఎలా అని క్వశ్చన్ చేసినట్లు తెలుస్తోంది.ఒకటి రెండు చోట్ల నుంచి పార్టీకి ఫిర్యాదులు కూడా అందాయట. ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులకు పార్టీపై ప్రేమ ఉంటుందా? లేక పదవులపైనే ప్రేమ ఉంటుందో అధిష్టానం ఆలోచించుకోవాలని కూడా సూచనలు చేశారట. పార్టీని నమ్ముకుని పార్టీ కోసం త్యాగాలు చేసిన వారికి పదవులు ఇవ్వాల్సిన అవసరం ఉందని తేల్చి చెప్పారట. అయితే ఎమ్మెల్యేల సిఫారసులకే పార్టీ అధిష్టానం ప్రాధాన్యం ఇవ్వడంతో సమస్య వచ్చి పడిందంటున్నారు. ఈ క్రమంలోనే కొన్ని పొరపాట్లు జరిగాయని అటు చంద్రబాబు, ఇటు లోకేశ్ అలర్ట్ అయినట్లు టాక్ నడుస్తోంది.ఇక నుంచి అలా జరగదు. మాది భరోసా అంటూ లీడర్లకు భరోసా ఇచ్చారట చంద్రబాబు, లోకేశ్. పార్టీ కోసం పని చేసేవాళ్లకే పదవులు ఇస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేసిన వాళ్లకే ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు


# విటమిన్ ఎ లోపం హెచ్చరిక సంకేతాలు



విటమిన్ ఎ శరీరానికి ఒక అత్యవసర పోషకం.. దీని లోపం అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల, దాని లక్షణాలను ముందుగానే గుర్తించడం ముఖ్యం. విటమిన్ ఎ.. అనేది మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషించే ఒక అవసరమైన ముఖ్య పోషకం.. దీనిని రెటినోల్ అని కూడా పిలుస్తారు.. ఇది మంచి కంటిచూపును కాపాడుకోవడానికి, రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. కొవ్వులో కరిగే విటమిన్ ఎ.. పునరుత్పత్తి వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. విటమిన్ ఎ లోపం వల్ల కంటి సమస్యలు, తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్లు, పొడి చర్మం వంటి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ ఉన్నవారు విటమిన్ ఎ లోపానికి గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. సరైన పోషకాహారం లేకపోవడం, పోషకాల కొరత, సరైన జీవనశైలి లేకపోవడం వంటివి ప్రధాన కారణాలు కావచ్చు. అందువల్ల, ఆరోగ్యకరమైన శరీరాన్ని కాపాడుకోవడానికి తగినంత విటమిన్ ఎ తీసుకోవడం చాలా అవసరం. అత్యంత సాధారణ లక్షణం రాత్రిపూట దృష్టి మందగించడం లేదా దృష్టి కోల్పోవడం. కళ్లలో పొడిబారడం, చికాకు కూడా కలగవచ్చు. పొడిబారిన, నిర్జీవమైన చర్మం, పెదవులు పగలడం, జుట్టు బలహీనపడటం కూడా దీని సంకేతాలే. తరచుగా జలుబు, దగ్గు లేదా ఇన్ఫెక్షన్లు రావడం కూడా రోగనిరోధక శక్తి బలహీనపడటానికి ఒక సంకేతం కావచ్చు. కొంతమందిలో గాయాలు మానడానికి ఎక్కువ సమయం పడుతుంది, దీనికి విటమిన్ ఎ లోపంతో సంబంధం ఉండవచ్చు. ఈ లక్షణాలన్నీ ఈ ముఖ్యమైన పోషకం లోపాన్ని సూచిస్తాయి. విటమిన్ ం లోపం వల్ల ముఖ్యంగా రేచీకటి, కళ్లు పొడిబారడం, బిటాట్స్ మచ్చలు వంటి తీవ్రమైన కంటి సమస్యలు వస్తాయి. దీనివల్ల దృష్టి లోపం, చర్మం పొడిబారడం, రోగనిరోధక శక్తి తగ్గడం వల్ల తరచుగా ఇన్ఫెక్షన్లు, పిల్లల్లో ఎదుగుదల లోపాలు కలుగుతాయని పేర్కొన్నారు. విటమిన్ ఎ లోపాన్ని సరిచేయడానికి ఆహారంలో మార్పులు చేసుకోవడం చాలా అవసరం. క్యారెట్లు, చిలగడదుంపలు, పాలకూర, ఆకు కూరలు విటమిన్ ఎ కు మంచి వనరులుగా పరిగణిస్తారు. పాలు, గుడ్లు, చేపలు కూడా ప్రయోజనకరమైనవే.సమతుల్య ఆహారం, పోషకాలు అధికంగా ఉండే రోజువారీ ఆహారం ఈ లోపాన్ని అధిగమించడానికి సహాయపడతాయి. అవసరమైతే, వైద్యుని సలహా మేరకు సప్లిమెంట్లను కూడా తీసుకోవచ్చు. సరైన ఆహారం తీసుకోవడమే కాకుండా, మీ జీవనశైలి పట్ల కూడా శ్రద్ధ వహించడం ముఖ్యం. సమయానికి భోజనం చేయండి, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండండి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోండి. పిల్లలు, గర్భిణీ స్త్రీలు ముఖ్యంగా వారి ఆహారంపై శ్రద్ధ వహించాలి. ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా శరీరాన్ని దీర్ఘకాలం పాటు ఆరోగ్యంగా ఉండవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# ఈ 3 పదార్థాలతో బీకేర్‌ఫుల్..

శరీరంలో అతి ముఖ్యమైన అవయవాల్లో కాలేయం ఒకటి.. ఇది ఎన్నో విధులను నిర్వహిస్తుంది.. అయితే.. ఈ రోజుల్లో కాలేయ సంబంధిత వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయి. అందువల్ల, ఆరోగ్యకరమైన కాలేయాన్ని కాపాడుకోవడానికి మీ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం చాలా ముఖ్యం.ఉరుకులు పరుగుల జీవితంలో కాలేయ (లివర్) సంబంధిత సమస్యలు వేగంగా పెరుగుతున్నాయి. దీనికి ప్రధాన కారణాలు పేలవమైన జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు.. జంక్ ఫుడ్ వినియోగం పెరగడం. శరీరంలో కాలేయం ఒక కీలకమైన.. ముఖ్యమైన అవయవం. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేయడం, జీర్ణక్రియకు సహాయపడటం, అవసరమైన పోషకాలను నిల్వ చేయడం వంటి పనులు చేస్తుంది. కాలేయం సరిగ్గా పనిచేయకపోతే, అది ఫ్యాటీ లివర్, హెపటైటిస్, కాలేయ నష్టం వంటి వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల, ఆరోగ్యకరమైన కాలేయాన్ని కాపాడుకోవడానికి సరైన ఆహారం.. మంచి అలవాట్లు అవసరం. ఆహారం విషయంలో నిర్లక్ష్యం కాలేయంపై అధిక ఒత్తిడిని కలుగజేసి , క్రమంగా దాని సామర్థ్యాన్ని బలహీనపరుస్తుంది. అందువల్ల, మన దినచర్యలో సమతుల్య ఆహారాన్ని చేర్చుకోవడం, హానికరమైన ఆహార పదార్థాలకు దూరంగా ఉండటం. లేడీ హార్డింగ్ హాస్పిటల్‌లోని వైద్య విభాగం డైరెక్టర్, హెచ్ఓడి అయిన డాక్టర్ ఎల్.హెచ్. ఘోటేకర్ పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. కాలేయం ఆరోగ్యం కోసం కొన్ని ఆహారపదార్థాలకు దూరంగా ఉండాలని.. ముక్యంగా.. మూడు విషయాలను నివావరించాలన్నారు. కాలేయాన్ని కాపాడుకోవాలంటే, ముందుగా వేయించిన, నూనెతో కూడిన ఆహారాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే ఇవి కొవ్వు పేరుకుపోవడానికి, ఫ్యాటీ లివర్ అభివృద్ధికి దోహదం చేస్తాయి. రెండవదిగా, అధికంగా తీపి పదార్థాలు, చక్కెర అధికంగా ఉండే ఆహారాలు కాలేయంలో కొవ్వు పేరుకుపోవడానికి దోహదపడటమే కాకుండా, ఇన్సులిన్ నిరోధకతకు కూడా కారణం కావచ్చు. మూడవదిగా, ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాలలో నిల్వచేసే పదార్థాలు, హానికరమైన రసాయనాలు ఉంటాయి. ఇవి కాలేయంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. ఈ మూడు ఆహారాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కాలేయ పనితీరు బలహీనపడి, తీవ్రమైన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల, వాటికి దూరంగా ఉండటమే ఉత్తమమైన మార్గం.



# ఈ టిఫిన్ తింటే ఆరోగ్యానికి తిరుగుండదు



గోధుమల్లో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అందుకే.. డైలీ గోధుమ రవ్వ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పేర్కొంటున్నారు డైటీషియన్లు.. ఇది బరువు తగ్గడానికి, మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు ఉన్నవారికి అనుకూలం. గోధుమ రవ్వలో ఫైబర్, ప్రోటీన్లు పుష్కలంగా ఉండి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. తక్కువ క్యాలరీలతో పోషకాలను అందిస్తుంది. గోధుమ రవ్వ తినడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలున్నాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. అవును.. మనం నిత్యం తీసుకునే ఆహారంలో గోధుమ రవ్వ ఉప్మా కూడా ఒకటి. చాలా మందికి గోధుమ రవ్వతో చేసే ఉప్మా అంటే ఇష్టం. అయితే, దీనితో కేవలం రుచి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య లాభాలున్నాయి. ఈ గోధుమ రవ్వతో చేసే ఆహారం డయాబెటిక్స్, రక్తపోటు, గుండె జబ్బులు వంటి ఏ సమస్య ఉన్నవారైనా తీసుకోవచ్చు. దీనికి ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేవు. అంతేకాకుండా, గోధుమ రవ్వ వల్ల బరువు కూడా తగ్గవచ్చు. ఇందులో ముఖ్యమైన ఫైబర్, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. క్యాలరీలు తక్కువగా ఉంటాయి కాబట్టి బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక ఉత్తమ ఎంపిక. గోధుమ రవ్వ ఉప్మాను కాయగూరలు అన్నీ వేసి చేస్తారు.. కాబట్టి ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. బరువు తగ్గాలనుకునే వారు గోధుమ రవ్వ ఉప్మాను మంచిగా.. తినవచ్చు. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉన్నప్పటికీ, కొద్దిగా తిన్నా కడుపు నిండిన భావం కలుగుతుంది. దీంతో ఇతర అల్పాహారాలు, అనవసరమైన పదార్థాలు తినకుండా ఉండవచ్చు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారికి ఇది బెస్ట్ ఛాయిస్ అని చెప్పవచ్చు. గోధుమ రవ్వలో పుష్కలంగా ప్రోటీన్లు ఉంటాయి. అలాగే, గోధుమ రవ్వతో తయారు చేసే ఆహార పదార్థాలు ఏవైనా సంతోషంగా తీసుకోవచ్చు. ఇలా కొవ్వు పదార్థాలు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల సులభంగా బరువు తగ్గవచ్చు. గోధుమ రవ్వ నెమ్మదిగా జీర్ణమవుతుంది కాబట్టి త్వరగా ఆకలి అనిపించదు. దీంతో ఇతర పదార్థాలు కూడా తినలేము. అయితే, కొంతమందికి గోధుమ రవ్వతో జీర్ణ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. అలాంటి వారు దీనిని దూరంగా ఉండటమే మంచిది. గోధుమ రవ్వలో ఫైబర్స్ ఎక్కువగా ఉంటాయి కాబట్టి జీర్ణవ్యవస్థ సజావుగా జరగడానికి ఇది సహాయపడుతుంది. అలాగే, శరీరంలో అన్ని భాగాల విధులు సరిగ్గా నిర్వహించడానికి ఇది ఉపయోగపడుతుంది. మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. డయాబెటిక్స్ ఉన్నవారు గోధుమ రవ్వను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలలో ఎలాంటి మార్పులు రావు. ఆహారాన్ని చక్కెరగా మార్చకుండా గోధుమ రవ్వ చేస్తుంది కాబట్టి ఎలాంటి డౌట్స్ లేకుండా దీనిని తీసుకోవచ్చు.

# ఇన్ని రోజులు ఇది తెలియలేదే..



నిత్యం వంటింట్లో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుకోవడానికి, పనులను సులభతరం చేసుకోవడానికి కొన్ని అద్భుతమైన చిట్కాలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా నిమ్మకాయలు త్వరగా ఎండిపోకుండా ఉండాలంటే.. ఆ వివరాలు ఏంటో తెలియాలంటే.. కచ్చితంగా ఈ స్టోరీపై ఓ లుక్కేయండి మరి. ఖరీదైన వస్తువులతోనే కాకుండా, ఇంట్లో లభించే సామాన్యమైన వస్తువులతో కూడా వంటగదిని, ఇంటిని అద్భుతంగా నిర్వహించుకోవచ్చని ఈ చిట్కాలు నిరూపిస్తున్నాయి. ముఖ్యంగా నిమ్మకాయలు త్వరగా ఎండిపోకుండా ఉండాలంటే, మనం వాడి పారేసే ఖాళీ నూనె ప్యాకెట్లలో వాటిని ఉంచి ఫ్రిజ్‌లో భద్రపరచాలి. ప్యాకెట్‌కు ఉండే కొద్దిపాటి నూనె జిగురు నిమ్మకాయలపై పొరలా ఏర్పడి, గాలి తగలకుండా చేసి దాదాపు నెల రోజుల పాటు తాజాగా ఉంచుతుంది. అలాగే, వంటింట్లో అత్యంత ఎక్కువగా వాడే చాపింగ్ బోర్డులపై పేరుకుపోయే జిడ్డు, బ్యాక్టీరియాను వదిలించడానికి నిమ్మచెక్కపై కొద్దిగా ఉప్పు, వంట సోడా వేసి రుద్దడం వల్ల అవి కొత్తవాటిలా మెరుస్తాయి. ఫంగస్ చేరకుండా ఉండాలంటే వారానికి ఒకసారి వీటిని ఎండలో ఉంచడం మంచిది.తేనె సీసాలో చీమలు చేరడం అందరికీ ఎదురయ్యే పెద్ద సమస్య. దీనికి పరిష్కారంగా తేనె డబ్బాలో నాలుగు ఐదు మిరియాలు వేస్తే, ఆ ఘాటుకు చీమలు దరిచేరవు. ఇక పర్యావరణానికి మేలు చేస్తూ, పాత ప్లాస్టిక్ బాటిళ్లను పారేయకుండా వాటి పైభాగాన్ని కత్తిరించి స్పూన్ హోల్డర్‌గా మార్చుకోవచ్చు. బాటిల్‌కు చిన్న రంధ్రం చేసి సింక్ పక్కన వేలాడదీస్తే, కడిగిన స్పూన్లు, ఫోర్కులు అందులో వేసుకోవడానికి వీలుగా ఉంటుంది. ఇది ఖర్చు లేని గొప్ప ఐడియా. ఆరోగ్య విషయానికి వస్తే, ఋతుక్రమ సమస్యలతో బాధపడే మహిళలకు వాము నీరు అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది. ఒక గ్లాసు నీటిలో ఒకటిన్నర స్పూన్ వాము వేసి సగం అయ్యే వరకు మరిగించి, దానికి బెల్లం లేదా తేనె కలిపి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ఇది రక్త ప్రసరణను క్రమబద్ధం చేసి నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. చివరగా, అగరబత్తులను నేరుగా బయట ఉంచకుండా టిష్యూ పేపర్లలో చుట్టి భద్రపరచడం వల్ల వాటి సువాసన ఎక్కువ కాలం నిలిచి ఉంటుంది. ఈ చిన్నపాటి గృహ చిట్కాలు పాటించడం వల్ల మన సమయం ఆదా అవ్వడమే కాకుండా, రోజువారీ పనులు ఎంతో సులభతరం అవుతాయి. వీటిని పాటించి మీ ఇంటిని ఆరోగ్యంగా, అందంగా తీర్చిదిద్దుకోండి.

# ఇలా తిన్నారంటే ఆరోగ్యం గోవిందా..



పప్పుచారు, సాంబారు, రసం... దేనికైనా ఆలూ ఫ్రై మంచి జోడీ. ఇక పూరీ, పులావ్, రోటీలకు ఆలూ బెస్ట్ కాంబినేషన్. అయితే వేసవిలో బంగాళాదుంపలు తినడం ప్రయోజనకరమా లేదా హానికరమా? అనే సందేహం చాలా మందికి ఉంటుంది. మనం ఎక్కువగా వండుకునే కూరగాయల్లో బంగాళాదుంపలు కూడా.. మనం ఎక్కువగా వండుకునే కూరగాయల్లో బంగాళాదుంపలు కూడా ఒకటి. రుచికరమైన కర్రీలు, ఫ్రైలు, చిప్స్... ఇంకా రకరకాల వంటకాలను వీటితో తయారు చేసుకుంటాం. అయితే ఆలూ కొందరిలో గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను కలిగిస్తుంది. వేసవిలో బంగాళాదుంపలను తీసుకోవచ్చో? లేదో? ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాల్లో బంగాళదుంప చాలా ముఖ్యమైనవి. అయితే వేసవిలో బంగాళదుంపలను తినేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. బంగాళదుంపలను పూర్తిగా మానుకోవడానికి బదులుగా వాటిని సరైన పద్ధతిలో తినడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. బంగాళాదుంపలలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. వేసవిలో వీటిని ఎక్కువగా తినడం వల్ల శరీరంలో అంతర్గత వేడి పెరిగి, అసౌకర్యానికి దారితీయవచ్చు. అందుకే వేసవిలో బంగాళాదుంపలు తిన్న తర్వాత కొంతమందికి గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. ఈ విధమైన జీర్ణ సమస్యలు ఉన్నట్లయితే బంగాళాదుంపలను మితంగా తీసుకోవాలి. వేసవిలో బంగాళాదుంప చిప్స్, వడలు, ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి నూనెతో చేసిన ఆహార పదార్థాలను తినడం మానుకోవాలి. దానికి బదులుగా ఉడకబెట్టిన లేదా తక్కువ నూనెలో వండిన బంగాళాదుంపలను తినడం ఆరోగ్యానికి మంచిది. ఆహారంలో బంగాళాదుంపలను రోజుకు ఒకసారి లేదా పరిమిత పరిమాణంలో మాత్రమే చేర్చుకోవాలి. బంగాళాదుంపలు సమతుల్య ఆహారంలో భాగమే. అయితే వాటి పరిమాణం, వండే పద్ధతి కూడా పరిగణనలోకి తీసుకుంటేనే ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

# బిజినెస్

## భెల్‌కు రూ.13,500 కోట్ల భారీ ప్రాజెక్ట్




విద్యుత్ ఉత్పత్తి ఉపకరణాల సంస్థ భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భెల్)కు తెలంగాణలో భారీ ప్రాజెక్టు దక్కింది. పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేయనున్న 3ఇ800 మెగావాట్ల సామర్థ్యం గల స్టేజ్2 సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం ఎన్‌టిపిసి లిమిటెడ్ నుండి సుమారు రూ.13,500 కోట్ల భారీ ఆర్డర్‌ను పొందింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నోటిఫికేషన్ ఆఫ్ అవార్డ్ (ఎఒఎ)ను మార్చి 29న అందుకుంది. ఈ వివరాలను సోమవారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు వెల్లడించారు. ఈ కాంట్రాక్టులో భాగంగా బాయిలర్, టర్బైన్, జనరేటర్ (బిటిజి)ల రూపకల్పన, తయారీ, సరఫరా, స్థాపనతో పాటు సివిల్, స్ట్రక్చరల్ పనులను కూడా భెల్ చేపట్టనుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును అవార్డు అందిన తేదీ నుండి 62 నెలల్లోగా పూర్తి చేయాల్సి ఉంటుంది.

## మెరిసిన పసిడి.. వెలవెలబోయిన వెండి




పసిడి ప్రియులు, కొనుగోలుదారులకు బంగారం ధర షాకిచ్చింది. మంగళవారం ఉదయం బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1030 పెరిగి రూ.1,49,290కి చేరింది. అలాగే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.950 పెరిగి రూ.1,36,850కి చేరింది. మున్ముందు పెళ్లిళ్లు చేసుకునే జంటలు బంగారం కొనుగోలు చేయాలంటే కాస్త ఎక్కువ ఖర్చు చేయాల్సిన పరిస్థితే నెలకొంది. కాగా.. వెండి ధర మాత్రం కాస్త రిలీఫ్ ఇచ్చింది. కిలో వెండిపై రూ.5000 తగ్గింది. ప్రస్తుతం వెండి ధర రూ.2,50,000గా ఉంది. సాధారణంగా డాలర్ పెరిగితే బంగారం తగ్గాలి, కానీ ఈరోజు (మార్చి 31, 2026) పరిస్థితి వేరుగా ఉంది. నిన్న డాలర్ విలువ 95 రూపాయలకు పైగానే ట్రేడ్ అయిన విషయం తెలిసిందే. ఈరోజు బంగారం ధర తగ్గుతుందని భావించిన వారికి షాక్ తగిలినట్లైంది. ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో (ముఖ్యంగా అమెరికా–ఇరాన్ మధ్య) నెలకొన్న యుద్ధ వాతావరణం, ఉద్రిక్తతలు పెట్టుబడిదారులను భయపెడుతున్నాయి. ఇటువంటి అస్థిర పరిస్థితుల్లో షేర్లు, కరెన్సీల కంటే బంగారం సురక్షితమైనది అని భావిస్తారు. అందుకే డాలర్ పెరిగినా, ప్రపంచవ్యాప్తంగా అందరూ బంగారాన్ని కొనడం వల్ల డిమాండ్ పెరిగి ధర పెరిగింది.

# సిమ్ బైండింగ్ గడువును పొడిగించే యోచనలో కేంద్రం

కేంద్రం ప్రభుత్వం వాట్సాప్, అరట్టై, టెలిగ్రాం లాంటి మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లకు తప్పనిసరి సిమ్ బైండింగ్ గడువును పొడిగించే అవకాశం ఉంది. ఈ నిబంధనను పాటించడానికి కంపెనీలకు టెలికమ్యూనికేషన్స్ విభాగం (డీఓటీ) ఈ ఏడాది డిసెంబర్ వరకు గడువు ఇవ్వాలని అధికారులు వెల్లడించినట్టు జాతీయ మీడియా పేర్కొంది. ప్రధానంగా కంపెనీల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించిన ప్రభుత్వం, ఈ మేరకు గడువు పెంపునకు సానుకూలంగా ఉన్నట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించి అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. 2025, నవంబర్‌లో కేంద్రం ఈ నిబంధనలు ప్రకటించింది. వీటి అమలు కోసం కంపెనీలకు మూడు నెలలు(90 రోజుల) గడువు ఇచ్చింది. అయితే, ఈ నిబంధనలు అమలులో సాంకేతికంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, టెస్టింగ్, ఓఎస్ అప్‌డేట్ లాంటి సవాళ్లు ఉన్నాయని కంపెనీలు స్పష్టం చేశాయి. వీటిని పరిష్కరించి నిబంధనల అమలుకు ఇంకా సమయం కావాలని కేంద్రానికి వివరించాయి. సిమ్ బైండింగ్ అనేది సిమ్ కార్డు ఉంటేనే వాట్సాప్, టెలిగ్రాం లాంటి యాప్స్ మొబైల్‌ఫోన్లలో పని చేసే విధానం. అంటే యూజర్ తాను వాడే ఫోన్‌లో రిజిస్టర్ చేసిన సిమ్ కార్డు ఉంటేనే ఆయా యాప్‌ల అకౌంట్లను యాక్సెస్ చేసే వీలుంటుంది. మరోవైపు, దేశంలో పెరుగుతున్న డిజిటల్ అరెస్టులు, పెట్టుబడి మోసాలకు చెక్ పెడుతూ కేంద్ర హోం




మంత్రిత్వ శాఖ(ఎంహెచ్‌ఏ) 2025 ప్రారంభం నుంచి ఇప్పటివరకు 3,962 స్కైప్ ఐడీలను, 83,867 వాట్సాప్ ఖాతాలను బ్లాక్ చేసింది. అలాగే, మొబైల్, నెట్‌వర్క్ భద్రతను పెంచుతూ నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ) వ్యవస్థ ద్వారా గుర్తించిన 8.45 లక్షల సిమ్ కార్డులను, 2.39 లక్షల మొబైల్ ఐఎంఈఐ నంబర్లను అధికారులు బ్లాక్ చేశారు.

# అత్యంత అధ్వాన స్థితిలోకి రూపాయి

ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో రూపాయి పతనం రోజుకో నూతన రికార్డు కనిష్టాన్ని సృష్టిస్తుంది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ భారత చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా డాలర్‌తో పోల్చితే 95 మార్క్‌ను దాటి అత్యంత అధ్వానస్థితికి పడిపోయింది. సోమవారం ఫారెక్స్ మార్కెట్‌లో 93.62 వద్ద రూపాయి విలువ తెరుచుకుంది. ఆ తర్వాత 165 పైసలు పతనమై 95.20 కనిష్టం వద్ద నమోదయ్యింది. తుదకు 94.78 వద్ద ముగిసింది. ఆర్థిక సంవత్సరం 2025–26లో రూపాయి విలువ ఏకంగా 10 శాతం పైగా పడిపోయింది. ఫిబ్రవరిలో 90.98 వద్ద ఉన్న రూపాయి.. ప్రస్తుతం 95 స్థాయిని తాకి నూతన కనిష్టానికి పడిపోయింది.దీంతో రూపాయి పతనాన్ని అడ్డుకోవడంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బీజేపీ సర్కార్ విఫలమయ్యాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.భారత కరెన్సీ ఇదే స్థాయిలో పడిపోతుంటే త్వరలోనే 100 మార్కుకు చేరొచ్చని అంచనాలు పెరుగుతున్నాయి. ముడి చమురు ధర బ్యారెల్‌కు 120 డాలర్లు దాటితే రూపాయిపై మరింత ఒత్తిడి పెరుగుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. భారత దిగుమతి బిల్లులు పెరగడంతో పాటుగా భారత మార్కెట్ల నుండి విదేశీ పెట్టుబడిదారులు తమ నిధులను వెనక్కి తీసుకోవడం రూపాయిని బలహీనపరుస్తోంది. భారత కరెన్సీ పతనం ఇలాగే కొనసాగితే పెట్టుబడిదారులలో అభద్రతా భావం పెరిగి మార్కెట్లలో మరింత అస్థిరత ఏర్పడే ప్రమాదం ఉంది.



2025–26 ఆర్థికసంవత్సరపు చివరిరోజైన సోమవారం నాడు కూడా మార్కెట్‌ను యుద్ధభయం వెంటాడింది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందన్న వార్తలతో పాటు, అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలు మార్కెట్ సెంటిమెంట్‌ను తీవ్రంగా దెబ్బతీశాయి. దీంతో సెన్సెక్స్ 1600 పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ 22,350 పాయింట్లకు దిగువన నష్టపోయింది. మొత్తంమీద 9లక్షల కోట్ల ముదుపర్ల సంపద ఒక్కరోజులోనే ఆవిరైంది.

# ఇంగ్లండ్ టూర్‌కు వైభవ్ సూర్యవంశీని పంపండి

భారత యువ సంచలనం, రాజస్తాన్ రాయల్స్ స్టార్ వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్–2026 టోర్నీని ఘనంగా ఆరంభించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో సోమవారం నాటి మ్యాచ్‌లో ఈ ఓపెనింగ్ బ్యాటర్ దుమ్మురేపాడు. మెరుపు అర్ధ శతకం బాది శెభాష్ అనిపించుకున్నాడు.

**ప్రశంసల వర్షం**

గువాహటి వేదికగా కేవలం 17 బంతుల్లోనే 52 పరుగులు సాధించాడు వైభవ్ సూర్యవంశీ  అతడి విధ్వంసకర ఇన్నింగ్స్‌లో నాలుగు ఫోర్లు, ఐదు సిక్సర్లు ఉన్నాయి. ఇక వైభవ్ ధనాధన్ ఇన్నింగ్స్ కారణంగా రాజస్తాన్ చెన్నైపై అలవోక విజయం సాధించింది. 128 పరుగుల నామమాత్రపు లక్ష్యాన్ని కేవలం 12.1 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఈ నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇక ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ అయితే ఓ అడుగు ముందుకేసి.. వైభవ్‌ను వెంటనే టీమిండియాకు ఎంపిక చేయాలనే ప్రతిపాదన తెచ్చాడు. క్రిక్‌బజ్ షోలో మాట్లాడుతూ..




**నేనే గనుక సెలక్టర్ అయి ఉంటే**

"అతడు ఎప్పుడు టీమిండియా తరఫున అరంగేట్రం చేస్తాడు? అని నేనెంతో ఆతురతగా ఎదురుచూస్తున్నాను. ఇది కాస్త తొందరపాటే అని అనిపించవచ్చు. ఐపీఎల్ తాజా ఎడిషన్‌లో అతడికి ఇదే తొలి ఇన్నింగ్స్. ఏదేమైనా కొన్ని నెలల తర్వాత టీమిండియా ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఒకవేళ నేనే గనుక సెలక్టర్ అయి ఉంటే వైభవ్‌ను ఈ టూర్‌కు కచ్చితంగా ఎంపిక చేస్తా. ప్రస్తుతానికి అతడికి జట్టులో చేరాల్సిన అవసరం లేకపోవచ్చు. కానీ జట్టుకు అతడి అవసరం ఉంటుందేమో!.. పదిహేనేళ్ల పిల్లాడిని టూర్‌కు అనుమతిస్తారా? అంటే నేనేమీ చెప్పలేను. కానీ అతడు ఇప్పటికే ఆటగాడిగా పరిణతి సాధించాడు. టీమిండియా తరఫున కూడా కచ్చితంగా సత్తా చాటగలడు" అని మైకేల్ వాన్ పేర్కొన్నాడు. వీలైనంత త్వరగా వైభవ్‌ను జాతీయ జట్టుకు ఎంపిక చేయాలని భారత క్రికెట్ నియంత్రణ మండలి కి సూచించాడు.

# ఒకే సీజన్లో 67 వికెట్లు.. అయినా పట్టించుకోరు!

గత కొన్నాళ్లుగా టీమిండియా సెలక్షన్ కమిటీ వెటరన్ పేసర్ మహ్మద్ షమీని పట్టించుకోవడం మానేసింది. వన్డే వరల్డ్‌కప్–2023లో భారత్ ఫైనల్ చేరడంలో ఈ రైటార్మ్ బౌలర్ కీలక పాత్ర పోషించాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ–2025లో టీమిండియా చాంపియన్‌గా నిలవడంలోనూ షమీది ముఖ్య భూమిక. అయితే, దాదాపు మూడేళ్లుగా షమీకి టెస్టుల్లో ఆడే అవకాశం రాలేదు. ఇక వన్డేల్లో మేజర్ టోర్నీల్లో సత్తా చాటినా.. ఆ తర్వాత సెలక్టర్లు అతడిని పూర్తిగా పక్కనపెట్టేశారు. ఫిట్‌నెస్ సమస్యల వల్లే షమీని జాతీయ జట్టుకు ఎంపిక చేయడం లేదని చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ స్వయంగా వెల్లడించాడు. కానీ షమీ మాత్రం ఇందుకు భిన్నంగా స్పందించడమే కాకుండా.. పూర్తి ఫిట్‌నెస్‌తో దేశవాళీ క్రికెట్ బరిలో దిగి సత్తా చాటాడు. బెంగాల్ తరఫున 2025–26 సీజన్లో షమీ మొత్తంగా 67 వికెట్లు కూల్చాడు. అయినప్పటికీ టీమిండియా సెలక్టర్లు అతడి పేరును పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఈ నేపథ్యంలో రిటైర్మెంట్ ఊహాగానాలు వస్తుండగా షమీ స్పందించాడు. శుభంకర్ మిశ్రా షోలో మాట్లాడుతూ.. 'నేను అలసిపోయానని భావించిన మరుక్షణం రిటైర్ అవుతాను. అంతేగాని ప్రస్తుతానికి అలాంటి ఆలోచన ఏమీ లేదు. నిజానికి రిటైర్మెంట్ గురించి ఆలోచిస్తే మనం వెనుకబడి పోతాము. ముందుగా చెప్పినట్లు నేను అలసిపోయాను.. ఆడలేను అని భావించినపుడే నిర్ణయం తీసుకుంటా. ప్రస్తుతానికి నేను ఆటను పూర్తిగా ఆస్వాదిస్తున్నాను. అందుకు తగ్గట్లే సానుకూల ఫలితాలు వస్తున్నాయి' అని షమీ పేర్కొన్నాడు. ఇదిలా ఉంటే.. ఐపీఎల్–2026కు ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ షమీని లక్నో సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో.. 'బౌలర్‌గా వంద శాతం బాధ్యతలు నిర్వర్తించగలను. అంచనాలు అందుకునేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తాను. మిగతాదంతా నా అదృష్టం మీద ఆధారపడి ఉంటుంది. దానిని నేనైతే మార్చలేను. అంకితభావంతో ఆడటం మాత్రమే నా పని. లక్నో నన్ను నమ్మింది. కచ్చితంగా వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను" అని షమీ చెప్పుకొచ్చాడు. కాగా టీమిండియా తరఫున 2023లో చివరగా టెస్టు ఆడిన షమీ.. 2025లో వన్డే, టీ20 మ్యాచ్‌లు ఆడాడు.



# స్పోర్ట్స్

## ఎవరు ఏమనుకుంటే నాకేంటి?

## ప్రేక్షకుల్ని మురిపించడానికి ఆడను




తనను విమర్శించే వారికి భారత మాజీ కెప్టెన్, ప్రస్తుత కోల్‌కతా నైట్‌రైడర్స్ సారథి అజింక్య రహానే గట్టి కౌంటర్ ఇచ్చాడు. తాను క్రికెట్ ఆడేది పూర్తిగా తన వ్యక్తిగతమని.. ప్రేక్షకుల్ని మురిపించడానికో.. విమర్శకులకు తానేంటో నిరూపించడానికో కాదని స్పష్టం చేశాడు. తన భవిష్యత్తుపై, రిటైర్మెంట్‌పై వచ్చే ఊహాగానాలను రహానే కొట్టిపారేశాడు. 37 ఏళ్ల రహానే గత సీజన్‌లో ముంబై రంజీ ట్రోఫీ సారథ్యం నుంచి తప్పుకున్నాడు. దేశవాళీ పరిమిత ఓవర్ల క్రికెట్‌లోనూ నాయకుడిగా కాకుండా ఆటగాడిగానే కొనసా గాడు. దీంతో ఇక విమర్శకులు అదేపనిగా రహానే రిటైర్మెంట్ ఖాయమనే వ్యాఖ్యలు చేస్తున్నారు. ముంబైతో మ్యాచ్ ముగిసిన తర్వాత మీడియా సమావేశంలో దీనిపై రహానే స్పందిస్తూ 'ఎవరికి తోచింది వారు మాట్లాడుకుంటారు. ఇవేమి కొత్తకాదు కదా! దాదాపు 20 ఏళ్లుగా నా గురించి మాట్లాడుకోవడమే పనిగా పెట్టుకున్నారు. వాళ్లని అలాగే కొనసాగనివ్వండి. నేనేమో నా బ్యాటింగ్‌ను ఆస్వాదిస్తాను.

**వాళ్లనలా చూడనివ్వండి**

నా ఆటతీరేంటో నాకు తెలుసు. నా ప్రదర్శన పట్ల సంతృప్తికరంగా ఉన్నాను. అంతేతప్ప నేనేంటో... నా ప్రతిభేంటో కొత్తగా ఎవరికీ చూపించుకోవడానికి ఆడట్లేదు. ప్రేక్షకులు చూస్తున్నారు. వాళ్లనలా చూడనివ్వండి. విమర్శకులు విమర్శిస్తారు. వీళ్లను అలాగే చేయనివ్వండి' అని అన్నాడు. ముంబైతో జరిగిన పోరులో రహానే మెరుపు ఫిఫ్టీతో అదరగొట్టాడు. 40 బంతుల్లో 67 పరుగులు చేసిన 'జింక్స్'... 5 సిక్సర్లు, మూడు బౌండరీలు బాదాడు. గత రెండు మూడేళ్లుగా, పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో నా బ్యాటింగ్‌ను మెరుగుపర్చుకున్న తీరుపట్ల తానెంతో సంతోషంగా ఉన్నానన్నాడు. ఓ క్రికెటర్‌గా, బ్యాటర్‌గా ఎదగడం ముఖ్యమని, తానిప్పుడు చేస్తున్నది కూడా అదేనని రహానె చెప్పుకొచ్చాడు. ముంబైతో జరిగిన పోరులో తాము బాగానే ఆడామని, కీలకమైన తరుణంలో మరిన్ని ఎక్కువ పరుగులు చేయాల్సి ఉండగా చేయలేకపోయామని అన్నాడు.

**మా ఓటమికి కారణం అదే**

'ముందుగా మేం 220 స్కోరు చేస్తే చాలానుకున్నాం. కానీ ఓ దశలో 235 నుంచి 240 పరుగులు చేస్తామని కూడా అనిపించింది. అయితే బుమ్రా స్పెల్ మా జోరుకు అడ్డుకట్ట వేసింది. అతని రెండు ఓవర్ల స్పెలే మరిన్ని పరుగులు చేయకుండా నిరోధించింది' అని రహానే అన్నాడు. అనుభవలేమి బౌలింగ్ కూడా తమ ఓటమికి కారణమని రహానే చెప్పాడు. వైభవ్, కార్తీక్ త్యాగి, ముజరబానిలు తేలిపోయారని చెప్పాడు. ముజరబానికి అంతర్జాతీయ అనుభవమైతే ఉండొచ్చు కానీ ఐపీఎల్ అనుభవమైతే లేదన్నాడు. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి మాయాజాలం కూడా పనిచేయలేదని, దీనివల్లే ముంబై జోరుకు ఏ దశలోనూ అడ్డుకట్ట వేయలేకపోయామన్నాడు.



# సల్మాన్ ఖాన్ వంశీ పైడిపల్లి సినిమాలో హీరోయిన్‌గా నయనతార!

ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో మరో భారీ క్రేజీ కాంబినేషన్ సెట్ అయింది. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్, టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా నుంచి కథానాయికగా పరిచయం చేశారు మేకర్స్. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో కథానాయికగా లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేసినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, శిరీష్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. దిల్ రాజు నిర్మాణ సంస్థకు ఇది 63వ చిత్రం కావడం విశేషం. ఈ అప్‌డేట్‌ను వెల్లడిస్తూ.. ాఎజ63 ప్రాజెక్ట్‌లోకి ది క్వీన్ అడుగుపెట్టింది.. ఎంతో ప్రత్యేకంగా తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లోకి నయనతారను ఆహ్వానించడం తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని చిత్ర బృందం రాసుకొచ్చింది. నయనతార ఇప్పటికే షారుఖ్ ఖాన్ సరసన 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టి రికార్డు స్థాయి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు మరోసారి బాలీవుడ్ అగ్ర హీరో అయిన సల్మాన్ ఖాన్‌తో ఆమె జతకట్టడం భారతీయ సినీ పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ముగ్గురు దిగ్గజాలైన సల్మాన్ ఖాన్, నయనతార మరియు వంశీ పైడిపల్లి కలయికలో సినిమా వస్తుండటంతో ప్రేక్షకుల్లో అంచనాలు అప్పుడే ఆకాశాన్ని తాకుతున్నాయి. దర్శకుడు వంశీ పైడిపల్లి గతంలో దళపతి విజయ్ సరసన 'వారసుడు' (వారిసు) సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు సల్మాన్ ఖాన్‌ను ఆయన ఎలాంటి సరికొత్త కథతో చూపించబోతున్నారనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, ఇతర నటీనటులు మరియు సాంకేతిక నిపుణుల వివరాలను చిత్ర బృందం త్వరలోనే అధికారికంగా వెల్లడించనుంది.



# నేను ఈ క్యారెక్టర్ చేయగలనని నమ్మిన ప్రతీ ఒక్కరికి థాంక్యూ

హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా వస్తున్న లేటెస్ట్ లవ్ ఎంటర్‌టైన్ మూవీ 'చెన్నై లవ్ స్టోరీ'. అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై ఎస్ కేఎన్, సాయి రాజేశ్ నిర్మిస్తున్నారు.రవి నంబూరి దర్శకత్వం వహిస్తుండగా.. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతాన్ని అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుది దశలో ఉంది. ఈ క్రమంలోనే ప్రమోషన్స్‌లో జోరు పెంచిన చిత్ర బృందం..తాజాగా 'గుర్తుందా' సాంగ్ రిలీజ్ చేశారు. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్న హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ తన పాత్రపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. 'గ్లింప్స్ రిలీజైనప్పటి నుంచి చెన్నై లవ్ స్టోరీ మూవీ మీద చాలా అంచనాలు ఏర్పడుతున్నాయి. ఈ సినిమాలో కిరణ్‌తో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. ఆయన ఈ చిత్రం తర్వాత మరింత గొప్ప ఇమేజ్ తెచ్చుకుంటారు. అలాగే ఈ మూవీలో ఇంత బరువైన, ప్రాధాన్యత ఉన్న క్యారెక్టర్ నేను చేయగలను అని నమ్మిన దర్శక నిర్మాతలకు థ్యాంక్స్ చెబుతున్నా. మణిశర్మ సంగీతంలో నటించడం ఒక గౌరవంగా భావిస్తున్నా' అని చెప్పుకొచ్చింది.

# నా డ్రీమ్ అదే.. రాకాస ఈవెంట్‌లో నిహారిక



మెగా డాటర్ నిహారిక నటిగా రాణిస్తూనే నిర్మాతగా కూడా దూసుకెళ్తున్నారు. కమిటీ కుర్రోళ్లు మూవీ తర్వాత నిర్మాతగా బిజీ అయిపోయారు. ప్రస్తుతం తన సొంతం బ్యానర్ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్‌పై రాకాస అనే మూవీని నిర్మించారు. సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా వస్తోన్న ఈ చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ చిత్రం ఏప్రిల్ 03న థియేటర్లలో సందడి చేయనుంది. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవెంట్‌కు హాజరైన నిహారిక నిర్మాతగా తన అనుభవాలను పంచుకుంది. ఇలాంటి సినిమా తీస్తున్నామనగానే చాలామంది సలహాలు ఇచ్చారని తెలిపింది. వీఎఫ్ఎక్స్ విషయంలో పెద్ద పెద్ద సినిమాలే కష్టపడాల్సి వస్తోంది.. మీది చిన్న బడ్జెట్ సినిమా.. చాలా ఇబ్బంది పెడతారు చూసుకోండని నాతో చెప్పారని గుర్తు చేసుకుంది. ఏం చేసినా మాటలు అనే వాళ్లు అంటూనే ఉన్నారు. అందుకే నేను చేయాలనుకున్నది చేస్తూనే ఉంటానని తెలిపింది. ఓ మంచి సినిమా తీశాం.. జనాల్లోకి తీసుకెళ్లడానికి బాగా ప్రమోట్ చేస్తున్నామని నిహారిక వెల్లడించింది. ఇంటింటికి వెళ్లి సినిమా చూపించడానికి కూడా రెడీగా ఉన్నామని నిహారిక పేర్కొంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్‌లో భాగమైన ప్రతి ఒక్కరికీ సొంతిల్లు, కారు ఉండాలని ఆశిస్తున్నట్లు నిహారిక తన డ్రీమ్‌ను బయటపెట్టింది. కమిటీ కుర్రోళ్లు మూవీతో 11 మంది కొత్త వాళ్లను పరిచయం చేశానని నిహారిక తెలిపింది.



# ఫాంటసీ థ్రిల్లర్‌లో స్వీటీ.. ట్రైలర్ చూశారా?

బాహుబలి సినిమాలతో పాన్ ఇండియా క్రేజ్ సొంతం చేసుకున్న అనుష్క శెట్టి.. బరువు సమస్యల కారణంగా తర్వాత మూవీస్ చేయడం చాలా తగ్గించేసింది. అప్పుడో ఇప్పుడో అన్నట్లు చేస్తూ వస్తోంది. 2023లో 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'తో హిట్ అందుకున్న ఈ హీరోయిన్.. గతేడాది 'ఘాటీ'తో ఘోరమైన డిజాస్టర్ చవిచూసింది. ఇప్పుడు 'కథనార్' అనే మలయాళ చిత్రంతో వచ్చేందుకు సిద్ధమైంది. ఫాంటసీ థ్రిల్లర్ స్టోరీతో తీసిన ఈ సినిమాని తెలుగు, తమిళంలోనూ రిలీజ్ చేయనున్నారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ విడుదల చేశారు. ఇందులో అనుష్కకి రెండు మూడు షాట్స్‌కి మాత్రమే పరిమితం చేశారు. విజువల్స్ బాగున్నాయి గానీ కాన్సెప్ట్ అర్థమై అర్థం కానట్లు అనిపించింది. డబ్బింగ్‌లో ఉపయోగించిన తెలుగు పదాలు కూడా సగటు ప్రేక్షకుడికి అర్థం కాని విధంగా ఉన్నాయి. జయసూర్య హీరోగా నటించిన ఈ చిత్రంలో అనుష్క శెట్టి హీరోయిన్. ప్రభుదేవా, శాండీ మాస్టర్, వినీత్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ ఏడాది జూలై ఆగస్టులో థియేటర్లలోకి మూవీ రానుందని తెలుస్తోంది. రోజిన్ థామస్ దర్శకుడు. అనుష్కకి ఇది 50వ మూవీ కావడం విశేషం.

# ఆదర్శ కుటుంబంలో అదే మెయిన్ హైలైట్..





విక్టరీ వెంకటేశ్, డైరెక్టర్ త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైన్మెంట్ చిత్రం 'ఆదర్శకుటుంబం'. చాలా కాలం తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ మూవీని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నాయి.అనౌన్స్‌మెంట్ నుంచే ఈ చిత్రంపై సూపర్ బజ్ క్రియేట్ కాగా.. సమ్మర్ స్పెషల్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ మేరకు సైలెంట్‌గా షూటింగ్ కూడా కానిచ్చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్డేట్ వచ్చింది. ఈ మేరకు "ఆదర్శకుటుంబం'లో ప్రీ–క్లైమాక్స్‌లో వచ్చే స్పెషల్ కామెడీ ఎపిసోడ్ ప్రధాన హైలైట్‌గా నిలవనుందని సమాచారం. వెంకీ కామెడీ టైమింగ్, త్రివిక్రమ్ పంచ్ డైలాగ్స్ కలిసి మళ్లీ నవ్వుల పండుగ తెచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. ఇక త్రివిక్రమ్ మార్క్ రైటింగ్‌తో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ఈ సినిమాకు బలం కానున్నాయి. సమ్మర్ రిలీజ్ టార్గెట్ చేస్తూ, ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు' అంటూ ఓ పోస్ట్ వైరల్ కాగా.. వెయిటింగ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు.

# ఇరాన్ సహా అన్ని దేశాలతో టచ్‌లోనే

హర్మ్యూజ్ జలసంధిని తెరిపించే అంశంపై చర్చల కోసం భారత్ సహా పలు దేశాలను యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) ఆహ్వానించిందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. గురువారం సాయంత్రం వర్చువల్‌గా జరగనున్న ఈ సమావేశంలో భారత్ తరఫున విదేశాంగ శాఖ కార్యదర్శి పాల్గొంటారని తెలిపారు. ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ఈ వివరాలను ఆయన తెలియజేశారు. ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ, ఇతర ఇంధన ఉత్పత్తులతో కూడిన భారత నౌకలను సురక్షితంగా, అంతరాయం లేకుండా దేశానికి తీసుకొచ్చే అంశంపై ఇరాన్ సహా ఇతర దేశాలతో భారత్ సంప్రదింపులు జరుపుతోందన్నారు. ఈ సంప్రదింపుల ఫలితంగానే గత కొన్ని రోజుల వ్యవధిలో 6 భారతీయ నౌకలను సేఫ్‌గా హర్మ్యూజ్ జలసంధిని దాటించగలిగామని రణధీర్ జైస్వాల్ చెప్పారు. అందుకే అన్ని సంబంధిత పక్షాలతో సమన్వయం చేసుకుంటూ భారత్ ముందుకు సాగుతోందన్నారు.

**‘స్వేచ్ఛాయుత, సురక్షిత హర్మ్యూజ్ కోరుకుంటున్నాం’**

హర్మ్యూజ్ జలసంధి మీదుగా రాకపోకలు సాగించే నౌకలపై ఇరాన్ దాడులను ఖండిస్తూ బహ్రెయిన్ ప్రవేశపెట్టిన తీర్మానానికి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆమోదం తెలిపింది. భారత్ సైతం అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా సముద్ర మార్గంలో వాణిజ్య నౌకల రవాణాకు స్వేచ్ఛాయుత, సురక్షిత పరిస్థితులు ఉండాలని కోరుకుంటుందని రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. హర్మ్యూజ్ మీదుగా స్వేచ్ఛాయుత, సురక్షిత స్థితిలో నౌకల రాకపోకలు జరగాలి అనే దానికి భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మొదటి నుంచీ ఇదే విషయాన్ని స్పష్టంగా చెబుతోందన్నారు. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న అన్ని పరిణామాలను భారత్ నిశితంగా పరిశీలిస్తోందని ఆయన చెప్పారు. దీన్నిబట్టి ఐక్యరాజ్యసమితి చర్చలో ఉన్న బహ్రెయిన్ తీర్మానంపై భారత్‌కు ఎలాంటి వైఖరి ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ తీర్మానం ప్రాతిపదికన పశ్చిమాసియా యుద్ధంలోని



సంబంధిత దేశాలతో ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని సభ్యదేశాలు సంప్రదింపులు జరుపుతున్నాయని రణధీర్ జైస్వాల్ గుర్తు చేశారు.

**‘ఇరాన్‌లోని 204 మంది భారతీయులను కాపాడాం’**

“గల్ఫ్ ప్రాంత దేశాల్లో దాదాపు 1 కోటి మంది భారత పౌరులు ఉన్నారు. వాళ్లంతా సేఫ్‌గానే ఉన్నారు. ఆయా దేశాల్లోని భారత పౌరులతో భారత ఎంబసీలు టచ్‌లోనే ఉన్నాయి. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లోని భారత ఎంబసీలు, భారత నౌకాయాన శాఖ సమన్వయంతో పనిచేస్తున్నాయి. భారత పౌరుల భద్రత, ప్రయోజనాల పరిరక్షణ కోసం మేం అహర్నిశలు శ్రమిస్తున్నాం. గల్ఫ్ దేశాల్లో, హర్మ్యూజ్ జలసంధి వద్ద చోటుచేసుకుంటున్న అన్ని పరిణామాలను భారత్ నిశితంగా పరిశీలిస్తోంది. ఇరాన్‌లోని 204 మంది భారతీయులను భూ సరిహద్దు మార్గంలో అజర్ బైజాన్‌కు పంపాం. వాళ్లంతా అక్కడి నుంచి భారత్‌కు బయలుదేరారు. వీరిలో కొందరు ఇప్పటికే మన దేశానికి చేరుకున్నారు. ఇంకొందరు మార్గం మధ్యలో ఉన్నారు. అక్కడి భారత ఎంబసీ చొరవతోనే ఇది సాధ్యమైంది. ఈక్రమంలో అజర్ బైజాన్ ప్రభుత్వం మనకు బాగా సహకరించింది. అందుకుగానూ భారత ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాం. పశ్చిమాసియా సైనిక ఘర్షణ వల్ల గల్ఫ్ దేశాల్లో ఇప్పటివరకు 8 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. మరొక భారతీయుడి ఆచూకీ గల్లంతైంది. ప్రస్తుత పరిస్థితుల్లో బంగ్లాదేశ్, శ్రీలంకలకూ భారత్ ఇంధన వనరులను సప్లై చేస్తోంది” అని రణధీర్ జైస్వాల్ చెప్పారు.

**దేశంలో ఇంధన కొరత లేదు- స్వయం సమృద్ధికి భారత్ చర్యలు : గడ్కరీ**

దేశంలో ఎలాంటి ఇంధన కొరత లేదని కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. దేశ ప్రజలకు ఇంధన కొరత సమస్య ఎదురుకాకుండా కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టిందని ఆయన తెలిపారు. ఇంధన అవసరాల కోసం ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవడం ద్వారా ఈ విభాగంలో స్వయం సమృద్ధి కోసం భారత సర్కారు పకడ్బందీ ఏర్పాట్లు చేసిందన్నారు. దీనివల్లే దేశంలో ఎక్కడా ఇంధన కొరత అనేది లేదని గడ్కరీ చెప్పారు. భారత్ వినియోగించే ఇంధన వనరుల్లో 86 శాతాన్ని విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటామని, కానీ ఎలక్ట్రిక్ కార్లు, ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఎలక్ట్రిక్ బస్సులు, ఎలక్ట్రిక్ ట్రక్కుల వంటివి ఇంధన స్వయం సమృద్ధికి ఊతమిచ్చాయన్నారు. దేశంలో ఈ కొత్తరకం వాహనాల సేల్స్ 40 నుంచి 50 శాతం పెరిగాయని గడ్కరీ పేర్కొన్నారు. హైడ్రోజన్ ఆధారిత వాహనాల తయారీ, వినియోగాన్ని ప్రోత్సహించడంపైనా తాము ఫోకస్ పెట్టామని ఆయన తెలిపారు. 100శాతం ఇథనాల్‌పై నడిచే వాహనాలనూ తీసుకొస్తామని గడ్కరీ వెల్లడించారు. స్వయం సమృద్ధ భారత్‌ను సాధించేందుకు మనం ఎగుమతులను పెంచి, దిగుమతులను తగ్గించాలన్నారు. సోలార్ పవర్‌పైనా భారత్ ఫోకస్ ఉందని ఆయన చెప్పారు. అసోంలోని నుమాలీఘర్‌లో వెదురు గడ్డితో బయో ఇథనాల్‌ను తయారు చేసే ప్లాంటును ఏర్పాటు చేశామని కేంద్ర మంత్రి వివరించారు. ప్రస్తుతం భారత్ పెట్రోలులో 20 శాతం ఇథనాల్‌ను కలుపుతోందని, ఇథనాల్‌తో నడిచే ట్రక్కులు, కార్లను మార్కెట్‌లోకి తీసుకొస్తామన్నారు.

# అమిత్ షా ఆదేశాల మేరకు ఈసీ పనిచేస్తోంది

త్వరలో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేపీపై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను రద్దు చేయించి, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించడానికి బీజేపీ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. బుధవారం మాల్దాలో ఏడుగురు న్యాయాధికారులను నిర్బంధించిన ఘటన ఘటన వెనుక బీజేపీ హస్తం ఉందని అన్నారు. సాగర్‌దిఘిలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఈ మేరకు మమత వ్యాఖ్యానించారు. “ప్రస్తుతం రాష్ట్రంలో పాలన నా నియంత్రణలో లేదు. శాంతిభద్రతలను ఎన్నికల సంఘం నియంత్రిస్తుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు ఈసీ పనిచేస్తోంది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హోం కార్యదర్శి, డీజీ, ఎస్పీలు, డీఎంలు, ఏడీఎంలు, బీడీఓలు సహా అనేక ఇతర రాష్ట్ర అధికారులను మార్చేశారు. ఎన్నికలను రద్దు చేసి బంగాల్‌ను బలవంతంగా కైవసం చేసుకోవాలని బీజేపీ ప్రణాళిక రచిస్తోంది. కమలం పార్టీ అనేక విధాలుగా రాష్ట్ర ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తోంది. ఎన్నికలను రద్దు చేయడమే వారి (బీజేపీ నాయకులనుద్దేశించి) ప్రణాళిక. ఒకవేళ అదే జరిగితే ఓటు వేసే హక్కును ప్రజలు కోల్పోతారు. బీజేపీ బంగాల్‌ను బలవంతంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తుంది. హోం మంత్రి అమిత్ షా, బంగాల్ గవర్నర్ సాయంతో ఈసీ నా అధికారాలను లాగేసుకుంది. రాష్ట్రంలో ఒక సూపర్ రాష్ట్రపతి పాలనను విధించింది. “ అని మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు.

**‘విలేకరి ద్వారా ఆ విషయం తెలుసుకున్నా’**

అలాగే, మాల్దా జిల్లాలో ఎస్ఐఆర్ విధుల్లో ఉన్న న్యాయాధికా



రులను నిర్బంధించిన ఘటనపై మమతా బెనర్జీ స్పందించారు. మాల్దా ఘటన గురించి తనకు ముందుగా ఎటువంటి సమాచారం లేదన్నారు. ఒక విలేకరి ద్వారానే న్యాయాధికారులను నిర్భందించిన విషయం తనకు తెలిసిందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి కనీసం ఒక్కసారి కూడా తనను సంప్రదించలేదని వెల్లడించారు. “మాల్దాలో బుధవారం జరిగిన ఘటన వెనుక ఎవరున్నారో నాకు తెలియదు. ఆ ఘటన గురించి ప్రస్తుత ప్రధాన కార్యదర్శి కనీసం ఒక్కసారి కూడా నాకు ఫోన్ చేయలేదు. న్యాయాధికారులను గ్రామస్థులు ముట్టడించారని ఒక విలేకరి ద్వారా నాకు తెలిసింది. మాల్దా, ముర్షిదాబాద్, ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాల్లోని ప్రజల్లో అసంతృప్తి ఉంది. ప్రజలు బీజేపీ పన్నిన కుట్రకు బలైపోయారు. న్యాయాధికారులను రక్షించడంలో ఈసీ విఫలమైంది. జ్యూడీషియల్ అధికారులను నిర్భందించడాన్ని ఖండిస్తున్నాను. ప్రజలకు నిరసన తెలిపే హక్కు ఉంది. కానీ న్యాయమూర్తులను గానీ, న్యాయాధికారులను గానీ ఎవరూ తాకకూడదు. “

**రాష్ట్రవ్యాప్తంగా ఓట్ల తొలగింపు : మమత**

బీజేపీ రెచ్చగొట్టే చర్యలకు స్పందించవద్దని టీఎంసీ కార్యకర్తలను మమతా బెనర్జీ కోరారు. కండబలంతో గెలుస్తామని కమలం పార్టీ నేతలు అనుకుంటున్నారని ఆరోపించారు. బంగాల్‌పై బీజేపీ ఎంత దాడి చేసినా మళ్లీ బంగాలే (టీఎంసీని ఉద్దేశించి) గెలుస్తుందన్నారు. మతం పేరిట ప్రజలను విభజించడానికి ప్రయత్నిస్తున్న వారిని ప్రజాస్వామ్యబద్ధంగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఓట్ల తొలగింపు కొన్ని ప్రాంతాలకే పరిమితం కాలేదని, తన సిట్టింగ్ నియోజకవర్గమైన భవానీపూర్‌తో సహా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోందని పేర్కొన్నారు.

**‘ఇలాంటి ఈసీని నేనెప్పుడూ చూడలేదు’**

“నా అధికారాలన్నీ లాగేసుకున్నారు. ఇలాంటి ఎన్నికల సంఘాన్ని నేను ఎప్పుడూ చూడలేదు. మాల్దాలో జరిగిన ఘటనను యావత్ బంగాల్‌ను అప్రతిష్టపాలు చేయడానికి వాడుకున్నారు. సీబీఐ, ఎన్ఐఏలను రంగంలోకి దించారు. నోటీసులు జారీ చేశారు. కానీ ఈ పరిస్థితిని ఎవరు సృష్టించారు? ప్రజల్లో ఇంత ఆగ్రహం ఎందుకు పెరిగింది?. ఈ ఘటనలో పాల్గొన్నవారు తృణమూల్ కాంగ్రెస్ సభ్యులు కాదు. ఈ ఘటన వెనుక పెద్ద రాజకీయ కుట్ర ఉంది. నేను హింసను సమర్థించను. శాంతిని కోరుకుంటాను. ఈ గొడవను సృష్టించిన వారు మా పార్టీకి చెందినవారు కాదు. దీని వెనుక ఏ రాజకీయ పార్టీ ఉందో నాకు తెలుసు.” అని మమత వ్యాఖ్యానించారు.

## దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన సీఎం హిమంత బిశ్వశర్మ

అసోం సీఎం హిమంత బిశ్వశర్మ దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన సీఎం అని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో కలిసి అసోం సీఎం ల్యాండ్ ఏటీఎంను నడుపుతున్నారని విమర్శించారు. పేదల భూములు లాక్కొని కార్పోరేట్లకు కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. అసోంలోని బోకాజన్‌లో జరిగిన ఎన్నికల సభలో రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజులలోపు గాయకుడు జుబిన్ గార్గ్ కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దాదాపు 32వేల ఎకరాలకుపైగా భూములను అసోం సర్కార్ మూడు కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. “ఇక్కడ మినీ నరేంద్ర మోదీ అసోం సీఎం ఉన్నారు. దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రి. ఆయన (సీఎం) రిమోట్ కంట్రోల్ ప్రధాని మోదీ, అమిత్ షా చేతిలో ఉంది. డొనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీని కంట్రోల్ చేస్తారు. ప్రధాని మీ సీఎం(హిమంత)ను కంట్రోల్ చేస్తారు. ప్రధాని మోదీ, అమిత్ షా, హిమంత కలిసి ఇక్కడ ఏటీఎం ఏర్పాటు చేశారు. వారికి అవసరమైనంత భూమి లాక్కుంటారు. ఆ భూములు ఉచితంగా ఇవ్వటం లేదు. ఇది అవినీతి. మీ (ప్రజల) నుంచి భూములు తీసుకొని కార్పోరేట్లకు ఇస్తున్నారు. వారిచ్చే భారీ మొత్తాలను రాజకీయాల్లో ఉపయోగిస్తారు.” ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీపైనా విరుచుకుపడ్డారు రాహుల్ గాంధీ. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని నరేంద్ర మోదీని నియంత్రిస్తున్నారని అన్నారు. భారత వ్యవసాయం, ఇంధనం, డేటా హక్కులను అమెరికాకు అప్పగించారంటూ మండిపడ్డారు. ఈ వాణిజ్య ఒప్పందం భారత రైతులు, చిరు వ్యాపారులు, పరిశ్రమలకు నష్టం కలిగిస్తుండగా, అమెరికా రైతులు, పరిశ్రమలకు లాభం చేకూర్చేలా ఉందన్నారు. “అసోం ఎన్నికల ప్రచారానికి వచ్చి రాహుల్ గాంధీ అమెరికా- భారత్ వాణిజ్య ఒప్పందం గురించి ఎందుకు మాట్లాడుతున్నారని మీరు అడగవచ్చు మీపై ఒత్తిడి ఎక్కడి నుంచి వస్తుందో మీరు అర్థం చేసుకోవాలి. నరేంద్ర మోదీ ఒప్పందంపై సంతకం చేసి 4-5 విషయాలను అమెరికాకు అప్పగించారు. భారతదేశ వ్యవసాయ వ్యవస్థలోకి ప్రధాని మోదీ అమెరికాను ఆహ్వానించారు. ఇంతకుముందు ఏ ప్రధాని కూడా ఇలా చేయలేదు. సోయాబీన్స్, పప్పుధాన్యాలు, పండ్లు, పత్తి వంటి పంటలను నరేంద్ర మోదీ అమెరికన్ రైతులకు అందుబాటులోకి తెచ్చారు.” “అమెరికాకు వేలాది ఎకరాల పొలాలు, అనేక యాంత్రీకరణలు ఉన్నాయి. భారతీయ రైతులు తక్కువ పొలాలు, యంత్రాలు ఉన్నాయి. నరేంద్ర మోదీ భారతదేశ ఇంధన భద్రతను, మనం కొనుగోలు చేసే చమురును ట్రంప్‌కు అప్పగించారు. ఈ రోజు భారత్? ఇతర దేశాల నుంచి చమురు కొనుగోలు చేయాలనుకుంటే డొనాల్డ్ ట్రంప్, అమెరికా అనుమతి తీసుకోవాలి. భారత డేటాను డొనాల్డ్ ట్రంప్‌నకు అప్పగించారు. ఆ డేటాతో వారు ఏమైనా చేసుకోవచ్చు. ప్రతి సంవత్సరం అమెరికన్ కంపెనీల నుంచి భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని నరేంద్ర మోదీ డొనాల్డ్ ట్రంప్‌తో చెప్పారు.

## న్యాయాధికారులనే నిర్బంధిస్తారా?

ఎస్ఐఆర్ విధుల్లో భాగంగా బంగాల్?లోని మాల్దా జిల్లాలో ఏడుగురు న్యాయాధికారులను నిర్బంధించిన ఘటనపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి అని ధర్మాసనం అభివర్ణించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎమ్ పంచోలీతో కూడిని ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. బంగాల్‌లో శాంతిభద్రతల వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందన్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, ఈ ఘటనపై తగిన వివరణ ఇవ్వాలని రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి, డీజీపీకి నోటీసులు జారీ చేశారు. ముగ్గురు మహిళలు సహా ఏడుగురు న్యాయాధికారులను కొన్ని అసాంఘిక శక్తులు నిర్బందించాయని, ఈ అర్థరాత్రి వరకు తాను స్వయంగా పరిస్థితిని పర్యవేక్షించాల్సి వచ్చిందని సీజేఐ తెలిపారు. ఇది న్యాయాధికారులను భయపెట్టడమే కాకుండా కోర్టు అధికారాన్ని నేరుగా సవాలు చేయడమేనని ధర్మాసనం పేర్కొంది. న్యాయాధికారులపై మానసిక దాడులకు పాల్పడేందుకు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే హక్కు ఎవరికీ లేదని తేల్చిచెప్పింది. జ్యూడీషియల్ అధికారుల భద్రత కల్పించడంతో పాటు ఎస్?ఐఆర్? ప్రక్రియకు ఆటంకం కలగకుండా ఉండేందుకు కేంద్ర బలగాలను మోహరించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ ఘటనపై సీబీఐ లేదా ఎన్ఐఏ విచారణ కోరేందుకు ఎన్నికల సంఘానికి సుప్రీం ధర్మాసనం అనుమతి ఇచ్చింది. “జ్యుడీషియల్ అధికారుల మనోధైర్యాన్ని దెబ్బకొట్టి ఎస్?ఐఆర్? ప్రక్రియను ఆపేందుకు కుట్రపూరితంగా ఈ ఘటనకు పాల్పడ్డారు. ఆందోళనకారుల ఘెరావ్ గురించి మధ్యాహ్నమే సమాచారం అందినా, రాష్ట్ర అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సాయం కోసం స్వయంగా కలకత్తా హైకోర్టు చీఫ్ జస్టిస్, రాష్ట్ర హోం సెక్రటరీ, డీజీపీకి ఫోన్ చేయాల్సి వచ్చింది. వారి నుంచి ఆదేశాలు అందినా జిల్లా సీనియర్ అధికారులు ఘటనా స్థలానికి వెళ్లలేదు. రాత్రి 11 గంటల వరకూ వారికి ఎలాంటి సాయం అందలేదు. ఈ ఘటనలో రాష్ట్ర అధికారుల ప్రవర్తన అత్యంత బాధాకరం. ఇది కోర్టు అధికారాన్ని సవాల్ చేసినట్లే. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడానికి మేం ఎన్నటికీ అనుమతించబోం. బంగాల్‌లో ప్రతి ఒక్కరూ రాజకీయ భాషే మాట్లాడుతున్నారు. తప్పు ఎవరు చేస్తున్నారో మాకు తెలియదనుకుంటున్నారా? ఈ ఘటనను నేను తెల్లవారుజామున 2 గంటల వరకు పర్యవేక్షిస్తూనే ఉన్నా. ఇది చాలా దురదృష్టకరం.”

**అసలేం జరిగిందంటే?**

బంగాల్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సర్వే(రా×=) పేరుతో పెద్ద ఎత్తున ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడాన్ని నిరసిస్తూ మాల్దా జిల్లాలో ఆందోళనకారులు బుధవారం ఆందోళనకు దిగారు. మొదట న్యాయాధికారులతో సమావేశం కావాలని నిరసనకారులు కోరారు. అందుకు అనుమతి నిరాకరించడంతో నిన్న సాయంత్రం 4 గంటల సమయంలో కార్యాలయం చుట్టూ చేరి అధికారులను నిర్బంధించారు.

## 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఈ నెల 16 నుంచి 18 వరకు జరగనున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, మహిళా రిజర్వేషన్ల చట్ట సవరణ బిల్లు ఆమోదం కోసం ఈ ప్రత్యేక సమావేశాలు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గురువారంతో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగియాల్సి ఉంది. ఐతే సభలను నిరవధికంగా వాయిదా వేయకుండా ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. లోక్ సభ స్థానాలను 543 నుంచి 816కు పెంచి, అందులో 273 స్థానాలు మహిళలకు రిజర్వు చేసే విధంగా బిల్లులో మార్పులు చేయనున్నట్లు సమాచారం. దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా గత వారం ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతోపాటు కాంగ్రెసేతర విపక్ష నేతలతోనూ చర్చించారు. అయితే లోక్ సభ స్థానాల పెంపు విషయంపై ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ తో పాటు తృణముల్ కాంగ్రెస్ తో కేంద్రం మాట్లాడాల్సి ఉంది.

## యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్‌ల దోపిడీలతో ప్రజలు విసిగిపోయారు

కేరళలో బీజేపీకి మద్దతు పెరుగుతుందని, తిరువనంతపురం స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధించిన విజయం ఇందుకు నిదర్శనమన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. ఈ సారి కేరళ కేవలం కొత్త ప్రభుత్వాన్నే కాకుండా, కొత్త వ్యవస్థను కూడా ఎన్నుకుంటోందని స్పష్టమవుతోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం కేరళలోని బీజేపీ బూత్ కార్యకర్తలతో వర్చువల్?గా సమావేశమై ప్రసంగించారు. “ఈ ఎన్నికల్లో బీజేపీ- ఎన్‌డీఏకు మద్దతు పెరుగుతోంది. తిరువనంతపురం ఒక కొత్త ఒరవడిని సృష్టించింది. ఇప్పటివరకు ఎలాంటి దుష్పరిపాలన జరిగినా, అధికారాన్ని పంచుకోవచ్చని వామపక్ష, కాంగ్రెస్ పార్టీలు రెండూ భావించేవి. అయితే, ఆ భావనను తిరువనంతపురం బద్దలుకొట్టింది. దీని ఫలితంగానే యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ ఇప్పుడు ఒకరిపై ఒకరు కాకుండా బీజేపీపైనే తమ దాడులను కేంద్రీకరిస్తున్నాయి. యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్‌ల దోపిడీలతో ప్రజలు విసిగిపోయారు.” అని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే సందర్భానికి తగ్గట్టుగా రాణించాల్సి ఉంటుందన్న ప్రధాని మోదీ, కేరళ బ్యాటర్? సంజు శాంసన్‌ను ప్రస్తావించారు. “సంజు శాంసన్ ప్రదర్శనల్లో మనం దీనిని తరచుగా చూస్తుంటాం. ప్రపంచ కప్ సమయంలో, టోర్నమెంట్ కీలకమైన నాకౌట్ దశకు చేరుకున్నప్పుడు అతడి ప్రదర్శన పతాక స్థాయికి చేరింది. ఆరంభం నుంచి ముగింపు వరకు అతడి ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం మరింత బలపడ్డాయి. ఇవి ఒక నిజమైన క్రీడాకారుడి లక్షణాలు. ఒక గొప్ప ఆటగాడు తన జట్టుకు అత్యంత అవసరమైనప్పుడు ఎల్లప్పుడూ రాణిస్తాడు. అదేవిధంగా ఓటింగ్ రోజున, ప్రతి ఇంటినీ చేరుకోవడానికి మనం చేసే ప్రయత్నాలు మరింత బలంగా ఉండాలి. ఈ సమయంలోనే మీ అంకితభావం అత్యంత ముఖ్యం. విజయాన్ని సాధించడానికి మీరు అదనపు గంటలు పనిచేయాల్సి రావచ్చు.” అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## డీఎంకే, బీజేపీలు ఒకటే

కరూర్ తొక్కిసలాట ఘటన, జన నాయగన్ సినిమా విడుదల విషయంలో రాజకీయ కుట్రలు ఉన్నాయని సినీ నటుడు, టీవీకే అధినేత విజయ్ ఆరోపించారు. బాధితులతో పాటు తనకు న్యాయం జరగాలని కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ఎల్పీజీ కొరతను అధిగమించడంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విజయ్ విమర్శించారు. డీఎంకే, బీజేపీలు ఒకటేనని, ఈ రెండు పార్టీలను తిరస్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో టీవీకేకు ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో డీఎంకే, టీవీకే మధ్యే ప్రధాన పోటీ ఉంటుందన్న విజయ్, తాము అధికారంలోకి వస్తే అనేక రంగాలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు.

“కరూర్ ఘటన ఒక ఉమ్మడి కుట్ర అని చాలామంది చెబుతున్నారు. మీకు న్యాయం జరగాలని నేను ఎలా అయితే కోరుతున్నానో, నాకు కూడా న్యాయం కావాలని కోరుతున్నా. తన కుటుంబానికి ఏదైనా సమస్య వస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ వెంటనే ఢిల్లీ విమానం ఎక్కేస్తారు. ఎల్పీజీ సిలిండర్ల సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఆయన దేశ రాజధానికి వెళ్లరా? ముందుజాగ్రత్త లేకపోవడం వల్లే గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడింది. టీ దుకాణాలు, హోటళ్లు కూడా మూతపడ్డాయి. దీనివల్ల చాలా మందికి కష్టాలు, నష్టాలు కలిగాయి. వారు అప్రమత్తంగా ఉండి ముందు జాగ్రత్తలు తీసుకుని ఉంటే ఈ సంక్షోభం ఇంత తీవ్రమయ్యేది కాదు. దీనికి ఇరు పక్షాలూ బాధ్యులే.”

**డీఎంకే ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు**

ఈ క్రమంలోనే అధికార డీఎంకే ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు టీవీకే అధినేత విజయ్?. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ, అనేక తప్పుడు హామీలు ఇచ్చిందని విమర్శించారు. గ్యాస్ సిలిండర్‌పై రూ.100 సబ్సిడీ, చెరకు రైతులకు రూ.4,000 కనీస మద్దతు ధర, ప్రజలకు ఒక కిలో అదనపు చక్కెర, మినపపప్పు అందించడం వంటి అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నెరవేర్చలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని, తాజాగా ఇప్పుడు డీఎంకే తన తదుపరి తప్పుడు హామీలతో సిద్ధమవుతోందని అన్నారు. తాను తప్పుడు హామీలు ఇవ్వనని, ప్రజలను మోసం చేయనని, ప్రజల అవసరాలకు అనుగుణంగా వ్యవహరిస్తానని విజయ్? చెప్పారు. డీఎంకే, బీజేపీ రెండూ ఒకే తాటిపై ఉన్నందున వాటిని నమ్మవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ పార్టీలను తిరస్కరించి, టీవీకేకు అవకాశం ఇవ్వాలని కోరారు. తిరుచిరాపల్లిలో ఉద్యోగాల కోసం నగదు కుంభకోణంలో ఒక డీఎంకే మంత్రి ప్రమేయం ఉందని ఆరోపించారు. ఒక్క మున్సిపల్ పరిపాలన శాఖలోనే ఈ మొత్తం ఏకంగా రూ. 1,000 కోట్లకు చేరిందని విమర్శించారు. ఇతర శాఖల నుంచి వచ్చిన మొత్తం ఎంత ఉంటుందో ఊహించండని అన్నారు. అంతకుముందు తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేశారు టీవీకే అధినేత విజయ్. అరియమంగళం జోనల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి విజయ్, తన నామ పత్రాలను అందజేశారు. ఆయన వెంట పార్టీ నేతలు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రెండు చోట్ల విజయ్ పోటీ చేస్తున్నారు. ఇప్పటికే చెన్నైలోని పెరంబూర్ నియోజకవర్గం నుంచి విజయ్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు ముందు విజయ్ భారీ రోడ్ షో నిర్వహించారు. నటుడిగా ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకున్న విజయ్, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీని స్థాపించారు. తాజాగా తొలిసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.

## రక్షణ ఎగుమతుల్లో భారత్ రికార్డు

రక్షణ రంగ ఎగుమతుల్లో భారత్ సరికొత్త మైలురాయిని అధిగమించింది. ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యధికంగా ఆయుధాలను దిగుమతి చేసుకునే దేశంగా ఉన్న భారత్, ఇప్పుడు ప్రపంచానికి ఆయుధాలను సరఫరా చేసే కీలక దేశంగా ఎదుగుతోంది. దీంతో రక్షణ రంగంలో ఆత్మనిర్భర భారత్ దిశగా కేంద్రం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత రక్షణ రంగ ఎగుమతులు గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.38,424 కోట్ల మార్కును దాటినట్లు గురువారం కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. గత ఆర్థిక సంవత్సరం (2024-25) తో పోలిస్తే, ఈ ఏడాది రక్షణ ఎగుమతుల్లో 62.66% వృద్ధి నమోదైనట్లు ఆయన తన పోస్టులో వెల్లడించారు. గత ఏడాది ఎగుమతులు సుమారు రూ.24,000 కోట్లుగా ఉండగా, 2025-26లో అదనంగా రూ.14,802 కోట్ల విలువైన ఎగుమతులు పెరిగినట్లు ఆయన చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ‘మేక్ ఇన్ ఇండియా’ , ‘ఆత్మనిర్భర్ భారత్’ నినాదాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అద్భుత ఫలితాలను ఇస్తున్నాయని వివరించారు. ఈ మైలురాయిలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు రెండూ కీలక పాత్ర పోషించాయని రక్షణ మంత్రి చెప్పారు.

**ప్రభుత్వ రంగ సంస్థలు వాటానే ఎక్కువ**

మొత్తం ఎగుమతుల్లో డిఫెన్స్ పీఎస్‌యుల వాటా 54.84శాతం కావడం గమనార్హం. ప్రభుత్వ రంగ సంస్థలు తమ సాంకేతికతను ఆధునీకరించుకోవడంలో సాధించిన పురోగతికి ఇది నిదర్శనమన్నారు. రక్షణ ఎగుమతుల్లో ప్రైవేటు రంగం 45.16శాతం. స్టార్టప్‌లు, భారీ పరిశ్రమలు రక్షణ తయారీ రంగంలోకి రావడం వల్ల పోటీతత్వం పెరిగి, నాణ్యమైన ఉత్పత్తుల సరఫరా జరుగుతోంది. రక్షణ ఉత్పత్తుల తయారీలో ప్రైవేటు రంగం వాటా 25శాతం కాగా, రాబోయే కాలంలో ఇది 50శాతానికి పెరుగుతుదని ప్రభుత్వం భావిస్తోంది. భారత నౌకాదళం సాధించిన పురోగతిని రాజ్ నాథ్ సింగ్ ప్రత్యేకంగా తన ట్వీట్?లో చెప్పుకొచ్చారు. ప్రస్తుతం భారత నౌకాదళం కోసం ఆర్డర్ చేసిన ప్రతి యుద్ధనౌక, సబ్‌మెరైన్ భారతీయ షిప్‌యార్డుల్లోనే తయారవుతున్నాయని చెప్పారు. భారత నౌకాదళం ఇప్పుడు కేవలం కొనుగోలు చేసే పరిస్థితిలో లేదని, స్వయంగా నిర్మించుకునే స్థాయికి ఎదిగినట్లు చెప్పారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137